26-9-80

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒక రూపాయి




నిస్సందేహంగా నిస్సంకోచంగా

ఎక్కువమంది చదివిన వాగడివిత, ఇప్పటి వరకు 70 లక్షల పాఠకులకు పైగా లాభం పొందిన కోర్సు.

ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం నేర్పే సులభమైన, సరళమైన పద్ధతి

"రేపిడెక్స్" ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు



Vth Editio

పెద్ద సైజులో
408 పుటలు
వెల : రు. **21-00**
తపాలా ఖర్చులు:
రు. **4-00**

రేపిడెక్స్ పద్ధతి:—

నిత్య వ్యవహారంలో ఉపయోగించే ఆంగ్ల భాష ఎ క్రమబద్ధమైన పద్ధతిలో చదువుతూ నేర్చుకునేందుకు, అర్థం చేసుకునేందుకు ఒక సహజమయిన, సులభమైన పద్ధతి...ఎలాగంటే చిన్నపిల్లలు బడికి వెళ్ళకముందే ఇంట్లోనివారి మాటలు విని సంభాషించటం నేర్చుకున్నట్టు అన్నమాట.

దిగువ పేర్కొన్న యువతీ-యువకులు, స్త్రీ-పురుషుల కోసమై

- అండర్ గ్రాడుయేటయి కూడా ఇంగ్లీషు మాట్లాడటానికి సంకోచించేవారు.
- ఇంటర్వ్యూలో అనుత్తీర్ణులయినవారు, మంచి ఉద్యోగాలు రానివారు.
- కళాశాలలో, సంఘంలో, క్లబ్బులో ఆధునిక యువతీ యువకులతో కలసి మెలసి తిరుగలేక పోతున్నవారు.
- బాగా చదువుకున్న పక్కింటి గృహిణులతో, చుట్టాలతో లేదా ఇతర నాగరిక కుటుంబ సభ్యులతో కలసి మెలసి తిరుగలేనివారు, ఇంగ్లీషు కాన్వెంటులలో చదివించలేని తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంటివద్ద చదివించి యోగ్యులుగా చేసేందుకు ఇది అత్యంత సహాయకరమైనది.
- వ్యాపారి లేదా కొట్టు యజమాని ఏ అధికారితోను స్పష్టంగా మాట్లాడలేకపోతే, చదువున్న వ్యక్తికి ఉద్యోగమిచ్చి సరిగా పని చేయించుకోలేకపోయినచో ఇది నిస్సందేహంగా సహాయపడుతుంది.

—అంతే కాదు జీవితంలో ప్రతి మెట్టుకు పునాది
"రేపిడెక్స్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్"
విజయానికి గ్యారంటీ!

> **డబ్బు వాపసు గ్యారంటీ**
> మీకు 'రేపిడెక్స్ కోర్సు' సంతృప్తిని కలిగించకపోతే పుస్తకాన్ని తిరిగి పంపండి. తపాలా ఖర్చులు మినహాయించుకొని, మిగిలిన పైకమంతా మీకు పంపిస్తాము.

VANDANA

'రేపిడెక్స్ కోర్స్' అన్ని పుస్తకాల దుకాణాలలోను, బస్సు స్టాండులలోను, రైల్వే స్టేషను మరియు విమానాశ్రయాల్లోని బుక్ స్టాల్సులోను దొరుకుతుంది.

రేపిడెక్స్ కోర్స్‌లోని ప్రత్యేకతలు:—

- సరియైన ఉచ్చారణ కోసమై పాఠాలన్నీ ఇంగ్లీషు లోను మరియు తెలుగు లిపిలో కూడా ఉన్నాయి.
- ఏ భాషనైనా నేర్చుకునేందుకు ఇంతవరకు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనల ఆధారంగా తయారు చేయ బడిన మొట్టమొదటి కోర్స్.
- సుమారు 2500 కి పైగా నిత్యం ఉపయోగించే ఇంగ్లీషు పదాలు, మీ ఝుంఝూటనను పూర్తిగా పారద్రోలుతాయి.
- సుమారు 4500 కు పైగా చిన్న చిన్న సంభాషణా వాక్యాలు-అంటే,
- ఇంట్లో లేదా కార్యాలయంలో, కళాశాలలో, లేదా క్లబ్బులో. విందులో లేదా సంఘంలో...
- ప్రేయసీ-ప్రియులు, ఆలు-మగలు, అధికారి- గుమస్తా వ్యాపారి-కొనుగోలుదారు, పెద్ద-చిన్నతో...
- ప్రియ సంభాషణలు, అభివందనము, అభినంద నము, ప్రోత్సహించుట, ఓదార్చటంలో...
- మానసికానందం, ఆరోగ్యం, అన్న-పానీయాలు, వేష-భూషణాలు సామాజిక-రాజకీయ ప్రసంగాలు....
- టెలిఫోనులో, ఎదుటి మనిషితో, సభలో లేదా ప్రత్యేక సందర్భంలో...


— అంటే ఏ విషయం గురించయినా...ఏ అంతస్తు స్త్రీ-పురుషులతోనయినా...సరైన పద్ధతిలో నిస్సంకోచంగా ఇంగ్లీషులో మాట్లాడేందుకు అవసరమైన సంభాషణలు.

"రేపిడెక్స్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్" విజయానికి గ్యారంటీ!

ప్రకాశకులు :
పుస్తక్ మహల్, ఖారీ బావులీ, ఢిల్లీ-6.
PUSTAK MAHAL KHARI BAOLI, DELHI-110006

"RAPIDEX" COURSE available at all lending Bookshops, Roadways Book Stalls, Higgiubothams Railway Bookstalls & their City branches. STOCKISTS-VIJAYAWADA: *A.R. Agancies Main Bazar; * Sri Venkateshwars Book Depot, Eluru Road; * Navodaya Publishers, Eluru Road, * New Students Book Centre, Eluru Road; VISAKHAPATNAM Gupta Bros Books, Main Road; * Book Centre, Main Road; VIZIANAGARAM: * Students Emporium, Raja Bazar; * Ravva Appala Narsimhula & -ons. M.G. Road RAJAHMUNDRY. * The Andhra Book Stall, Main Road; ELURU & GUNTUR: * Lalitha & Co. HYDERABAD: Book Selection Centre, Sultan Bazar * Rajkamal Book Agency, Sultan Bazar CHITTOOR : * Padmasri & Co * Madhu Book Stall NELLORE * Sri Srirama Student, Emporium, Trunk Road, CUDDAPAH ; * Andhra Book Stall, MADANAPALLE * Students Emporium.

లోకంపోకడ * డూమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 26-9-'80
రవుద్రినామ సం. భాద్రపద బ. విదియ
సంపుటము 74 : సంచిక 2
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్ట్‌లో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ముఖచిత్రం

5—9—80వ తేదీన వెలువడిన పత్రిక ముఖచిత్రం (సింపుల్ కపాడియా) అత్యంత ఆకర్షణీయంగా ఉండి, మమ్మల్ని విశేషంగా ఆకర్షించింది.

ముఖ్యంగా 'ఏం చదువులో' అన్నకథ వాస్తవానికి చాలా దగ్గరగా ఉంది. ఈ కథ ప్రతివిద్యార్థి తప్పక చదవాలి. ఇంకా అక్కయ్య సలహా, బురఖా కథలు కూడా చాలా బాగున్నాయి. ఈ మధ్య ప్రశ్నావళికి ఘాటు తగ్గిపోయింది. మంచి మంచి కార్టూన్లు వేసి మమ్మల్ని కడుపుబ్బ నవ్విస్తున్నందుకు సంపాదక వర్గానికి మా స్పెషల్ థాంక్స్.

టి. హనుమంతరెడ్డి, బండ్లబాటు, హిమాం, వై. ప్రేమలత (నర్స)

* * *

12—9—80వ తేది 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' వినోద కృష్ణంరాజు, సుజాతంముఖచిత్రం లోగడ వో వారపత్రిక ముఖచిత్రంగా ప్రింట్ అయినట్లు చూశాము. కనుక ఈ వారం ముఖచిత్రం మమ్మల్ని నిరాశపరిచింది.

ఈ వారం ప్రచురించిన కథలన్నింటిలో "ఆవాహన" కథ ఒక్కటే బాగుంది.

డి. చంద్రశేఖర్‌రెడ్డి, కంచంగి విశ్వనాథ్ (ఒంగోలు)

వ్యాసం

నటి సింపుల్‌కపాడియా ముఖచిత్రం పత్రికకు ఏమాత్రంఅందం చేకూర్చకపోగా, ఎబ్బెట్టుగావుంది. ఈవారం నాలుగు కథలు ప్రచురించారు. కథల సంఖ్య పెంచినందుకు అభినందనలు. కుటుంబరావు గారి గురించి "రెంట" గారు రాసిన వ్యాసం బాగుంది. తెలుగు కథకు మారు పేరు కుటుంబరావుగారు. కుటుంబరావుగారి వ్యాసాలు, నవలలు, కథలు, గల్పికలు, విమర్శలు మొదలైనవి అందరికీ తెలుసు. ఆ మహామనిషిని కోల్పోవటం మన దురదృష్టం. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

వి.వి. రఘునాథరావు (మధిర)

కథలు

29.8.80 సంచిక ఆ లంక ముఖచిత్రం బాగా లేదు. ఇందులో ప్రచురించిన కథలు నాలుగూ చాలా బాగున్నాయి. జీవిత గమ్యం సీరియల్ అనేక మలుపులు తిరుగుతూ చాలా ఆసక్తికరంగా నడుస్తోంది. ఎన్. సంధ్యాదేవిగారి "మువ్వల మురళి" సీరియల్ బాగుంది. కాని అంత ఉన్నతమైన వ్యక్తిత్వం గల కృష్ణమూర్తి లాయర్ అయ్యుండి పెండ్లి విషయంలో అటువంటి నిర్ణయం తీసుకోవటం మాత్రం బాగు లేదు. ఇకముందు ఎలా వుంటుందో చూడాలిమరి.

పొటిపల్లి వరలక్ష్మి (కృష్ణాపురం)

* * *

నలభైఅయిదు సంవత్సరాల వయస్సుగల శివానందంలాంటి వ్యక్తిని కూడా ప్రేమలేఖ ఒక వూపు వూపెయ్యగలదంటే ఇక యువకుల సంగతి వేరే చెప్ప నక్కరలేదు. భార్య, ముగ్గురు పిల్లలు ఉండి ఎంతో నిశ్చింతగా కాలం గడుపుకొంటున్న శివానందం, తనకు పొరపాటున అందిన ఉత్తరములో రక్త ప్రసరణము అధికమై చివరికి ఒక నిర్ణయానికొచ్చి రెండో రోజు ఉదయం నున్నగా గడ్డం గీసుకొని మిగతా అలంకరణ చేసుకొని కొత్త పెళ్ళికొడుకులా తయారై కామేశ్వరితో మాట్లాడాలని బయలుదేరాడంటే ప్రేమలేఖ ప్రభావమెంతటిదో ఈ కథ ద్వారా వ్యక్త పరచిన రచయితగారు అభినందనీయులు.

అరవేటి లక్ష్మీనారాయణ [జమ్మలమడుగు]



"నేను యాభై అంటానను కో ఏం లాభం?" శేషగిరి అడిగాడు అర్థంకాక.

"ఏం లాభం అని అడుగుతారేం! నాలుగు వేలు లాభం! ఇవాళ నాలుగు వేలు పొదుపు చేసినట్లే, పొదుపు చేసుకొంటూ పోవాలి ఇల్లు కట్టుకొంటున్నన్ని రోజులూను. అదీ నిర్వాకం అంటే!"

శేషగిరి తల పట్టుకొన్నాడు. శకుంతల మామూలుగా వెన్నెల రోజుల్లో లెక్కలడిగితే, మాయాబజార్లో ఎన్టీఆర్ "రసపట్టులో తర్కం కూడదు" అన్నట్లు "రసపట్టులో గణితం కూడా కూడదు" అంటుంది. అల్లాంటి దివాళ మంచి మూడులో ఉండి, లెక్కలు మాట్లాడుతుంటే, ఆశ్చర్యపోయాడు. ఇదంతా నిర్వాకం మీది ప్రేమని పోల్చుకోలేక సమాధించవరకు.

"తగ్గించడానికి నే నెవర్ని? మేస్త్రీనా,

(గతసంచిక తరువాయి)

కంట్రాక్టర్నా! వాళ్లనడుగు! నువ్వడిగితే కూరలమ్మే అమ్మాయే కాకుండా వాళ్ళు కూడా తగ్గించవచ్చు. ఇంటికి యాభై వేలు అనుకొందాం నువ్వన్నట్లు, స్థలానికి ఓ పది హేనువేలు కావాలి కదా. మొత్తం ఎంత?" శేషగిరి మరోసారి నోటిన లెక్కడిగాడు.

"మొత్తం అరవై వేలనుకోండి." అని శకుంతల ఉత్సాయింపున చెప్పింది. శకుంతల "వెన్నెల్లో మొగుడి సరసన ఉన్నప్పుడీ కూడి కల గొడవ ఏమిటి?" అని అనకుండా ఏదో మరీ తప్పకాని జవాబు చెప్పినందుకు శేషగిరి సంతోషించినా, "మరో అయిదువేలు నిర్వాకం చేసేవన్నమాట" అనకుండా ఉండ లేకపోయాడు.

"మరే" అంది శకుంతల. ఆ పిల్ల పొదుపు చెయ్యాలన్న గట్టి నిర్ణయంతో ఉంది.

"సరే మనకి కావల్సిన డబ్బు అరవై వేలని తేలింది. మనదగ్గరున్నది లెక్కవేద్దాం. మన సేవింగ్స్ ఎకౌంట్‌లో ఎనభై ఆరు రూపాయల యాభై పైసలం దాకా ఉంది. మరి నీదాంట్లో?"

శకుంతల జమాఖర్చుల విషయంలో చాలా నిక్కచ్చిగా ఉంటుంది. శేషగిరితో లావా దేవీలన్నీ నాలుగు హెడ్డింగుల కింద పెడుతుంది. అవి—

"నాడబ్బు" "మనడబ్బు" "మీ ఖర్చు" "మనఖర్చు."

శేషగిరి కంటూ విడిగా డబ్బుండదు. శకుంతల కంటూ విడిగా ఖర్చుండదు. శకుంతల చీర కొనుక్కోవటం 'మనఖర్చు' లోకి వస్తుంది. కొనాల్సిన విధి శేషగిరిదీ, అవసరం శకుంతలదీ కనుక. శకుంతలకి పుట్టింటి వారిచ్చే డబ్బు 'నా డబ్బు' కిందికి వస్తుంది. శేషగిరి జీతాన్ని, మరి ఇక రకాల ఆదాయాన్ని 'మనడబ్బు'లో కలిపి వేస్తుంది. శేషగిరిని కట్టుకొన్న త్యాగానికి గాను, శకుంతలకి ఆ డబ్బు మీద అధికారం అటో మెటిక్‌గా శేషగిరి ఇంటిపేరు, గోత్రం, వీటితోపాటు అవేరోజున సంక్రమించిందని భావిస్తుంది. శేషగిరి కొన్నాళ్ళపాటు గొడవ చేసినా చివరికి ధర్మానే గెలిచి, శకుంతల పద్ధతి నిలిచింది.

"ఇంతపెద్ద మొగాడికి నా డబ్బు మీదకి దండయాత్ర రాకపోతే తోచదు."

"అల్లాగే అనుకో ఏం తుంది? నీ ఆంధ్రాబాంకు ఎకౌంటులో"

"అయిదో పదో ఉండి ఉంటుంది."

"అంతా ఖర్చుపెట్టేశావా?"

"ఏం చెయ్యను, మీకు ఓ ముచ్చటలేదు. మొన్న బజార్లో గుంటూరు చీరలు చవగ్గా అమ్మతున్నారని తెలిసింది..."

"ఎవరు చెప్పారు?"

"చలపతి అన్నయ్యగారు."

"అప్పలస్వామి కొట్లోనేకదా అమ్మింది."

"మీకెల్లా తెలుసు?" శకుంతల ఆశ్చ ర్యంగా అడిగింది.

శేషగిరి ఆ కొట్టు ముందు పెట్టిన బోర్డు చూసాడు. న్యూస్ పేపర్లలో ప్రకట నలు చూసాడు. అందుకని తెలుసు. అటు

వంటి విషయాలు తెలిసినా శకుంతల చెవిన వెయ్యడు !

శకుంతల ప్రశ్నకి జవాబు చెప్పకుండా మాట తప్పిస్తూ,

''చలపతికి, అప్పలస్వామికి లావాదేవీలున్నాయి. ఆ కొట్లో నువ్వు కొన్న ప్రతీ చీరకి, చలపతికి అయిదు రూపాయల కమిషన్ ఇస్తానన్నాడుఅప్పలస్వామి'' అన్నాడు శేషగిరి.

''నిజమా ?''

''అనుమానమా ? నువ్వు వాడి మాటలు ఈసారి పెడచెవిన పెట్టి, చీరలు కొనకు. అప్పుడు వాడి మొహంలో రంగులు చూడు''

''మనం ఇల్లు కట్టాలనుకొంటున్నాం కదా! అందుకని ఇంక వారం వారం చీరల షాపులకి వెళ్లను. నెలకోసారే కొంటాను. ఏమండీ అల్లాచేస్తే ట్రాన్స్‌పోర్ట్‌మీద సేవు చెయ్యొచ్చు కదా !''

''కొనడం మానేసి బట్టల విషయంలో కూడా పొదుపు చేద్దాం.''

''నెలకోసారే కదా కొనబోతున్నది.''

''ఎన్నిసార్లు కొంటున్నామన్నది కాదు ముఖ్యం. కొన్నప్పుడు ఎన్ని కొంటున్నామన్నది ముఖ్యం.''

శకుంతలకి కోపం వచ్చేసింది. ''మనం ఎప్పుడు కొంటున్నాంట? ఎన్ని కొంటున్నాంట. ఎప్పుడు కొన్నా, ఎన్ని కొన్నా, కొనేది నేను నా డబ్బుతో. మనం, మన డబ్బుతో కాదు.''

''సరే అల్లాగే. మనం ఇల్లు కట్టుకోడానికి తణుకు నుంచి డబ్బు వచ్చే మార్గం ఏమన్నా ఉందా ?'' శకుంతల తల అడ్డంగా ఊపింది. ''ఆ దారికి అడ్డంగా చెట్లున్నాయన్న మాట. మరెల్లా!'' శేషగిరికి నిజంగానే తోచలేదు.

''మీ ప్రావిడెంట్ ఫండ్ మాటో ?''

''అందులోంచి పెద్దగా ఏమీ ఇవ్వరు.''

''ఆ ఎకౌంట్సాఫీసరు మీ ఫ్రెండేగా వెందుకివ్వడు ?''

''వాళ్ల కంట్రిబ్యూషన్ ఇవ్వరు కదా! ఇంకపోతే నా కంట్రిబ్యూషన్. అది కూడా పూర్తిగా ఇవ్వటానికి రూల్సులేవు. అందుకని ఎంత ఫ్రెండయినా ఇవ్వడు.''

''ఇంక స్నేహమేమిటి నా మొహం. ప్రతీ వాడూ నా స్నేహితుడు నా స్నేహితుడంటూ బడాయి చెప్తారు. బందడు వాళ్ళవన్నీ

పెద్ద కథ

బడాయిలే. ఒక్క స్నేహితుడూ మీకు పిసరంత సహాయం చెయ్యడు మళ్లీ. చలపతి అన్నయ్యగారు ఏమూల ఏం జరుగుతున్నా వచ్చి అభిమానంగా నాతో చెప్తే, ఆయనకేదో స్వార్థం ఉందన్నట్లు మాట్లాడ్తారు. అన్నట్టు మీరూను ఆ ఎకౌంట్స్ ఆఫీసరు చిన్నప్పుడు గోళీలాడేవారని చెప్పారు కదా. ఆయనెప్పుడైనా మీరు గెల్చిన గోళీలు మీకిచ్చాడా ?'' శకుంతల నిలదీసింది.

''లేదు'' శేషగిరి నిజానికి ఎప్పుడూ గెలవలేదు. అతనికి గోళీలాడటం రాదు. కాని ఎంచక్కా శేషగిరితో గోళీలాడితే గెలుచుకోవచ్చునని ఆటవచ్చిన వాళ్లు అతన్తో ఆడేవారు.

''ఏం గొప్ప స్నేహితులున్నారండీ మీకు ! సరే ఆ పెద్దమనిషి మీకు ఎంతిస్తాడుట ఇస్తే...''

''ఇంకా అడగలేదుగా'' శేషగిరి డిఫెన్సులో పడ్డాడు.

''ఉజ్జాయింపుగా చెప్పండి.''

''పదివేలు. అదైనా అప్పుగా ఇస్తాడు. మళ్లీ ప్రతినెలా కొంత చొప్పున తీర్చాలి.''

''ఏంచేద్దాం మరి ?'' శకుంతల దిగులుగా అడిగింది.

''మానేద్దాం'' అని శేషగిరి అనలేదు. అంటే శకుంతల వంచిన తల ఎత్తదు.

''మనం ఇంకో ఇల్లు కట్టద్దు, ఈ ఇంటి మీద మేడ వేసుకొందాం'' అన్నాడు.


''మరి వెన్నెల్లో కూర్చోడం ఎల్లా ?'' శకుంతలకి ధర్మసందేహం కలిగింది.


''పూర్తిగా మేడంతా కట్టద్దు. ఒక్క గది వేసుకొందాం. అదీ ముందువేపు వేసుకొందాం. వెనకవేపు వెన్నెలుంచు కొందాం.''

''ముందువేపు నెందుకుట గది ?'' శకుంతల అనుమానంగా అడిగింది. ముందువేపు గదివేస్తే అది చిన్నది వెయ్యవచ్చు. వెనకవేపు వేస్తే పెద్దది వెయ్యాలి. శేషగిరి బుర్ర చురుకుగా పని చేయగా ఆ మాట అన్నాడు. కాని ఆ విధమైన లాజిక్ శకుంతలకి నచ్చదు.

''ముందువేపు ఖాళీ ఉంచుతామనుకో — మనకున్నది ఆడపిల్లలు కదా ! చటుక్కున ఎదిగి వస్తారు. వాళ్ళు అక్కడ స్వయంవరాలు నిలబడటం మొదలు పెడ్తారు. నువ్వు నాకోసం మీ హాస్టలు మేడ ముందు భాగంలో నిలబడేదానివి అల్లాగ ! దార్నపోయేవాడు నాలాంటి మంచివాడు, తెలివైన వాడు, అందమైన వాడు అవటం నీ అదృష్టం. అల్లాంటి అదృష్టం అరుదు కదా ! అందుకని మేడలమీద ఆడపిల్లలు నిలబడరాదు. 'వద్దు' అనటం కంటే, అవకాశం లేకుండా చెయ్యటం మంచిది అన్నాడు గాంధీ.''

''అవును. ఆయన నాతోను అన్నారు. మీరు మరో వన్నెలాడి వలలో పడే అవకాశం లేకుండా చెయ్యటం మంచిది అని నేనే అక్కడ నిలబడూ వచ్చాను.''





"మరో అంటే అర్ధం ?"

"మరోచోట గది వద్దు. ముందువేపే వేద్దాం అని అర్థం" అంది శకుంతల నవ్వుతూ. ఆ నవ్వటం వంచిన తల కొంచెం పైకి ఎత్తబడి, చంద్రుడితో పోటీ బడింది. ఆ మాటే శేషగిరి అనగా శకుంతల సంతోషించింది. ఇంతటితో కథ సుఖంగా అంతం అవలేదు. ఆ సుఖం తాత్కాలికమైనది.

తలపెట్టిన ప్రతీకార్యం అంత సులభంగా పూర్తవదు. అది బృహత్కార్యం అయితే ఆరుదశలు గడిస్తేకాని పూర్తవక పోవడం దాని ఆనవాయితి. అవి ఏమిటంటే—

1. ఉత్సాహం
2. విరుత్సాహం—నిస్పృహ
3. భయం
4. నిందారోపణ
5. అమాయకుల శిక్షణ
6. అపాత్రా భూషణ.

శకుంతల తలపెట్టిన నిర్వాకం చిన్నదేం కాదు. అందుకని శకుంతల ఈ ఆరు మెట్లు మీదుగా మేడ ఎక్కింది.

1. ఉత్సాహం :

శకుంతల పెందలాడే లేచింది. శేషగిరి కాళ్లను చేతులతో తాకి కళ్లకద్దుకొంది. లప్పుడే కళ్ళు తెరుస్తున్న శేషగిరి ఆశ్చర్యంగా నోరు తెరిచాడు. శకుంతల తెలుగు సినిమాలు చూస్తూ ఉంటుంది. అందుకని సినిమాల్లో హీరోయి ఏం కావాలని అంటూ ఉంటారో హీరోయిన్లు సిగ్గుపడిపోయి, పెద్ద ఆకులున్న మొక్క వెనక్కి పరిగెత్తి ఆపైన చీర కొంగుతో పెదిమలు తుడుచుకొని ఎందుకు బయటికి వస్తారో చప్పున గుర్తుకు తెచ్చుకొంది, ఆ నోరు తెరవటం చూసి.

మేడవేసి చూడు

'ఛీ! పాచి నోటితో అదేం బుద్ధమ్మా" అని కాస్త విసుక్కున్నట్టు నటించి, అది విసుగుకాదు అని సూచిస్తూ చిరునవ్వు నవ్వింది. ఆపైన "లెండి" అంది.

మేడమీద వెనకవేపు గది వెయ్యటానికి ఒప్పందం కుదిరి పోగానే శకుంతలకి ప్రపంచం అంతా ప్రేమతో నిండిపోయింది. కోయిలలు కూసాయి. తుమ్మెదలు అప్పుడే విచ్చుకొన్న పువ్వులమీద వాలాయి. రాజేశ్వరరావు సంగీతం, అందులో వేణువు వినిపించాయి. అందుకనే నిద్ర లేచేసరికి ఆ క్రితం రాత్రి తాలూకు హంగోవరుతో శేషగిరి ఉద్దేశ్యాన్ని తప్పుగా అంచనా వేసింది.

శేషగిరికి శకుంతల చెప్తున్నది అర్థం కాలేదు. అందుకని లేవలేదు. శేషగిరి మారాం చేస్తున్నాడని శకుంతల అనుకొంది. అనుకొని మీదకు వంగి, నుదురుమీద ముద్దు పెట్టుకొని "నాని! లేమ్మా" అంది ముద్దుగా.

"నేను నాని నా !" అని శేషగిరి ఆశ్చర్యపోయాడు. "అయితే..." అంటూ శేషగిరి తన పెదిమలు చూపిస్తున్నట్టుగా శకుంతల ఊహించింది. శేషగిరి అయితే అనలేదు. పెదిమలు చూపలేదు. శకుంతల తల అడ్డంగా ఊపుతూ,

"నా బంగారు కొండవిగా లేమ్మా!" అంది. "ఏమన్నాను?" అని ఒక క్షణం ఆగి "కొండ... అప్పలకొండ... నా అప్పల కొండ... ఛీఛీ నా... కాదు... తప్పు! తప్పు! స్వామి నీ కొండని కాదు ఛీఛీ అన్నది... అతను మా అన్నయ్యగారు పంపిస్తానని చెప్పిన మేస్త్రీ అతన్ని... లెండి! ఏమిటా బద్ధకం ! ఇలా అయితే మనం ఇల్లు కట్టినట్టేలెండి. వెళ్లి అన్నయ్యగార్ని పిలుచుకు రండి" అని శకుంతల కంగారు పడింది. అనుకొన్నాక మేడ వెయ్యటం ఒక్కక్షణం ఆలస్యం అవటానికి తను ఇష్టపడదు !

శేషగిరి లేచి చలపతి ఇంటికి వెళ్లి పిలిచి వచ్చాడు. అతను వచ్చేసరికి శకుంతల చకచకా దూదిలాంటి ఇడ్లీలు వేసింది. గిన్నెని పళ్లెంకి దగ్గరగా జరుపుకుని చలం సుఖాసీనుడయ్యాడు.

"ఎవడ్రా ఆ బంగారు కొండ. ఇల్లు కడ్తాడు అని చెప్పావుట శకుంతలతో" అని అడిగాడు శేషగిరి.

"అప్పలకొండ" అని సరిదిద్దాడు చలం.

"పోనీ వాడే"

"ఒరేయి శేషుడూ! ఇన్నాళ్లూ ఎవరైనా అంటే కోపం వచ్చేది కాని ఇప్పుడనిపిస్తోందిరా వాళ్లన్న దాంట్లో నిజం లేకపోలేదని" అని ఎఫెక్టు కోసం ఆగాడు చలం.

"ఎవరైనా ఏమనేవారు అన్నయ్యగారు!?" అని శకుంతల కుతూహలంగా అడిగింది. చలానికి కావలసింది అదే !

"వీడిది మట్టిబుర్ర అని."

"ఎవరా అన్నది ? ఒక్కపేరు చెప్పు !"

"ఎవరిదాకో ఎందుకు నేను! అప్పల కొండెవరో తెలియదు నీకు ! మనకి పాలుపోసే సుబ్బమ్మ మొగుడి పేరేమిటి ? అతను చేసే పనేమిటి ?" శేషగిరి కిటువంటి ప్రశ్నల జవాబులు తెలియవు, అందుకని,

"మనకి పాలు పోసే అమ్మాయి పేరు సుబ్బమ్మా ?" అని శకుంతలని అడిగాడు.

"కాదు సుబ్బలక్ష్మి" అంది కోపంగా శకుంతల.

"చూడు! నాది మట్టిబుర్ర అన్నావు. నీదే! మీకు పాలుపోసే అమ్మాయి పేరు సుబ్బమ్మ. మాకు సుబ్బలక్ష్మి పోస్తుంది. సుబ్బమ్మ మొగుడు అప్పలకొండ అయితే సుబ్బలక్ష్మి మొగుడు అప్పరాజా అయి ఉంటాడు." అని శేషగిరి, చలపతిని మాటల్లో ఓడించగలిగినందుకు ఆనందిస్తున్న సమయంలో—

"ఆయన పిచ్చి మాటలు పట్టించుకోకండన్నయ్యగారూ! మీరు కొంచెం అప్పలకొండతో కాస్త మాట్లాడి పెట్టండి. ఇవాళ ఆదివారం కదా" అని అడిగింది శకుంతల.



పాపాయికి అతి ఉత్తమమైనవి తల్లిపాలు

పాపాయికి చనుబాలు ఎందుకు ఉత్తమమైనవి


తల్లి పాలు పరిశుభ్రమైనవి, సూక్ష్మజీవులు లేనివి, పసి బిడ్డ జీర్ణ శక్తికి నూటికి నూరు పాళ్లూ అనువైనవి. వివిధ రోగాల పట్ల తల్లికి వుండే రోగ నిరోధక శక్తి చనుబాల ద్వారా బిడ్డకు లభించటమే కాక, పాపాయి తల్లి ప్రేమనూ, రక్షణనూ కూడా అనుభూతి చెందుతాడు. అతనికి కడుపుకు సంబంధించిన బాధలూ, చర్మం పొక్కులు లేనటువంటి కూడా సాధారణంగా రావు.

పాపాయికి చనుబాలు ఇవ్వడం తల్లికి కూడా ఉత్తమమే

చనుబాలు ఇవ్వడం తల్లి గర్భాశయం, రొమ్ములూ మళ్లీ తమ మామూలు ప్రమాణాన్ని పొందటానికి తోడ్పడుతుంది. చనుబాలు ఇచ్చేవారికి పాల సీసాలు మరిగించి వ్యాధి క్రిములు చేరకుండా చూసుకోవడం, పాలను మరిగించడం, అవి సరియైన ఉష్ణోగ్రతలో ఉండేందుకు మళ్లీ చల్లార్చడం లాంటి ఇబ్బంది ఉండదు.

3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు

మీ పాపాయి యొక్క పెరుగుతున్న పోషణ అవసరాలు తీర్చేందుకు అతడి ఆహారాన్ని మార్చాలి. 3 నెలలు నిండాక, పోషణ ఇచ్చేవీ, తేలికైనవీ, పుష్కలంగా ఐరన్ కలిగి ఉన్నవీ అయిన ఘన ఆహారాలను డాక్టర్లు సిఫార్సు చేస్తారు.



డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారుచేయబడిన ఆహారం ఫారెక్స్ మీ పాపాయి సున్నితమైన జీర్ణ శక్తికి అనువుగా వుండేటట్లు ముందే పచనం చేయబడింది. ఫారెక్స్‌లో ఉన్నాయి—సత్వర పెరుగుదలకు ప్రొటీన్లు; శక్తి కోసం కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు; దృఢమైన ఎముకలు, గట్టి పళ్ల కోసం కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు. ఫారెక్స్‌లో పుష్కలంగా ఐరన్ కూడా ఉంది. అందుకే, పాపాయి సంపూర్ణమైన పెరుగుదల కోసం ఆదర్శవంతమైన ఘన ఆహారం ఫారెక్స్.

ఉచితం! "పాపాయి మొదటి ఏడాది పుస్తకం." కొత్తగా తల్లులైన వారు పిల్లల పట్ల తీసుకోవలసిన శ్రద్ధ గురించి సులభ రీతిలో వివరిస్తుంది. మీ ప్రతి కోసం, 50 పైసల స్టాంపు జతపరుస్తూ ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

పి. ఒ. బాక్స్ నం. 19119, (FAR 15B), బొంబాయి 400 025.

డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్
సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

CASGLF-11-244 Tel

ప్రశ్నావళి!

ఓ రామలక్ష్మి

బి. వి. ఎస్. ఆర్. — రంగారెడ్డిపల్లి

ప్రేమ అంటే ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య శృంగారమే కదా?

ప్రేమంటే రెండు శరీరాల కలయికే కాదు. రెండు మనస్సుల ఐక్యత. రెండు దారుల కలయిక. రెండు వ్యక్తిత్వాల సమన్వయం. భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే ప్రేమ. సెక్సు ఒక్కటే కాదు.

ఎస్. ఆర్. ఆర్. — ఢిల్లీ

పెద్దలు చెప్పిన మాట వినాలి అంటారు. వారే తప్పు దారిన నడవమంటే— ఆజ్ఞాపిస్తే?

వాళ్ళు పెద్దలు కాదని తెలుసుకోవాలి.

వి. ఎస్. — గూడూరు

మగవారి పేరు ముందు 'శ్రీ' ఉంచుతారు. ఆడవారి పేరు ముందు 'శ్రీమతి' ఉంచుతారు. మగవారి 'శ్రీ' ముందు 'మతి' ఉండదే. నిజంగా వుండదా?

శ్రీమతి అయ్యాక స్త్రీలకీ, ఉట్టి మిస్టర్‌గా వున్నన్నాళ్ళు పురుషులకీ మతి ఉండదని నానుడి. తీరా పెళ్ళయ్యాక ఆడదాన్ని కూడా శ్రీమతి లేని రామలక్ష్మిగా మార్చ కలరు విసిక్ లాంటి వివేకవంతులు!

కె. జి. డి. — ఎమ్మిగనూరు

నేను కథలు బాగా రాస్తాను. (వాస్తవానికి దగ్గరగా) కాని పలుకుబడి ఉన్న వాళ్ళ చెత్త కథలైనా ప్రచురిస్తారెందుకు?

ఆయా సంపాదకులని అడగాలి ఈ ప్రశ్న. అయినా 'నే బాగా' రాస్తా ననుకునే రచయిత్రిని తరులని 'చెత్త' అనడంలోనే తెలిసిపోతూంది మీ బాధ. అందేత జెలసీ వున్నా యిలా బయటపడిపోకు!

ఎ. పి. — విశాఖపట్నం

ఎస్. ఆర్. సికింద్రాబాదు వారికి మీరిచ్చిన సలహాలు బాగున్నాయి. (25.7.80) దురదృష్టవంతులకి సహాయం చేయవలసిందే. . .

కాని సహాయం చేసిన వారినే ఆడి పోసుకోడం అల్పుల లక్షణం. ఎంత బాధ పడకూడదనుకున్నా ఒక్కొక్కప్పుడు అలాంటి వారి మాటలు బాధ పెడతాయి. తమకేం లాభం లేకుండా వారు సహాయం చేయరు కనుక— ఎవరూ చేయరని అనుకుంటారు. అలాంటి వారికి నో దుర్గాబాయి, నో క్లబ్‌వాలా కూడా చాలా స్వార్థపరుల్లాగే కన్పిస్తారు. అంతెందుకు— అలాంటి వారికి సంఘసేవ అంటే చాలా అల్పమైన భావం వుంటుంది. ఇలాంటి వారి మాటలకే కాదు, చేతలకి కూడా భయపడకుండా — నువ్వు చేయగలిగినది చేస్తూ పోడమే నిజమైన సంఘ సేవికుల లక్షణం అంటూ వుండేవారు క్లబ్‌వాలా. అదే నేనూ నమ్ముతాను. అందుకే పాతని మరచి కొత్త పనులకి పునాది వేస్తూనే వుంటాను. ఎవరో ఏదో అన్నారన్నది కాదిప్పుడు ముఖ్యం. ఎంతమంది అనాధ శిశువులకి సాకే తల్లిదండ్రులని చూడగలమన్నదే పనిగా ప్రయత్నిస్తూనే వుంటాన్నేను.

మధు — మాసేపల్లి

మానవునికి అన్ని వక్రమైన లక్షణాలు యిచ్చి లవ్ అనే దానికి బానిస కావడం వింతగా లేదూ?

మానవుడిని మనిషిని చేసేది అదొక్కటే. సెక్సు అనేది నిత్యజీవితంలో వింతవరకూ తోడ్పడుతుంది?

నిత్య జీవితంలో అదొక భాగం మాత్రమే.

కె. వి. ఎల్. — సికింద్రాబాద్

... ఎవ్వరికీ చెప్పుకోలేదు. వారికి లేని వ్యసనం లేదు. . . ఇప్పుడిలా రోడ్డున పడేశారు దాని మూలాన ...

మీ సుదీర్ఘమైన ఉత్తరం చదివాక ఒక్కటే అనిపించింది, ఈ ఆడాళ్ళకిక ధైర్యం రాదా? అని. బ్రతుకంటే భయం వుండకూడదు. ఈనీచమైన బ్రతుక్కంటే ఒంటరిగా బ్రతకలేనా అని ఆలోచించండి. జీవితం యిలా చిక్కు ముళ్ళు పడితే తెంపాలి. అదొక్కటే దారి.

టి. కె. ఎస్. కె. — సిద్దవటం

తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను రోజ రోజుకు దిగ జార్చుతున్న ఈ నాటి చలనచిత్ర పరిశ్రమపై మీ వ్యాఖ్య?

గొడ్డు గోతిలో పడితే, అందరూ తలోరాయి విసురుతారట. అలా వుంది మీరంటున్నది. ఒక్క చలనచిత్రాలేనా మన సంస్కృతినీ, సంప్రదాయాన్ని మట్టిలో కల్పుతున్నది? కాస్త చుట్టూ చూడండి. అంతర్ముఖులై చూడండి. ఈ దిగజారుడికి కారణాలు చాలా కన్పిస్తాయి.

పి. ఆర్. డి. — కర్నూలు

బాలమందిర్ చిరునామా యివ్వ ప్రార్థన.

చాలా మందికి పని కొస్తుందని యిస్తున్నా! ఇక్కడి పిల్లలు అనాథలు కూడా కాదు. క్రూరంగా, అక్కడా అక్కడా వదిలి వేయబడిన వారు. బాలమందిర్, బిల్డింగ్ హాస్పిటల్, టి. ఎస్. చెట్టి రోడ్డు, మద్రాసు —17. మీ అవసరాలు వారికి రాసి కనుక్కోండి.

కె. జి. హెచ్. ఎల్. — కుప్పం

సినిమాల్లో నటించే నటులకూ, జీవితంలో నటించే మనుషులకూ తేడా ఏమిటి?

జీవితంలో నటించి పబ్బం గడుపుకుంటారు. సినిమాల్లో నటించి డబ్బు సంపాదిస్తారు. ●

మేడ వేసి చూడు

"అల్లాగే చెల్లెమ్మా!" అన్నాడు సంగతి ఇడ్లీ తినటానికి నోరు తెరచినవ్వాడు.

తొమ్మిది గంటలకల్లా అప్పల కొండ వచ్చాడు, చలం తీసుకొనిరాగా. అప్పటికి ఇంట్లో పెద్ద తలకాయలకి శకుంతల ఏదో హడావిడి చేస్తోందని అర్థమైంది.

"ఏమిట్రా శేషుడూ! ఈ హడావిడి?" అని సుబ్బారావు కొడుకుని అడిగాడు.

"ఏం లేదు నాన్నగారు! నిన్నరాత్రి నాతో మేడమీద గది వేద్దాం అని మేడమీద కూర్చుని శకుంతల అంది. చూద్దాం అన్నాను. పొద్దున్నేమో ఆ చలపతిగాడిని పిలుచుకు రమ్మంది. ఇవాళ ఆదివారం కదా! పైగా వాడి పెళ్ళాం ఊళ్ళో లేదు. ఇడ్లీలు తినటానికి కామోసు ననుకొని పిల్చుకొచ్చాను. వాడేమో ఇంకెవర్నో పిలుచుకువచ్చాడు. ఎందుకో తెలియదు. మిలిగిన ఇడ్లీలు తినటానికైనా ఉండదు. వీడికి ఆ విషయంలో పోటీ ఇష్టం ఉండదు. మేడమీద గది విషయంలో నాచేత డబ్బు ఖర్చు పెట్టించడానికి తోడు తెచ్చుకొని వుంటాడు." అని శేషగిరి వివరించాడు.

"డబ్బు సినిమాలమీద, హోటళ్ళమీద కాకుండా మేడమీద ఖర్చుచేస్తే మంచిదనే! శకుంతలకైనా ఇన్నాళ్ళకి మంచి ఊహ వచ్చింది. దగ్గరుండి గది కట్టించు. చదువు కొన్న చదువుకి సార్థకతైనా ఏడుస్తుంది" అని తండ్రి అనుమతిచ్చాడు.

సినిమాల సరదా శకుంతలది. డబ్బు తగలేస్తున్న నింద తనది. హోటళ్ళ సరదా తనదా? గది కట్టిస్తున్న మంచి పిల్ల శకుంతలా? "చిత్రమైనదీ జగతీ...యూ... యూ" అని బయటికి పాట పాడేసాడు శేషగిరి భావయుక్తంగా.

"మరేనండి. ప్రపంచం మంచి తమాషా అయిందండీ! రోజా మీ యింటి ముంగల్నుంచి పన్లోకి ఎడ్తానా అండి... నానేటనుకొంటూ ఉంటాను. ఈ ఇంటిమీద ఓ గదుంటే మాలావు బాపుంటుంది అని. మా యింటిది పోనీ అళ్ళకోగది నువ్వేసిచ్చిరాదా అంటుంది. దానికి పిన్నమ్మగారంటే మా యిది. ఇయాల ఆ ఊసే అనుకొంటున్నాం మీరు కబురెట్టేసారు."

"నువ్వు అప్పలాజువా? కొండవా?"

"కొండనే నండి. మా తమ్ముణ్ణికాసండి. మంచిరోజా మూచి పని మొదలెడ్దారండి. నా

దగ్గరో సిమెంటు బస్తా ఉంది. ఈ లోపల ఓ లారీడు సిమెంటు సెడ్డులో ఏయించి యండి. మా తమ్ముడికి వడ్రంగం అప్పసెప్పి స్తాను. మీపనంటే సేతిలో పనాగ్గేసి మరీ సేస్తాడు."

"కూలీల మాటో ?" శకుంతల రంగం లోకి దిగుతూ అడిగింది.

"నా తలమీద బారమెట్టేసాక మొయ్యక వావల్లవుతుందేటమ్మా! ఓ రప్పల కొండా! ఇల్లు కట్టియరా అనండి. వల్లొంచి కట్టి స్తాను. మరేటి సెయ్యక్కర్లేదు. కాలుమీద కాలేసుకొని కుర్చీలో కూర్చోడమే."

"నువ్వు చెప్పాలేమిటి? నీ సంగతి నాకు తెలియదూ! అందుకే నిన్ను పిల్చుకొచ్చాను." అంటూ చలం పూసుకొని రేటూ అవి మాట్లాడాడు.

"రాజమండ్రి నుంచి కలప తెచ్చిసుకొని తలుపులు గట్టా సేసుకొంటే నాలుక్కాలాల పాటు దిమ్మ సెక్కల్లా నిలబడి పోతాయి. మద్ది సెక్కలో ఆసే వుండదు" అని శకుంతలకి అప్పలకొండ సలహా ఇచ్చాడు. "ఈలోపల మా తమ్ముడు రాజాగారి పని పూర్తి సేసి రెడీగా ఉంటాడు" అని హామీ ఇచ్చాడు.

సోమవారం వచ్చింది. శకుంతల శేషగిరిని ఎకౌంట్స్ ఆఫీసర్ దగ్గరకు తోలింది. శేషగిరి రిజిస్ట్రారువారి కార్యాలయంకి వెళ్ళి ఎకౌంట్స్ ఆఫీసర్ని కలుసుకొని వచ్చినపని చెప్పాడు. శేషగిరి పనిమీద వచ్చాడని తెలియ గానే ఆఫీసరు బిగుసుకొని పోయాడు. శేషగిరి అది గమనించి, కూడా గమనించనట్టు —

"ఏం గురూ! ఈ మధ్య పని వత్తిడా అసలు నల్లపూసవై పోయావు ?" అని అడిగాడు.

"అబ్బే! అంత పని వత్తిడేం లేదు" అన్నాడవతలి వ్యక్తి మొహమాటంగా.

"అయితే కాయితం వెంటనే కదుల్చు. నేను ప్రావిడెంట్ ఫండ్ లోన్‌కి అప్లయి చేసాను"

"పిలవదు."

"ఎందుకని ?"

"బోలెడు రూల్సున్నాయి. రూల్సంటే పేపర్ వెయిట్లు!"

"ఎక్కడున్నాయి?" శేషగిరి కోపంగా అడిగాడు.

"ఇదిగో ఇందులో" అని తన [illegible] డ్రాయరు లాగి అందులోంచి పుస్తకం తీసాడు ఆఫీసరు. "ఎంత వెయిటుందో చూసావా?"

శేషగిరి కళ్ళు లాగిన డ్రాయర్లో దొర్లుతున్న గుండ్రని గోలీలను చూసాయి.

"ఇంకా గోలీలాడుతున్నావా?" అని ఆశ్చ ర్యంగా అడిగాడు. ఆశ్చర్యంగా అడగటంవల్ల కాస్త గట్టిగా అడిగాడు. ఆఖరి సీట్లో కూర్చున్న గుమాస్తా సుబ్బారావు తలెత్తి శేషగిరికేసి చూసాడు "ఏమిటి విషయం?" అన్నట్టుగా. అతని కుతూహలం గమనించి,

"మీ ఆఫీసరు, నేను చిన్నప్పుడు గోలీలాడే వాళ్ళం" అని శేషగిరి సుబ్బారావుకి వివరిం చాడు.

ఈసారి సెక్షన్లో ఆఫీసరు దగ్గరున్న శేషగిరికి, ఆఫీసు చివరున్న సుబ్బారావుకి మధ్య కూర్చున్న గుమాస్తా లందరు తలెత్తి కుతూహలంగా వినటం మొదలు పెట్టారు.

"మీ ఆఫీసరు గోలీలు చాలా బాగా ఆడేవాడు. అసలు ఆటకంటే కూడా గోలీ లంటే ప్రాణం. మీ ఆఫీసరు నా దగ్గర గోలీలు గెల్చుకొని పట్టుకుపోయేవాడు. తన దగ్గరకొచ్చిన గోలీలు మాత్రం చెయ్యిదాటి పోనిచ్చేవాడు కాదు. ఓసారి నాకు పది గోలీలు ఓడిపోయాడు. ఇమ్మంటే..."

"వచ్చేవారం వచ్చి లోను తీసుకువెళ్ళు."

"అబ్బే నా దగ్గర్లేవు. ఒట్టు! ఎంత ఒట్టుపడితే అంత ఒట్టు అని భలే ఏడ్చే సాడు."

"ఎల్లుండి కీయన కాయితం తయారై పోవాలి సుబ్బారావుగారు" ఆఫీసరు శేషగిరి ధోరణి మళ్ళించేందుకు మరో వ్యర్థప్రయత్నం చేసాడు.

"ఆ గోలీలు ఎక్కడ దాచేవాడో అని నేను ఇంకా కొంతమంది అనుకొంటూ ఉండే వాళ్ళం. గురూ! అప్పటికి నీకే ఉద్యోగం లేదు కదా. మరి ఈ డ్రాయర్లో దాచుకునేముందు ఎక్కడ దాచేవాడివి?" శేషగిరి గట్టిగా ఇంకా ఆశ్చర్యపోతూనే అడిగాడు.

"మీ ఆఫీసరు డ్రాయర్లో గోలీలంటే అడుగుతున్నాను" అని శేషగిరి గుమాస్తాలకి వివరించాడు.

"మధ్యాహ్నం వచ్చి చెక్ పట్టుకుపో"


"నువ్వు జవాబు చెప్పలేదు."

"ఇవి మా అబ్బాయి మొన్న ఆదివారం నాతో ఆఫీసుకు వచ్చి ఇక్కడ మర్చిపోయి వెళ్ళాడు"

"అదా రహస్యం. నువ్వు మీ నాన్నగారి ఆఫీసులో దాచుకొనే వాడివన్నమాట. మంచి చోటే."

"ఇంకో గంటుకిరా, రిజిస్ట్రారు సంతకం పెట్టించి చెక్ నేనే స్వయంగా రెడీచేసి ఉంచుతాను."

(52వ పేజీ చూడండి)



తల్లిదండ్రులూ..జాగ్రత్త

పి.పద్మావతి



పండు వెన్నెల విరగకాస్తోంది. గగన మండలాన్ని ఆక్రమించిన శశాంకుడు దర్పంగా నవ్వుకుంటున్నాడు. పలు యోచనలతో మునిగిపోయి నిద్రరాక తదేకంగా కిటికీలోంచి బయటకు చూస్తున్న భారతి వదనం క్రమంగా ప్రసన్నమయింది. పెదవుల మీద హాసరేఖ మెరిసింది. అత్యంత ఆహ్లాదకరంగా కనిపిస్తున్న ఆ వాతావరణంలోంచి కష్టంగా దృష్టిని మళ్ళించుకుంటూ టైమ్ చూసుకొన్నది. "అర్ధరాత్రి ఒంటిగంట అయింది! ఉదయమే తొందరగా తను కాన్వెంటుకు వెళ్ళేసరికి తనపని అవుతుంది" అనుకుంటూ మంచంమీద వాలింది.

మగతగా కళ్ళు మూసుకు పడుకున్న భారతి చెవులకు లీలగా ఎవరో తలుపు తట్టడం, సన్నగా "అమ్మా" అని పిలవడం వినిపించి చివాలున లేచింది.

తటపటాయిస్తూనే తలుపు తీసిన భారతి కాళ్ళని అల్లుకుపోయింది వెక్కుతూ ఓ చిన్న ఆకారం.

"రాజా!..."

సంభ్రమాశ్చర్యాలతో పిలుస్తూ వాడిని గుండెకు హత్తుకున్నది భారతి. లాలనలో మరింత దుఃఖం పొంగుకురాగా అరుపెక్కి రాగాన్ని ఎత్తుకున్నాడు రాజా.

తలుపులు గడియవేసి, "రాజా! నాకన్న తండ్రి! ఎందుకు ఏడుస్తున్నావో చెప్పు కన్నా?" అంది భారతి అనునయంగా.

వాడు వెక్కుతూనే ముద్దు ముద్దుగా ఆకలినీ, దాహమునీ చెపితే గుండె నీరయినట్లు అయింది భారతికి. వంటింట్లోకి తీసుకువెళ్ళి మంచినీళ్ళు తాగించి, బిస్కెట్లూ- అరటిపండ్లూ తినిపించి వాడి ఆకలి తీరిన తరువాత తన అక్కున జేర్చుకొని నిద్రపుచ్చింది.

* * *


మర్నాడు హడావుడి పడుతూ లేచిపోయి వంట అయిందనిపించి రాజాను తయారు చేసి, "మీ ఇంటి దగ్గర దిగవిడిచి వస్తాను" అంటే... వాడు వద్దంటూ ఏడుపు లంకించుకున్నాడు. వాడిని సముదాయించి సాయంత్రం తను వచ్చేక పంపవచ్చు అనుకొని, "జాగ్రత్త" అవి వాడిని ఊరుకోబెట్టి ఆదరాబాదరా రెండు మెతుకులు నోట్లో వేసుకొని పక్కింటి వాళ్ళకి రాజాను చూస్తుండమని అప్పచెప్పి కాన్వెంటుకు వెళ్ళిపోయింది భారతి.

* * *

సాయంత్రం భారతి ఇంటికి రాగానే పక్కింటి వాళ్ళు వచ్చి, రాజాను వాళ్ళమ్మగారు వచ్చి తీసుకు వెళ్ళినట్టుగా చెప్పారు.

ఉస్సురని నిట్టూర్చి, స్నానం కానిచ్చి కాఫీ తీసుకొని రామం ఇంటివైపు నడక సాగించింది భారతి.

రాజా రాత్రి తన దగ్గరకు వచ్చినందుకు ఈపాటికి తనని అనవల్సిన పరుష వాక్యాలు


Non-soggy blue detergent cake washes dirt out, puts whiteness in
AVIX
Godrej
"చూడండి! నేను ఎవిక్స్‌ని చిట్టచివరిదాకా వాడుతున్నా!"
ఎవిక్స్ నీలి డిటర్జెంట్ బిళ్ళ గట్టిగా పడుండేటందుకు, ఎక్కువకాలం మన్నేందుకు, ఎక్కువ బట్టలను ఉతికేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది.
మీ బట్టలకు ఇంతకు మునుపెన్నడూలేని తెల్లదనాన్ని, తళతళలనూ సమకూర్చేందుకు ఎవిక్స్‌లో తెల్లదనాన్నిచ్చే శక్తివంతమైన పదార్థం ఉంది, మరిక ముందు ఏ నీలిమందూ కలిపే పనిలేదు.
ముద్దగా అయిపోని ఎవిక్స్ నీలి డిటర్జెంట్ బిళ్ళ పోగొడుతుంది. అదనంగా తెల్లదనాన్ని ఇస్తుంది.
గోద్రెజ్

పిల్లలు వదులుకొనే వుండమన్నారు వాళ్ళు. కాని తన నేరమేమిటో తనకు అర్థం కావడం లేదు. తనకు టీచర్ ట్రైనింగ్ అనగానే ఉద్యోగం రాలేదు. దానితో తెల్సిన వాళ్ళు ఎవరో రాగాన్ని చూపించి అతనివల్ల ఉద్యోగం దొరకడం ఖాయమన్నారు. తను వెళ్ళి రామంతో మొరపెట్టుకున్నది. అతను తన ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తుండగా రామం భార్య లక్ష్మి నాల్గవసారి కాన్పు వలన అతి నీరసించిన శరీరంతో లేవలేని స్థితిలో ఆవిడను హాస్పటల్‌లో అడ్మిట్ చేశారు. లక్ష్మికి తోడు ఎవ్వరూ హాస్పటల్లో లేరని గుంజాటన పడుతున్న సమయంలో తనకు ఖాళీ వలన విస్సుగ్గా వున్నదని, లక్ష్మి దగ్గర తను వుంటానని చెప్పింది. హాస్పటల్‌కు వెళ్ళడం తరువాత లక్ష్మికి చేయూతగా వుండి తన చేతనైన విధంగా లక్ష్మికి సేవ చేసింది. లక్ష్మి పెద్ద పిల్లలను వీలయినంతలో వాళ్ళకి చదువు గట్రా చెప్పి అన్నివిషయాల్లో ఆదుకున్నది. తన సహాయాన్ని భార్యాభర్తలు ఎంతగానో కొనియాడారు. కాని లక్ష్మిలో మేమే ఉన్నతాధికారులమనే గర్వం హెచ్చు. దానికి తోడు కుల మతాల పట్టింపులు జాస్తి. తను క్రిస్టియన్ అని చెప్పగానే ఆవిడ ముఖం వివర్ణమయింది. ఆ తరువాత తను ఏ పని చేస్తున్నా ఆ పనిలో ఆమెకు అన్నీ అపరాధాలే గోచరించేవి. తమ జాతిమీద విద్వేషం భరితమైన వాక్కులు ఆవిడ నోటివెంట వింటూ వుంటే తన మనస్సు ఛిన్నాభిన్నమయ్యేది. అప్పుడే రాజా ఆ దంపతులకి జన్మించాడు.

ఏ నాటి ఋణబంధమో రాజాను తను అహర్నిశలు సాకడం జరిగింది.

ఎన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నా తనకు ఉద్యోగం గగన కుసుమం అవుతోంది. తనకు ఊరికే కుర్చోకుండా చేతినిండా పని లక్ష్మిగారి ఇంటిలో లభించడం, అదీకాక జీవన భృతికి ఏ పని అయితేనేం అని తనకు ఉద్యోగం లభించేవరకు పిల్లలకి ట్యూషన్ ఇస్తూ, రాజాను చూస్తానని రామంతో విన్నవించుకొన్నది. అప్పటి నుంచి లక్ష్మి ధర్మమా అని పిల్లలకి అవసరాలు తీరుస్తూ వాళ్ళ చదువు సంధ్యలు పట్టించుకుంటూ రాజా మీద మిక్కిలి పట్టరాని మమకారముతో వాడిని అక్కున

చేరుకుంటూ ఆ ఇంటిలో ఒక సంవత్సరము పాటు వుండి పోయింది. రోజూ ఉదయమే రావటం, రాత్రి 8 గంటలకు రాజా - నిద్రపోయాక తన గదికి వచ్చేయడం, ఇలా సాగింది దినచర్య.

రాజా తనని విడిచి క్షణంకూడా వుండలేడు. వాడు మొదట పిలిచింది "అమ్మా" అని తననే! తన హృదయం ఆనంద డోలిక అయింది.

తనకి నిరుద్యోగం కారణం ఒక పక్క, రాజాను వదలి వుండలేని పరిస్థితి మరో ప్రక్క. లక్ష్మి చీటికి మాటికి తనపట్ల తేలిక భావాన్ని వ్యక్తపరుస్తూ తనని గాయపరుస్తున్నా ఒక సంవత్సరం రాజాకు ఆయాగా వుండి పోయింది. ఆ తరువాత ఒక కాన్వెంటు స్కూలులో టీచర్సు పోస్టులు ఖాళీలున్నాయంటే అప్లై చేసింది. కొద్దిదినాలలోనే తనకు టీచర్ జాబ్ రావడంతో రాజాను వదలి వుండలేక, వాడు గుక్కపెట్టి ఏడుస్తుంటే తను కళ్ళ నీళ్ళు అదుముకుంటూ అక్కడనుంచి వచ్చేసింది. అప్పటినుంచీ ప్రతి ఆదివారం లక్ష్మి ఇంటికి వెళ్ళడం, లక్ష్మి కళ్ళల్లో కనిపిస్తున్న నిరసనలను గమనించి కూడా గమనించనట్లు రాజాను వడిలోకి చేరుకుని ముద్దులాడడం మానలేదు.

హఠాత్తుగా ఒక సంఘటన జరిగింది. ఒక రోజు లక్ష్మి పిన్నత్తగారు, అంటే రామానికి పినతల్లి ఒకామె వచ్చారు. కబుర్లు, పరామర్శలు అవుతున్నాయి. ఇంతలో తను వెళ్ళింది. రాజాను యథావిధంగా ముద్దు చేస్తుంటే ఆవిడ అడిగింది. "ఈ అమ్మాయి ఎవరని." లక్ష్మి చెప్పింది. తన తల్లిదండ్రుల పేరు అడిగింది. తను చెప్పింది.

"మీ అమ్మ పూర్తి పేరు లక్ష్మీనర్సమ్మ కదూ!" అన్నది.

తను "ఔను!" అన్నది ఆశ్చర్యంగా ఆవిడవంక చూస్తూ.

"మీ అమ్మ ఊరు అదికాదూ!" అన్నది ఏదో ఊరు చెప్పి.

తను "ఔను" అన్నది.

"మీ తాతగారి పేరు వరదధామయ్య కదూ!" అన్నది. అప్పటికే ఆవిడ ముఖంలో

అదోరకం హేళన వసిగట్టకపోలేదు తను.

"అదీ, అలా చెప్పు"

ఆవిడ కంఠంలో హేళన మళ్ళా తిరిగి సాగింది.

"లక్ష్మీ! ఈ అమ్మాయి వాళ్ళమ్మ మీ అమ్మకు పెద్దనాన్న కూతురు వీళ్ళమ్మ చిన్నప్పటినుంచి వాళ్ళ తాతయ్యగారి వూరులోనే ఉండేది. అప్పుడు ప్రేమించింది ఓ కులం తక్కువవాణ్ణి. అందరినీ కాదని ఇల్లు విడిచి వాడితో లేచిపోయింది. తరువాత దీనిని కనగానే వీళ్ళ నాన్న చనిపోయాడు. కొంతకాలం దీన్ని పెంచి వాళ్ళమ్మ గుటుక్కుమంది. కర్మ వీళ్ళమ్మ రామానికి మేనత్త కదూ! అంటే మా అక్కకు ఆడబిడ్డ. ఇది అటూ చెయ్యగ అత్తయ్య, మావయ్య "హరీ" మన్నారు. అయితే దాని కూతురు అన్నమాట ఈ జాణ— సరేలే" అంది అదోరకంగా.

ఆవిడ చెబుతున్నది విన్న రామం సంభ్రమాశ్చర్యాలతో భారతి వంక చూడసాగాడు.

క్రమంగా లక్ష్మి ముఖం ఎర్రబడ్డది.

భారతి వదనం సంతోషంతో విచ్చుకున్నది. గుండె చిత్రంగా స్పందించసాగింది. "తను ఎవ్వరులేనిఅనామకురాలు కాదు. రామం తన మేనబావ. లక్ష్మి తన సోదరి. అంటే రాజా తన ముద్దుల తనయుడు. అనుకుంటూ తృప్తిగా రెట్టించిన అనురాగంతో రాజాను గుండెకు అదుముకున్నది.

"ఏదయినా ఇలాంటి వాళ్ళతో స్నేహాలు వనికిరావే లక్ష్మీ! అసలు ఇలాంటి నిక్రుష్టులతో మాట్లాడడం మనకు నేరమే అవుతుంది" ఆవిడ వాగ్ధోరణి ఇలా సాగుతుంటే, భారతి హృదయాన్ని ఎవరో పిండి పిండిచేస్తున్నంతబాధ కలిగింది. అంతవరకూ వున్న ఆనందంకాస్తా ఆవిడ మాటల్లో తుడిచిపెట్టుక పోయింది.

లక్ష్మి కన్నుల్లో తిరస్కారం చిందులేస్తుంటే —

"అమెను ఎవరు పిలిచారు అత్తయ్యా! మీ అబ్బాయిగారి దగ్గరకు ఉద్యోగం ఇప్పించమని వచ్చివేడుకుంటే, ఏదో లేనిది కదాఅని కొన్నాళ్ళు దారి చూపించి తిండి పెట్టాము. దానితో తృప్తిపడి మమ్మల్ని వదిలేస్తుందనుకున్నాము." కంఠంలో జుగుప్స ధ్వనింపజేస్తూ లక్ష్మిపలుకుతుంటే...భారతి మనస్సు వెయ్యి వెక్కలు అవుతున్నట్లు వున్నది. ఉబికి వస్తున్న కన్నీటిని అదుముకుంటూ రోషంగా —

"వస్తాను," అంటూ చరచరా అక్కడ నుంచి వచ్చేసింది.

'ఛీ! ఛీ! ఏం మనుష్యులు వీళ్ళు. ప్రేమే పరమార్థంగా భావించి ధైర్యంచేసి నాన్నను చర్చిలో పెళ్ళి చేసుకొన్నది అమ్మ. విశిష్టమైన సంపూర్ణ వ్యక్తిత్వంతో, ఆత్మవిశ్వాసంతో నీతిగా, నిజాయితీగా దాంపత్యబంధాన్ని నెరవేర్చి ప్రేమకు కులం మతం అడ్డు రావని ఇందుకు తమ జీవితమే తార్కాణమని నిరూపించారు. అలా తన జన్మకు కారణమయ్యారు.

> ### చిరంజీవి మిషా!
>
> ఒలింపిక్ క్రీడలు ముగిశాయి. కానీ సుప్రసిద్ధమైన ఒలింపిక్ చిహ్నం ఎలుగుబంటి మిషా మాత్రం చిరంజీవిగా మిగిలింది.
>
> మాస్కో ఇగ్రుష్కా కర్మాగారం రెండు లక్షలకు పైగా మిషా చిహ్నాలను తయారు చేసింది. మిషా చిహ్నాల కోసం డిమాండ్ అధికంగా వున్నందువ ల్ల యీ కర్మాగారం కనీసం యీ సంవత్సరాంతం వరకూ మిషా చిహ్నాలను ఉత్పత్తి చేస్తూనే వుంటుందని యీ కర్మాగారం ప్రకటించింది.

ఆ తరువాత తన చీకటి జీవితంలోకి శరత్ ఉదయించాడు. తను ఎంతగానో దూరం చెయ్యాలని ప్రయత్నించి, తన తల్లిదండ్రుల కథ యావత్తు చెప్పి తను ఇప్పుడున్న పరిస్థితి వివరిస్తే, నవ్వి తన చేతిలో నా చేతిని బిగించి పట్టుకున్నాడు తన నిర్ణయం మారేది లేదని.

ఆ బలిష్టమైన చేతిలోంచి తన వంట్లోకి ప్రసరించి తన గుండెను తాకిన అనుభూతి చెప్పింది.

భారతి ఆలోచనలకి స్వస్తి చెప్పి రామం ఇంట్లోకి ప్రవేశించింది.

మేడమెట్లు దిగి వస్తున్న లక్ష్మి, భారతిని చూస్తూనే తక్కున నిలిచిపోయింది మెట్లమీద. లక్ష్మిని చూస్తూ నవ్వింది భారతి.

'రాజా రాత్రి ఒక్కడే వచ్చాడు నా దగ్గరకు. ఉదయం నేను మ్యాకులకు వెళ్ళగానే మీరు వచ్చి తీసుకు వెళ్ళారని చెప్పారు' అన్నది.

ఇంతలో లోపల ఎక్కడో వున్న రాజా భారతి మాట వింటూనే దూసుకు వచ్చాడు "అమ్మా" అంటూ.

చరచరా మెట్లు దిగివచ్చి వాడిని ఒక్కలాగు లాగింది లక్ష్మి.

"వెధవా! నీకు అమ్మ? అది నీకేమయినా మందు పెట్టిందా? ఛీ! ఛీ! సిగ్గులేని వెధవా! నోరు ముయ్యి" అంది కోపంగా.

రాజా లక్ష్మి చేతుల నుండి బలంగా విడిపించుకొని భారతి దగ్గరకు రాసాగాడు.

అంతే! ఒళ్ళు మరిచిపోయిన లక్ష్మి వాడిని రెండు అంటించి "వెధవా! విన్ను నవమాసాలు మోసి, కని, పెంచిందా? అమ్మట, అమ్మ. ఇంకోసారి దాన్ని 'అమ్మా' అన్నావంటే నీ నాలుక చీరేస్తాను. ఒక కులం లేని దాన్ని, పైగా నీతిమాలి లేవడితో లేచిపోయిన దాని కూతుర్ని నువ్వు అమ్మా...అని పిలుస్తావా?"

లక్ష్మి అరుపులకు ఇంట్లో పనివాళ్ళు, లోపల గదిలో చదువుకుంటున్న పిల్లలు, మేడమీద రామం అందరూ వచ్చేసారు.

భారతి కళ్ళలో రోషాభిమానాలు చిందులేసాయి.

"లక్ష్మి గారూ!" అన్నది కోపంగా! "మాటలు మీరకండి. రాజాను నవమాసాలు మోసి కనకపోయినా, బిడ్డకు మీ వద్ద లభించని అనురాగ, అభిమానాలు నేను అందించాను. అంతేనా! లక్ష్మిగారూ! నా కులం సంగతి, నా తల్లి గుణగణాల సంగతి చాకంటే బాగా మీ వారి శరీరంలో, మీ శరీరంలో ప్రవహిస్తున్న రక్తానికి తెలుసు. లక్ష్మిగారూ! ఇప్పటికయినా మించిపోయింది లేదు. మీ మూర్ఖత్వం వలన, అజ్ఞానం వలన, ఇద్దరు లేక ముగ్గురు చాలు అనే నినాదాన్ని లక్ష్యపెట్టకుండా నాల్గవసారి బిడ్డను కనడం చట్టరీత్యా నేరం. ప్రకృతి ప్రసాదించిన సహజ మాతృత్వ మమకారాన్ని తప్పితే తప్ప మీకు పిల్లల్ని ఎలా పెంచాలో తెలియలేదు. దానికి మీ భార్యాభర్తలు ఇరువురూ కొన్ని సుఖాలను త్యాగం చెయ్యాలని మీకు తోచలేదు. తల్లిదండ్రుల కర్తవ్యాన్ని, ధర్మాన్ని విస్మరించారు. అందుకే రాజా మీలోదొరకనిదాన్ని

తల్లిదండ్రులూ జాగ్రత్త!

నాలో చూచి నాకోసం అశ్రులు వొస్తున్నాడు.

"లక్ష్మిగారూ! మీరు లక్షలకు అధికారులే కావచ్చు. కాని, మీ బిడ్డ మీకు వశుడు కాదు. వస్తాను."

గిర్రున వెనుతిరిగి వెళ్తున్నాడి చూస్తున్న లక్ష్మి, రామాన్ని విడిచిపెట్టి చరచరా అక్కడి నుండి నిష్క్రమించింది భారతి.

* * *

"భారతీ! అయితే నీ నిర్ణయాన్ని మార్చుకోనంటావ్?" అన్న విద్య ప్రశ్నకు

"ఔను." అంది స్థిరంగా భారతి.

"బాగా ఆలోచించు భారతీ. నీ ఈ నిర్ణయంతో నీ భవిష్యత్తు ఆధారపడి వున్నది. శరత్‌ను కాదనుకుంటే నీ జీవితం ఏమవుతుందో? ఆలోచించు." విద్య అనునయంగా పలికింది.

"విద్యా! శరత్-రాణాను వదలకుంటే తనకు నాకు సంబంధం లేదన్నాడు. నేనీ నన్ను ఆ మాత్రం అర్థం చేసుకోలేని మనిషిని, ఒక మంచి పనికి సంకుచిత మనస్సుతో దానికి నా జీవితాన్ని ముడిపెట్టిన మనిషితో నేను సుఖపడలేను. నా దగ్గరకు వస్తున్న రాణాను నేను వదులుకోను."

"విద్యా! నేను మదర్ థెరిస్సాను కాలేక పోవచ్చు. కాని అటువంటి నీతి ఆశయాలను నాకు ఉగ్గుతో రంగరించి పోసారు నా తల్లిదండ్రులు. శత విధాల నయాన భయాన బాధించి ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులను విడనాడి, రాణా నా దగ్గరకు వస్తే చట్టరీత్యా వాడిని నా వెంటకు చేర్చుకుంటాను" అంది దృఢంగా భారతి కంఠం. స్నేహితురాలు వింత చెబుతున్నా వినవంటోంది భారతి.

భారతి చేస్తున్న పని మంచిదని తనకు తెలుసు. బరువుగా నిట్టూర్చింది విద్య.

* * *

సమయం సాయంకాలం నాలుగున్నర. కాన్వెంటు విడిచిపెట్టారు. వసివాడని పుష్పాలలా కిలకిల మంటూ పోతున్నారు పిల్లలు.

అన్యమనస్కంగా నడుస్తున్న భారతికి, తన వెంటనే నడుస్తున్న కొలీగ్స్ మాటలు ఈ లోకంలోకి తెచ్చాయి.

"ఏమిటోయ్, భారతీదేవిగారికి అంత పరధ్యానం" అన్నది సుజాత.

"ఔను! శరత్‌కు, నీకు మారేజ్ అని విన్నాం. ఎప్పుడో ఆ శుభఘడియ" అంది మేరి అలా వోరగా తల వంకిస్తూ, మిగిలిన వాళ్ల వంక భావగర్భితంగా చూస్తూ.

"భారతి చక్కగా పెళ్ళికాకుండానే తల్లి అయింది తెలుసా. అలా వింత మందికి లభిస్తుందే అందుకే శరత్‌గారికి నవ్వు లేదోయ్ ఈ విషయం అన్నది" భార్గవి పెద్దగా నవ్వుతూ.

వాళ్ల మాటలు తనకు ఏమీ లెక్క కానట్లు మౌనంగా, నిశ్చలంగా నడక సాగింది భారతి విద్యతో.

నాలుగు రోడ్లు కలిసే బిజీ సెంటర్ అది. జనప్రవాహంలో మహార్నవ్‌గా వున్నది రోడ్డు. ఇంతలో "అమ్మా!" అనే పెద్ద కేక. దానితోపాటు బాణంలా దూసుకు వస్తున్న చిన్న ఆకారం రోడ్డు మధ్యకు రాగానే, శరవేగంతో దూసుకు వస్తున్న రకరకాల వాహనాలు ఆగిపోయాయి. కాని అతి దగ్గరగా వచ్చేసిన ఒక స్కూటర్ బాలెన్సు తప్పిపోయి, స్కూటర్‌తోపాటు మీద వ్యక్తి జంప్ చేస్తూ క్రింద పడిపోయాడు.

చుట్టూ వాహనాలు వాటితోపాటు తనకి సమీపంలోనే తనని రాచుకుంటూ పడిపోయిన స్కూటర్‌ని చూడగానే, ఆ బాలుడు కెవ్వున కేక వేస్తూ పడిపోయాడు స్పృహ కోల్పోతూ.

"రాజా..." అంటూ అన్నీ తప్పించుకొని భారతి పరుగు తీసింది అక్కడకు, రాజాను గుర్తించి.

మెడికల్ షాపులో నుంచి ఈ గలాటాకి బయటకు వచ్చారు రామం, లక్ష్మి. అందర్ని తప్పించుకొని లోపలికి వెళ్ళిన రామం నిశ్చేష్టుడై, చేష్టలు దక్కి నిలబడిపోయాడు. అచేతనుడై పడివున్న రాజా మీదపడి ఏడుస్తోంది భారతి.

అనుమానంగా, కష్టంగా భర్త దగ్గరకు వచ్చిన లక్ష్మి దృశ్యం చూస్తూనే కెవ్వుమన్నది.

ఇంతలో ఎవరో అక్కడ దగ్గరగానే వున్న జనరల్ హాస్పటల్‌కు పరిగెత్తారు డాక్టరుకోసం. స్కూటర్ వాలాకి కూడా బాగా గాయాలు అయ్యాయి.

అసలు జరిగిన సంగతి... భారతిని చూస్తే చంపేస్తామని తల్లి, తండ్రి భయపెట్టడంతో విపరీతంగా భయపడిపోయి, భారతిని విడిచి వుండలేక రాజాకి జ్వరం ముంచుకు వచ్చింది. భారతినే కలవరిస్తూ స్పృహ లేకుండా పడివున్న రాజాను చూస్తే భయం వేసింది రామానికి, లక్ష్మికి. ఏదో ప్రైవేట్ "నర్సింగ్ హోమ్" కు తీసుకు వెళ్లితే, డాక్టరు— పిల్లవాడు చాలా భయపడ్డాడని, మనసులో బాగా ఆలజడి పొందుతున్నాడని, ఉల్లాసాన్ని కలిగించాలని చెబుతూ ట్రీట్ చెయ్యసాగాడు.

కాస్త జ్వరం తగ్గిందని సంతోషపడిపోతూ ఆ రోజు తెల్సిన వాళ్ళింటికి రాజాను తీసుకు వచ్చి, అక్కడ మంచి పేరున్న మెడికల్ షాపులోకి వెళ్లారు. కొన్ని మందులు కొనడానికి. ఇంతలో రాజా లోపలినుంచి భారతిని చూసాడు. పరుగున రోడ్డుమీదకు వచ్చేసాడు.

ఒక డాక్టరు వచ్చి రాజాను చెకప్ చేసి — 'పరవాలేదు, జ్వరతీవ్రత వీక్‌నెస్‌లో వున్న కారణాన్న భయపడి స్పృహకోల్పోయాడు.' అని చెబుతూ సిరంజ్‌లోకి మందు ఎక్కించసాగాడు. అలా అన్ని విధాల సర్వప్రయత్నాలుచేసి రాజాకు స్పృహ తెప్పించాడు డాక్టర్. ఆ తరువాత స్కూటర్ వాలాను కష్టంమీద నయినా హాస్పటల్‌కు తీసుకు రావాలంటూ డాక్టర్ వెళ్ళిపోయాడు.

భారతి భుజంమీద పడుకున్న రాజా మగతగా మూలగసాగాడు.

లక్ష్మి గబుక్కున రాజానుఇవ్వమంటూ చేయి సాచింది.

"ఆగండి!" ఖంగు మంది భారతి కంఠం. చుట్టూవున్న వాళ్ళందరి వైపు పరిశీలనగా చూస్తూ చెప్పసాగినది—

"మీలో తల్లి తండ్రులు వున్నారు. కాబోయేవాళ్లు వున్నారు. అందరికి నా విన్నపం ఒక్కటే. తిలకించండి. ఈ పసివాడు ఒక కోటీశ్వరుని కొడుకు. కాని వీడికి ముందే వీడి తల్లి ప్రేమను ముందుగ దూరకొన్న ముగ్గురు పెద్దవాళ్ళున్నారు. వీడి జననంతో వీడితల్లి బహిష్కారాలయింది. వీడికి దొరుకుతుందనుకొనే మాతృప్రేమను కొంతవరకే చవిచూసాడు. దానికి కారణం ఎవరు? తల్లి తండ్రుల బాధ్యత కాదా? ఇలా మన దేశంలో లక్షలాది మంది వున్నారు. ఇలాంటి బాలలే రేపు భవిష్యత్తులో ఖూనీకోరులు కావచ్చును, ఇంది పోట్లు అయినా కావచ్చు, దురింకేదయినా కావచ్చు.

తల్లులూ, తండ్రులూ మీకు నమస్కారం చేస్తున్నా! ఈ జీవితం ఓ రణరంగం. అటువంటి మహా సంగ్రామంలో మీ బిడ్డల్ని విడిచిపెట్టి పారిపోవద్దు. వాళ్ళ అన్ని సుశిక్షణలతో ఒకోమెట్టు పైకి ఎక్కుతోంటే పిల్లలుశత్రుసైన్యాల్ని ముట్టడించుకున్నట్లుగా ఒక్కో దుర్గాన్ని దాటుకుంటూ ఆజేయులయితే, దేశం సుభిక్షం కాదా? వాళ్ళు మీ గర్భ సంజాతములని ఏ క్షణాన్నా మరిచిపోవద్దు. ఇదే నా ప్రార్థన."—పిచ్చి ఆవేశంతో అంటున్నది. "లక్ష్మిగారూ తీసుకోండి రాజాను" అంటూ లక్ష్మి చేతిలో రాజాను ఉంచింది భారతి.

"భారతీ!" రామం కంఠంలో ఆప్యాయం, అనురాగం చిందులేసాయి.

లక్ష్మి చేతిలో నుంచి రాజాను అందుకుని భారతి చేతికి అందిస్తూ అన్నాడు —

"భారతి! మా కళ్లు తెరిపించావు. వీడిని నీకందిస్తున్నాను. తరవాత కొద్ది దినాలలో లిఖితపూర్వకమైన నా అనుమతి, లక్ష్మి అనుమతి పత్రాన్ని నీకిస్తాను" అని.

చేతులు సాచి వాడిని అందుకుని నవ్వింది. ఇంతలో రెండు బలిష్టమైన చేతులు... ఒకటి భారతి చేతిమీద, ఒకటి రాజా మీద పడ్డాయి. ఉలిక్కిపడుతూ చూసింది కనులెత్తి భారతి.

శరత్ నిండుగా నవ్వాడు. అతని కళ్లలో ఆరాధన. "ఏమిటలా చూస్తున్నావ్? ఈ రాజాకు నీవు తల్లివయితే, నేను తండ్రిని అవ్వాను."

"పద వెళదాం" అంటూ తీసుకుపోబోయాడు.

"వస్తామండీ రామంగారూ" అని భారతి చేతినందుకుని ముందుకు నడక సాగించాడు.

విభ్రాంతిగా అటే చూస్తున్న లక్ష్మిని చూస్తూ...

"పద లక్ష్మి వెళదాం" అన్నాడు రామం ముందుకు నడుస్తూ.

ధర్మపథం — ఉచితజ్ఞుని యుక్తి

— బులుసు వేంకటరమణయ్య

ఉత్తమాశయాలు, ఉదారహృదయం కలవారు కొన్ని నియమాలకు లోబడి ఉంటారు. విషమ పరిస్థితులు సంభవించినప్పుడు తమ ప్రతిభను చూపి యుక్తితో తమ సంకల్పాన్ని నెరవేర్చుకుంటారు. దీనిని గురించి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చెప్పిన కథ వింతో రమణీయంగా ఉన్నది. దానిని ఉదాహరిస్తున్నాను.

ఒక యోగి ప్రశాంత జీవనం గడపడానికి ఒక అరణ్యంలో చిన్న ఆశ్రమం కల్పించుకొని, తపస్సు చేసుకుంటున్నాడు. అతడు ముఖ్యంగా రెండు నియమాలు పాటించేవాడు. ఏ ప్రాణికీ యెట్టి బాధను కలిగించ కూడదని మొదటి నియమం. అసత్యం చెప్పకూడదన్నది రెండో నియమం. ఆ నియమాలు చాలాకాలం నుండీ సాగుతూ వస్తున్నవి.

ఒకనాడు ఒక లేడి మిక్కిలి భయంతో పరుగెత్తుకొని వచ్చి ఆశ్రమంలో దూరి ఒక చోట ఎవ్వరికీ కానరాకుండా దాగుకొన్నది. వేటకాండ్రు వెంట తరమగా, ప్రాణభీతితో అది అక్కడ తల దాచుకొన్నదని ఆ యోగి పుంగవుడు గ్రహించాడు.

తర్వాత కొన్ని క్షణాలకు ఇద్దరు వేటకాండ్రు ఆ జింకను వెతుకుతూ వచ్చి, ఆ యోగీశ్వరుణ్ణి చూచి "అయ్యా! కొన్ని క్షణాల కిందట ఒక లేడి పరుగెత్తుకుని యీ వైపు వచ్చింది. దానిని మీరు చూశారా? అది యెలా పోయిందో చెప్పగలరా?" అని వినయపూర్వకంగానే ప్రశ్నించారు.

యోగికిప్పుడు విషమ పరిస్థితి యేర్పడింది. ఆ జింకను తాను చూశాడు — ఫలానా చోట ఉన్నదని కూడా అతనికి తెలుసు. ఆ విషయాన్ని వారికి చెబితే ఆ జింక చావు నిశ్చయం. దీనివల్ల అతని మొదటి నియమం భగ్నమవుతుంది. "నేను దానిని చూడలేదు; దాని సంగతి నాకు తెలియదు" అని అంటే అసత్యం చెప్పినట్లవుతుంది. దానివల్ల రెండో నియమం భగ్నమవుతుంది. ఏమని చెప్పాలో అతనికి తోచలేదు. అతడు ఒక్క నిమిషం మాత్రం మౌనం వహించి యీ విధంగా—సయుక్తికంగా చెప్పాడు.

నాయనలారా! మానవుని జ్ఞానేంద్రియాలు త్వక్, చక్షు, శ్రోత్ర, ఘ్రాణ, రసనేంద్రియాలు అయిదు. ఒక్కొక్క దానికి ఒక్కొక్క శక్తే ఉన్నది. మరో శక్తి లేదు. కన్ను ఏ వస్తువునయినా చూడగలదు. కాని, తాను ఏమి చూచినదీ యితరులకు చెప్పలేదు. కావున చూచినంత మాత్రాన విషయం చెప్పడం దానికి సాధ్యంకాదు. అలాగే రసనేంద్రియం, నాలుక సహాయంతో మాటలాడగలదేకాని, దేనినీ చూడలేదు. చూడని దానిని అది యెలా చెప్పుతుంది? మీరే ఆలోచించండి.

ఆ మాటలు విని అతడేదో వేదాంతం మాటలాడుతున్నాడనీ, ఇతనిని అడిగి ప్రయోజనం లేదనీ అనుకొని వారు వెళ్లిపోయారు. ఆ యోగి తన యుక్తివల్ల ఈ విధంగా చెప్పి, తన నియమాలకు ఏమాత్రం భంగం కలుగకుండా మాటలాడినాడు. ఆ జింక ప్రాణాలు దానికి దక్కాయి.


గోళ్ళు సరిగ్గాలేవా?
అవి మెత్తగా/వెక్కిసినట్టు/ పగిలి/పెచ్చువూడి/ గిడసబారాయా?
ఇప్పుడు అద్వితీయమైన ప్యాక్‌లో అదనపు ధర పెట్టకుండానే.
మీకు కావాలి
కాల్షియం-శాండోజ్®
బిళ్ళలు
వాడి చూడండి, మీకే కనిపిస్తుంది ఆ తేడా.
మీరు చేయవలసిందల్లా వెనిల్లా వాసనగల, రుచియైన 4 కాల్సియం-శాండోజ్ బిళ్ళల్ని ప్రతిరోజూ పదిహేను రోజులపాటు తీసుకోవడమే. మీ గోళ్ళిక దృఢంగా, అందంగా తయారౌతాయి. శాస్త్రీయ అధ్యయనం వలన యీ విషయం ఋజువైంది తీసుకోండి— కాల్షియం శాండోజ్—స్విట్జర్‌లాండ్‌లో శాండోజ్ వారిచే రూపొందించబడిన, ప్రపంచంలోకల్లా ఉత్తమమైన కాల్షియం. కాల్షియం—శాండోజ్ కావాలని పేరుపెట్టి అడిగి తీసుకోండి. అంతేగాని దానికి బదులు మరి దేనినీ తీసుకు సరిపెట్టుకోకండి.
ఈ సమస్య మళ్ళా తలెత్తుతే, ఆ మోతాదును మళ్ళా తీసుకోండి
SANDOZ

ప్రేమతీర్థం

మల్లాది సావిత్రి

(గత సంచిక తరువాయి)

ఆ రోజు సాయంకాలం తెచ్చుకున్న మాగ్జైన్స్ అన్నీ చదివి, చదివి విసుగు పుట్టి "కాస్సేపు తిరిగి వస్తాను పెద్దమ్మా" అని చెప్పి దీప బయటపడింది. కాని కాస్త దూరం నడిచిందో లేదో, వీధిగుమ్మాల్లో జట్లు జట్లుగా నిలబడి దీపని, దీప వేసుకున్న డ్రస్‌ను మార్చి మార్చి చూస్తూ నవ్వును చీరచెంగు చాటున దాచుకుంటున్న స్త్రీలను చూచి దీప మనసు చిటపటలాడింది. అలా చిటపటలాడుతూనే, చాలాదూరం వచ్చేసింది! ప్రక్కనేవున్న నీటి గుంట చూడ కుండా చటుక్కున కాలు వేసింది! నీళ్ళన్నీ చింది దుస్తులమీద పడ్డాయి! చుట్టు పక్కల నిలబడ్డ కుర్రకారు ఫక్కున నవ్వటం వినిపించి, కోపంగా బురదలో ఇరుక్కున్న జోడు లాగింది. కాని అది రాలేదు.

"మీరు వుండండి, నేను తీస్తాను."

దీప 'ఎవరా' అని ఉలిక్కిపడి చూసింది.

చంద్రం ఈలోగా వంగి బురదలో కూరుకుపోయిన చెప్పు తీసేశాడు.

"థాంక్స్ ఏ లాట్" దీప కృతజ్ఞతగా చూస్తూ అంది.

"రండి ... ఇక్కడ దగ్గరగా ఒక నుయ్యి వుంది. చెప్పు కడుక్కొని వెళ్దురుగాని ..." అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండానే, ముందుకు దారితీసాడు.

అతను నీళ్ళుతోడి ఇస్తే దీప తన 'షూ' కడుక్కుంది.

"ఇంట్లో ఏం తోచక బయల్దేరాను. బొత్తిగా వింతజంతువును చూసినట్లు చూస్తారేమిటి? మరీ ఇంత 'బాక్‌వర్డ్'గా వుంది ఏమిటి మన ఇండియా ... ఛీ.ఛీ" విసుక్కుంది దీప నడుస్తూ!

చంద్రం చిరునవ్వు నవ్వుతూ "ఏ విషయంలో బాక్‌వర్డ్!"

"ఇంకా ఈ రోజుల్లో కూడా ఆడవాళ్ళు ప్యాంట్స్ వేసుకుంటే వింతగా చూస్తారేమిటి?"

"ఫారిన్ కంట్రీస్‌లో చీర కట్టుకుంటే అలాగే చూస్తారుట కదా! వారికి అదికొత్త, వీరికి ఇది కొత్త. సిటీ నాగరికతకు ఎన్నో వందల మైళ్ళ దూరంలో వున్న వీళ్ళకు మీ వేష, భాషలు వింతగా వుండటంలో ఆశ్చర్యమేముంది?"

"కొన్ని నెలలు నేనింకా ఇక్కడే వుండాలి అన్న విషయం గుర్తువస్తే మతి పోయేలా వుంది ... హారిబుల్" దీప తన మనసులోని బాధ దాచుకోలేకపోయింది.

చంద్రం మౌనంగా వూరుకున్నాడు.

"మీకెలా పొద్దుపోతుంది? చూడబోతే ఎడ్యుకేటెడ్‌లా వున్నారు."

జరిగిన కథ—1 : పెళ్లి కాకుండనే తల్లి కాబోతున్న కూతురు దీపను పురుడు అయ్యేవరకు తనదగ్గర వుంచుకోమని న్యూయార్క్‌లో ఉంటున్న చెల్లెలు భానుమతి, అక్కయిన శారదమ్మకు ఉత్తరం వ్రాస్తుంది. ఆమె అనుమతితో శారదమ్మ పొలం వ్యవహారాలను చూస్తున్న చంద్రం ఏర్‌పోర్టుకి వెళ్లి దీపను తీసుకు వస్తాడు. దీప వేషధారణను చూసి ఆ పల్లెలోవాళ్లు ఆశ్చర్యంతో వింతజంతువును చూసినట్లు ప్రవర్తిస్తుంటారు.

"నాకు తీరుబడే వుండదు..." చంద్రం ముభావంగా అన్నాడు!

దీప ఏం మాట్లాడలేదు. చంద్రం ఇల్లు రాగానే విడిపోయారు. దీప మనస్సంతా చికాగ్గా తయారైంది! ఇంటికి వెళుతూనే, అలసటగా కుర్చీలో కూలబడింది.

"అదేమిటి? అప్పుడే వచ్చేసావు! లోపలికి రా ... కరణంగారి అమ్మాయి 'రాణి' నిన్ను చూడటానికి వచ్చింది."

శారదమ్మ పిలుపు వినికూడ దీప బద్ధకంగా కూర్చున్న చోటునుంచి కదలలేదు. ఆ వూరు అన్నా, ఆ వూళ్ళో జనం అన్నా చెప్పలేనంత చికాగ్గా వుంది దీపకు! తల్లి చిన్నప్పుడు తనుగాని, తమ్ముడు కాని తప్పు చేస్తే ఒక రూమ్‌లో బంధించి ఇదే మీకు 'పనిష్‌మెంట్' అంటూ చాలాసేపు వరకు అలా వుంచేసేది! బహుశ తను చేసిన ఈ తప్పుకు తల్లి ఇండియా పంపటం, అందులో ఇలాంటి వూరిలో వుండ మనటం కూడా ఒక విధంగా పనిష్‌మెంట్ కావచ్చు! దీప ఆలోచనల్లో తాను వుండగా,

"అత్తా! వెళ్ళివస్తాను!" అంటూ ఓ పదహారు, పదిహేడు ఏళ్ళ అమ్మాయి జడ గంటల్ని వూపుకుంటూ వెళ్ళిపోవటం చూసింది దీప.

"అదేమిటే! దీపా! ఇక్కడే కూర్చుండి పోయావు. పాపం రాణి నీ కోసం చాలాసేపు కూర్చుందే!"

"సారీ పెద్దమ్మా! అలసటగా వుంది."

శారదమ్మ ఏదో గుర్తుకొచ్చిన దానిలా "అయ్యో! నా మతిమరుపు మండిపోను. నువ్వు వచ్చి ఇన్ని రోజులైంది. ఒకసారి తీసుకెళ్ళి డాక్టర్‌కి చూపించటమే గుర్తు

లేదు. రేపు చంద్రావికి కబురు చేస్తా నుండు ..." అంటూ లోపలికి వెళ్ళి పోయింది.

3

"పెద్దమ్మా!" సన్నని పాము కుబుసం లాంటి ఫారిన్ నైలెక్స్ చీర కట్టుకుని చిన్న పిల్లలా సంబరపడుతూ వంటింట్లోకి వచ్చింది దీప.

కూర తరుగుతున్న శారదమ్మ ఒక్కసారి కళ్ళెత్తి చూసి మహా ఆనంద పడిపోయింది!

"ఈముక్క చెబుదామనే చాలాసార్లు అనుకున్నాను. నీకు పుణ్యం వుంటుంది తల్లీ, ఇక్కడున్నన్నాళ్ళు ఇలా చీరలే కట్టుకో! అలా లాగు, చొక్కాలతో తిరిగితే అంతా నవ్వుతారు. బాగుండదు ..."

దీపకి తల్లి మాటలు గుర్తు వచ్చాయి.

"దీపా! అన్నీ చీరలే సర్దాము సూట్‌కేసులో! నువ్వు వెళ్ళి వుండబోయేది



బొత్తిగా వెళ్లేటూరు. ఇక్కడలాగా అక్కడ ఈ డ్రస్‌లేసుకొని తిరిగావంటే ఎగతాళి చేస్తారు." కాని తల్లి చూడకుండా వాటిక్రింద తనకు నచ్చిన డ్రస్‌లు కూడా పెట్టి అడుగున సర్దుకొంది దీప! ఆ విషయం గుర్తువచ్చి నవ్వు వచ్చింది దీపకు.

ప్రేమ తీర్థం

చంద్రం లోపలికి రాబోతున్నవాడల్లా ఒక్క నిముషం ఎవరా అన్నట్టు దీపను చూసి, మళ్ళీ తలతిప్పుకొని శారదమ్మవైపు నడిచాడు!

"రా, రా, చంద్రం. మన దీప. చీర కట్టుకుంటే అచ్చు బంగారు బొమ్మలావుంది కదూ ..." అంటూ పీట వేసింది అతనికి.

"ఏమ్మా! కబురు చేసారు ..."

"ఈమధ్య అసలు కనిపించటంలేదేం బొత్తిగా."

రోజా కొకసారైనా కన్పించి తన క్షేమ సమాచారాలడిగి తెలుసుకొని, పొలం పనుల గురించి చర్చించే చంద్రం, దీప వచ్చాక రావటం తగ్గించేసరికి శారదమ్మ కేం తోచలేదు. అయితే, ఆడపిల్లవున్న ఇంట్లోకి చీటికి మాటికి వస్తే లోకం ఏమను కుంటుందో అన్న భయంతో చంద్రం రావటం లేదని శారదమ్మ గ్రహించకపోలేదు. కాని చంద్రం గురించి శారదమ్మకు బాగా తెలుసు.

"దీప వచ్చాక విజయవాడ తీసుకెళ్ళి మంచి లేడీ డాక్టర్‌కి చూపిద్దాం అను కున్నాను చంద్రం! నీకు తెలిసిన డాక్టర్ ఎవరైనా వున్నారా ... "

చంద్రం ఒక్కక్షణం ఆలోచించి "అలాగే తీసుకెళదాం. అక్కడ నా ఫ్రెండ్ ఒకడున్నాడు. అంతగా అయితే అతన్నే అడుగుదాం ... రేపు నాకు విజయవాడ వెళ్ళే పనివుంది. మీరు వస్తే, సాయంకాలం కల్లా వచ్చేసేయచ్చు."

శారదమ్మ "అలాగే వెళదాం" అంది.

మరునాడు అనుకున్న ప్రకారం దీప, చంద్రం, శారదమ్మలు విజయవాడ బయలు దేరారు. దీప హుషారుగానే బయలుదేరింది. అయితే ఆమె హుషారు అంతా విజయవాడ బస్సులో చేరేసరికి జారిపోయింది. దారి పొడుగునా, "అబ్బ ఏం రోడ్లు పెద్దమ్మా! ఎలా ప్రయాణం చేస్తున్నారు జనం" అంటూ విసుక్కుంటూనే వుంది. శారదమ్మ, చంద్రం చిన్నగా నవ్వుకునే వాళ్ళు!

శారదమ్మని, దీపని తన స్నేహితుడింట్లో వదిలి తన పని చూసుకొని వచ్చాడు చంద్రం! కాఫీ, టిఫిన్స్ అయ్యాక స్నేహితుడు చెప్పిన లేడీ డాక్టర్ దగ్గరకు వాళ్ళను తీసుకెళ్ళాడు చంద్రం!

నర్సింగ్ హోమ్ నీట్‌గా, హుందాగా వుంది. ముఖ్యంగా దీపని చేర్చబోయేది నీట్‌గా, అన్ని సదుపాయాలతో వుండాలని చంద్రం అనుకున్నాడు. కన్సల్టింగ్ రూమ్‌లోకి దీపని చంద్రం తీసుకెళ్ళాడు. శారదమ్మ బయట వేసివున్న బెంచిమీద అలసటగా కూర్చుండిపోయింది.

దీపను లేడీ డాక్టర్ లోపలికి తీసుకెళ్ళి టెస్ట్ చేసింది! చంద్రం అక్కడేవున్న మెడికల్ జర్నల్ తిరగేస్తూ కూర్చున్నాడు.

"మీ మిసెస్ కిప్పుడు ఫోర్త్ మన్త్!" లేడీ డాక్టర్ లోపలనుంచి వస్తూనే చంద్రంతో అన్న మాటలు.

చంద్రం మొట్టమొదట తెల్లబోయి చూసాడు. "దీప ఏంటి!" అనుకుంటూ కంగారుగా చూసాడు. అప్పుడే దీప విసుగ్గా మొహంపెట్టి బయటకు వెళ్ళిపోవటం కనిపించింది.

"మీ శ్రీమతి పేరు ... "

"ఆవిడపేరు దీప. కాని నా శ్రీమతి..."


"ఏం ఫరవాలేదు. షీ యిజ్ క్వయిట్ హెల్దీ. కాని లోపల బేబీకూడా హెల్దీగా వుండాలి కదా! అందుకని కొన్ని మందులు అవీ వ్రాసిస్తాను. వాడండి. ప్రతి మన్త్ ఒకసారి 'చకప్'కి తీసుకొస్తే చాలు."

'అమ్మయ్య' అనుకున్నాడు చంద్రం అంతటితో వదిలినందుకు. శారదమ్మ డాక్టర్ ఏం చెప్పిందో అన్నీ అడిగి తెలుసు కుంది.

ఆ రోజు దీప ఒక్కతే చంద్రంతో బయలు దేరింది! ఈ నెలరోజుల్లో దీపకి చంద్రం అంటే ఒక సదభిప్రాయం కలిగింది. చంద్రానికి కూడా దీపని చూడగానే పరాయి పిల్ల అని మొహం తిప్పుకొని వెళ్ళిపోక, అప్పుడప్పుడు వచ్చి ఆమె ఆరోగ్య విషయాలు కనుక్కుంటూ, విజయవాడ వెళ్ళి వచ్చే టప్పుడల్లా పళ్ళు, ఇంగ్లీష్ మాగ్జైన్స్ కొని దీపకు పంపిస్తున్నాడు.

దీపకి చంద్రంతో బయటకు రావటం అదే మొదటిసారి. శారదమ్మకి ఏదో పని వుండటం వలన ఆమె 'నేను రాలేను ఈసారి చంద్రం తీసుకెళతాడులే' అనేసింది.

"నేను ఇచ్చిన మందులేవి వాడినట్లు లేదు" అనేసింది లేడీ డాక్టర్ దీపని పరీక్ష చేసాక!



దారిలో ఆగి మందుల షాపులోకి వెళ్ళ బోతున్న చంద్రాన్ని వారించింది దీప.

"ఆ టానిక్స్ అవీ నేను వాడుతూనే వున్నాను. మళ్ళీ ఏమి కొనద్దు. వాడను — కొన్నా" దీప అంత స్థిరంగా చెబుతుంటే, ఏం చేయమన్నట్లు చూసాడు శారదమ్మ వంక.

"వుంటే వున్నాయిలే, వాటితో ఇవికూడా తీసుకో, ఎందుకైనా మంచిది ... నువ్వెళ్ళి తీసుకురా చంద్రం."

"ప్లీజ్ చంద్రంగారు ... ఏం కొనద్దు. నాకీ మందులంటే చికాకు."

శారదమ్మ మౌనం వహించింది!

* * *

చంద్రం చురుగ్గా దీప వంక చూసాడు.

దీప ఒకసారి నిర్లక్ష్యంగా ఒక్కనవ్వు నవ్వి "నా ఆరోగ్యం బాగానే వుంది. ఈ మందులు అవి త్రాగే అలవాటు నాకంతగా లేదు ..." అంది.

"మీరు చదువుకున్నవారు ... అలా మాట్లాడుతుంటే వింతగా వుంది. మీ పుట్టబోయే పాప, ఆరోగ్యంగా పుట్టవద్దా. నా మాట విని ఈసారైనా నేను ఇచ్చిన మందులు శ్రద్ధగా పుచ్చుకోండి. అలా తీసుకోనప్పుడు నెక్స్ట్‌టైమ్ మీరు రావటం కూడా అనవసరం అనుకుంటాను ..." డాక్టర్ గొంతులోని కాఠిన్యం విని దీప ఏం మాట్లాడలేదు.

ప్రేమ తీర్థం

దీప చరచర రూమ్ వదిలి బయటకు వెళ్ళిపోయింది.

"మీరు మీ మిసెస్ కేమి చెప్పరా ... లేక ఆవిడ మీ మాట కూడా వినరా" అసహనంగా చూస్తూ అంది లేడీ డాక్టర్.

"సారీ, డాక్టర్! నెక్స్ట్ మన్త్ ఆమె మీ మందులు వేసుకుంటుందిలెండి ..." చంద్రానికి ఏం అనాలో తెలియలేదు. దీప మొండితనం అర్థంకాలేదు. తన జీవితంలోని అనుభవం గుర్తుకు వచ్చింది. ఒక్కసారి మొహం అంతా చెమటలు పట్టాయి. నో... నో అలా కాకూడదు ... మనసులో గట్టిగా అనుకున్నాడు.

ఈసారి హాస్పటల్ నుండి సరాసరి మందుల షాపుకెళ్ళి మందులన్నీ దీప ప్రక్కనుండగానే కొన్నాడు.

దీప కోపంగా బిల్ లాక్కుంటూ "నేనే ఇస్తాను" అంది.

"ఫరవాలేదు ... శారదమ్మగారు నా కిచ్చారు లేండి" అంటూ మరింత సున్నితంగా లాక్కుని తానే డబ్బుని ఇచ్చేసాడు.

"మందులైతే కొన్నారు. కాని నేను వేసుకోను" ఖచ్చితంగా చెప్పింది దీప.

చంద్రానికి నవ్వు వచ్చింది!

"మీ కోపం ఎవరిమీద. ఆ లేడీ డాక్టర్ మీదా, నా మీదా, లేకపోతే పుట్టబోయే ఆ పాపమీద ..."

"మీమీదే ... మీరేగా ఈ గొడవంతా మొదలుపెట్టింది. డాక్టర్లు—చెకప్స్ అని."

"దారినిపోయే దానయ్యను, నా మీద కోపం వస్తే ఫరవాలేదు. ఇకనుంచి అయినా శ్రద్ధగ మందులు తీసుకోండి. మీ పాప ఆరోగ్యంగా పుట్టద్దా. మీ వాళ్ళు మీ పాపని చూసి మురిసిపోవాలి."

"స్టాప్, స్టాప్! మీరేదో ఊహించుకుంటూబోతున్నారు. పాప ఎలాపుట్టినా నా కొకటే ... నేనేమి తపించి తల్లినికాలేదు. నేను ఇండియాకి ఎలా వచ్చానో, అలాగే వెళతాను ..."

"అంటే ..." చంద్రం నివ్వెరపోతూ అడిగాడు.

"ఏముంది ... ఏ మంచి అనాథ ఆశ్రమమో చూసి ఇచ్చేస్తాను."

చంద్రం ముఖం అరుణిమ దాల్చింది.

ఏదో అనాలనుకున్నాడు, కాని అనలేక పోయాడు.

"సరే, పదండి. మీరు ఏవో బుక్స్ కావాలన్నారుగా, బుక్‌షాప్ ఇక్కడకు దగ్గరే."

దీప, చంద్రం ఇద్దరు ఎవరిక్కావలసిన పుస్తకాలు వాళ్ళు కొనుక్కొని బయట పడ్డారు. చంద్రం కొన్న వివేకానంద లెక్చర్స్, షెక్స్‌పియర్ డ్రామాస్ చూసి నుదురు చిట్లించి "మీరేం చదివారో ఎప్పుడు చెప్పలేదు? కొంపదీసి ఎమ్. ఏ. లిట్ కాదు కదా!" అంది దీప.

"అంత అదృష్టం కలుగలేదు. ఎమ్. టెక్ చదివాను" అన్నాడు ముభావంగా. అతని మనసు ఇంకా దీప అన్న మాటలు మీద ఆలోచిస్తోంది.

దీప ఆశ్చర్యంగా చూసింది.

4

వేసవికాలం వెళ్ళినా ఉక్క, చిరాకు తగ్గలేదు. రాత్రిపూట శారదమ్మతోపాటు, దీప ఆరుబయట పక్క వేసుకుంది. ఎదురింటి కొబ్బరిచెట్ల చాటునుంచి చంద్రుడు తొంగి తొంగి చూస్తున్నాడు. అప్పుడప్పుడు చల్లనిగాలి మృదువుగా వచ్చి పరామర్శించిపోతోంది! దీప అలా పడుకుని చూస్తూవుంది. ఆమె కెందుచేతనో నిద్ర రావటంలేదు. మనసులో తల్లి, తండ్రి, తమ్ముడు, స్నేహితులు మెదిలారు. తమ్ముడితో చిలిపి తగవులు, తల్లిచేత చివాట్లు, తండ్రి అమాయకమైన ఆపేక్ష అన్నీ గుర్తుకువచ్చి కళ్ళు చెమర్చాయి. ఆ పసితనం, ఆ అమాయకమైన రోజులు హఠాత్తుగా వెళ్ళిపోయాయి. ఈ కొన్ని రోజుల్లోనే, ఎంతో పెద్దదైనట్లనిపిస్తోంది. అతి కష్టంమీద నెలా పదిహేను రోజులు గడిచాయి! ఇంకా ఆరు నెలలైనా వుండాలి ఇక్కడే... అమ్మో! అనుకుంది మనసులో! ఎందుకిలా జరిగింది. ఒక్కసారి సాఫీగా ఉషారుగా సాగిపోతున్న తన జీవితాన్ని బలవంతంగా ఎవరో దారి మళ్ళించినట్లైంది. ఒక్కసారి జరిగిన చిన్న పొరపాటుకి ఇంత మార్పా! తన ఫ్రెండ్స్ ఈ విషయం విని ఇదేం కాదన్నట్లు మాట్లాడారు. ధైర్యం చెప్పారు. కాని జరిగింది ఏమిటి? ఇక్కడే వుంటే ఎలా వుండేదో... కాని అమ్మ ఒప్పుకో లేదు. అర్థంకాని చాలా విషయాల గురించి అమ్మ భయం. "అతనెవరో చెప్పు. అమెరికన్ అయినా పరవాలేదు. పెళ్ళి చేస్తాము" అంటూ అమ్మ బుజ్జగించింది. కాని తనకే ఇష్టంలేదు... అతన్ని పెళ్ళి చేసుకోవటమా— ఆ దుర్మార్గుడ్ని...ఇంత మోసం చేస్తాడా... దీప చేతులు గట్టిగా మూసుకొన్నాయి కోపంతో!

ఆ దురదృష్టపు ఘడియ లేకపోతే ఎంత బాగుండేది. తనకీ గొడవంతా వుండేదికాదు—

ఆ రోజు ఆఫీస్‌లో పని పూర్తిచేసుకొని వస్తుంటే పీటర్ కలిసాడు. అతను, తను ఒకే ఆఫీస్ అవటంవల్ల కాస్త పరిచయం. అప్పుడప్పుడు తనకు అతని కారులో లిఫ్టు కూడ ఇచ్చేవాడు! మనిషి పెద్దగా అందగాడు కాకపోయినా, చూడగానే మంచివాడనిపిస్తాడు. "నా రూమ్‌కి రావాలి... ఈ రోజు నా బర్త్‌డే" అంటూ ఆహ్వానించాడు పీటర్! కాదనలేదు తను. రూమ్‌కెళ్ళిన దగ్గరనుంచి ముళ్ళమీద కూర్చున్నట్లు కూర్చుంది. టేప్ రికార్డర్ ఆన్‌చేసి, అతను లోపలికెళ్ళి సాండ్ విచ్‌స్, టీ, కేక్స్ పట్టుకొచ్చాడు!

"బర్త్‌డేకి మరెవర్నీ పిలవలేదా..." అంది తను మరీ ముభావంగా వుంటే బాగుండదన్నట్లు.

"ఒంటరిగాడివి... అందర్నీ పిలిచి మానేజ్ చేయటం కష్టం" అన్నాడు. అతను ఒంటరిగాడిని అంటూ తన వంక చిలిపిగా చూడటం గ్రహించి తనకు భయం లాంటిది పట్టుకుంది. వెళ్ళిపోదాం అనుకుంటుండగా హఠాత్తుగా వర్షం మొదలైంది. గ్లాస్‌డోర్స్ నుంచి కుండపోతగా కురుస్తున్న వానని చూస్తూ కూర్చుంది. ఇంతలో తనకి మత్తుగా అన్పించింది. శరీరం తూలి పోతున్నట్లు ... అంత మత్తులోను తనని ఇంటిదగ్గర దింపమని అతన్ని బ్రతిమాలినట్లు గుర్తు ... కాని ఆ రాస్కెల్ ... దీప మనసు అశాంతిగా మూలిగింది. వాడి ప్రతిరూపాన్ని తను మందులిచ్చి జాగ్రత్తగా ఈ లోకంలోకి తీసుకురావాలా ... వద్దు ... వద్దు అసలు పిల్లలే వద్దు ... పుట్టినా మరు నిముషంలో గొంతు పిసికి చంపేస్తాను. జీవితాంతం ఆ సంఘటన గుర్తుకు తెచ్చే ఆ పాప తన కక్కర్లేదు. "ఇలాంటి కన్యలకు పుట్టిన పిల్లలు ఏ దేశంలో అయినా ఒకే స్థానం..." కలవరంగా ఇటు అటు దొర్లుతున్న దీపకు సున్నితంగా గాలిలో తేలివస్తున్న ఫ్లూట్ వాయిద్యం విన్పించింది, పక్కింటి నుంచి. చంద్రం ఫ్లూట్ వాయిస్తాడని శారదమ్మ చెప్పింది దీపకు, అంతకు ముందు. కాని దీప స్వయంగా విన్నది లేదు.

"ఎంత హాయిగా వాయిస్తున్నాడో!" అనుకుంటూ ఒక్కసారి లేచి ప్రహరీగోడ వైపు నడిచింది! ప్రహరీ ఎత్తుగా లేనందు వల్ల అవతల చంద్రం వాళ్ళిల్లు స్పష్టంగా కనిపిస్తోంది. చంద్రం మంచంమీద కూర్చుని ఫ్లూట్ వాయించుకుంటున్నాడు. నిశ్శబ్దంగ వున్న ప్రకృతిని మరింత మత్తులోకి ముంచుతున్నాడేమో అన్నంత మృదువుగా వాయిస్తున్నాడు. దూరాన కనిపిస్తున్న చెరువులో చందమామ స్నానాలు చేస్తూ అతని వెన్నెల కాంతినంత చెరువులో కడుక్కుంటున్నట్లుంది. ఏదో గుర్తుతెలియని పక్షి వుండి వుండి అరుస్తోంది. దీప వింటూ అలాగే గోడమీద తల వాల్చి నుంచుంది.

హఠాత్తుగా దీపని చూసిన చంద్రం ఫ్లూట్ నోటిముందునుంచి తీసేసి, "ఆదేమిటి, ఇంత రాత్రివేళ నిద్రపోకుండా! ఎవరైనా చూస్తే బాగుండదు... వెళ్ళి పడుకో" అన్నాడు చిన్నగా.

"ఆ విషయం నిన్నడిగితే."

"నాకు నిద్ర రావటంలేదు."

"నాకు అంతే అనుకోకూడదూ!"

"నీకేమున్నాయి చికాకులు దీపా!... నిద్ర రాకపోవటానికి."

"నీకున్నాయా?"

చంద్రం మౌనం.

"సరేలే, నీ దయవల్ల నిద్ర వచ్చేలా వుంది. గుడ్‌నైట్."

(ఇంకా వుంది)

శిశిర జీవితాలు

వఠికూరి శ్రీలలిత



"నీకు గుడ్డి వాళ్ళంటే ఎందుకంత జాలి, ఆపేక్ష శైలా?" కుతూహలంగా ప్రశ్నించారు ఆయన. ఎదురుచూడని ప్రశ్న. అయినా నా దగ్గర సమాధానం ఉంది. కాని నిజం చెబితే భరించగల హృదయం ఆయన దగ్గర ఉందా లేదా అని!

"ముష్టి వాళ్ళంటేనే ఒక విధమయిన విసుగు, అసహ్యత కనపరిచే నువ్వు, గుడ్డివాళ్ళ విషయంలో దానికి పూర్తి వ్యతిరేకం. రైలు బయలుదేరినప్పటి నుండి ఆగిన ప్రతిస్టేషన్‌లోను, ఎవరి కోసమో వరికించే నీ కళ్ళు, గుడ్డివాడు కనపడితే జాలితో తడిసి, ఎవరో ఆప్తబంధువుని చూసినట్టు ఫీలవుతున్నావు. తన చుట్టూ ఉన్న అందార్నీ చూడలేని ఆ కబోది కళ్ళకు, వాళ్ళని చూసి ఆర్ద్రతను, దయను పొంగించే నీ హృదయానికి ఏదో సంబంధం ఉంది కదూ?" నా వైపు పరికించి చూస్తూ ప్రశ్నించారు.

గుండె ఝల్లుమంది నన్నూ, నా భావాల్నీ పుస్తకం చదివినట్టు చదివేశారు ఆయన. నేను చేసే ప్రతి చర్య అంత కొట్టొచ్చినట్టు నా హృదయాన్ని బహిర్గతం చేస్తాయా? నా కథ ఆయన గుండెల్లో ఎలాంటి ఉన్మత్తాన్ని లేవదీస్తుందో! క్షమా గుణానికి అతీతమైంది మగవారి హృదయాగ్ని? మాసిపోయిన సంఘటనలు నన్ను విడిపోవేం? ఏం చెయ్యాలో తెలియక నిస్సహాయంగా, బేలగా చూసాను ఆయన వైపు.

మెల్లగా నా చెయ్యి తన చేతుల్లోకి తీసుకుని, "ఫర్వాలేదు, సమాధానం ఎలాంటిదైనా భరిస్తాను. కానీ, ఏదో దాస్తున్నట్టుగా ఉన్న నీ మౌనాన్ని మాత్రం భరించలేను శైలా! ఏదో మగవాడి తృప్తికోసం ఎంతో తేలిగ్గా అబద్ధాలాడేసే ఆడదాన్ని నేను హేట్ చేస్తాను. సో, ఒక్క మాటలో చెప్పాలంటే కమ్ ఔట్ విత్ ద ట్రూత్!" అంటున్నారు.

ఎలా చెప్పను? మొదలంటూ సరిగ్గా లేకుండా అంతం అయిపోయిన కథని ఏ భాషలో చెప్పాలి? ఒక హృదయాన్ని చితాభస్మంలా మార్చిన కథను అసలెలా చెప్పాలి? గుండెలు బద్దలయ్యేలా ఏడ్వాలనిపించింది.

"ఒక్క క్షణం ..." మెల్లగా నా చెయ్యి విడిపించుకుని టాయిలెట్‌లోకి వెళ్ళాను. ఎదురుగా అద్దంలో నా ప్రతిబింబం నన్ను వెక్కిరిస్తున్నట్టు కనపడుతోంది.

"ఏం? ఆనాడు ప్రేమ! ప్రేమ! అంటూ విర్రవీగిన నువ్వు ఈనాడు దాని పేరెత్తటానికే జంకుతావేం? నీ మనిషి ఒకడు గుడ్డివాడయ్యాడని చెప్పటానికి నువ్వు పడేంత బాధ పడక్కర లేదు. ఎంతటి మొండిగుండె నీకు లేకపోతే నీ గతాన్ని తేలిగ్గా పక్కకి నెట్టేసి, మళ్ళీ వసంతంలోకి అడుగుపెట్టావు? ప్రేమనేది కేవలం ఉచ్చారణకు తేలిగ్గా ఉన్న పదం కదూ? అందుకే దాన్ని ఆనాడు అన్నిసార్లు ఉపయోగించి, అరిగిపోయిన పదం అని ఈనాడు వదిలేశావు. ప్రేమంటే నీకంత తేలిక విషయం కాబట్టే నీ జీవితాన్ని పుష్పింపచేయకుండా, విలువనా శ్యం చేసింది. నీకది తగిన శాస్తే!" పకపకా నవ్వుతోంది.

"కాదు! కాదు! నీ అంచనా తప్పు. ప్రేమలో దైవత్వాన్ని, ప్రేమించినవాడిలో ఆ దేముణ్ణే చూసాను. కానీ, మనిషి జీవితాన్ని విచిత్రమైన మలుపులు తిప్పి, ఆ మనిషిని తప్పు దోవలు పట్టించి, తను మాత్రం పట్టనట్టు కూర్చోవటం ఆ దేముడికి పరిపాటి. అందుకే మనిషిగా, అతి సామాన్యమైన మనిషిగా, ఆ లీలలు అర్థం చేసుకోలేని నేను, ప్రేమించినవాడిపై

ఆత్మావలోకనం

లోకాన్ని, అవలోకనం చేస్తే
నా కర్థమయింది, ఏమంటే ?
నాకేమాత్రం, తెలియదని,
నాకు తెలిసింది, అల్పమని,
నేను తెలుసుకోవల్సింది, అనల్పమని !

జ్ఞానం — అజ్ఞానం
కేవలం, అక్షరంతో
అంతులేని భేదం !

సుజ్ఞానం — విజ్ఞానం
ఈషణ్మాత్రం
నాకు లేదని ఖేదం !

అల్పుడనని ఆమోదం !
ఇసుమంత తెలిసినా
నాకెంతో మోదం !

అంతులేని, అంతుబట్టని,
ఈ జ్ఞాన, విజ్ఞాన జగతిలో
జిజ్ఞాసతో విద్యార్థినైన,
నేను, అణువులోని ఓ కణాన్ని మాత్రం.

— బ్రా రా పాండురంగశాస్త్రి

కక్షతో ఒకరికి భార్యనై, భార్యనైనందుకు తల్లిని కాలేకున్న నేను మోడువారిన గుండెతో మనుగడ సాగించే సగటు మనిషిని. నాలో జీవం పోసుకుంటున్న చిరుదీపం వెలుగుముందు, నా కథను ఆయనకు చెప్పే ధైర్యం వెలవెలాపోతోంది. అందుకే వంచకినని నువ్వు తూలనాడినా, జీవితాన్ని ఎదురు ఈదలేని పిరికిదాన్ని. అందుకే...'' ఇలా అనుకుని మెల్లగా బయటకు వచ్చాను

పుస్తకం చేతిలో పట్టుకుని ఎటో చూస్తున్న ఆయన్ని చూస్తే మంచితనం, గాంభీర్యం మూర్తీభవించిన ఈయనను మోసగించగలనా అనిపించింది. అయినా సరే నాకున్న ఈ ఒక్క ఆలంబనను కోల్పోలేను. అయినా ప్రపంచం అంటే ఏమిటి ? మోసం అనే పునాదులమీద

శిశిర జీవితాలు

అబద్ధాలనే ఇటుకలతో, వంచన అనే పూత పూసిన నాలుగు గోడలు. అందులో బ్రతకగలుగుతున్న నేను, ఈ ఒక్క చిన్న అబద్ధానికి వెనుకాడనవసరం లేదు.

మెల్లగా వెళ్ళి ఆయన కళ్ళు మూసాను. అదిరిపడిన ఆయనను చూసి గలగలా నవ్వుతూ ఎదురుగా కూర్చుని ''ఏంటండీ, ఏదో భావకవిలాగా పోజు మీరూనూ ! మీ వాడి కలంతో జనాన్ని హత్య చేద్దామనుకుంటున్నారా ఏమిటి ?' అంటున్నానే కానీ హృదయం ఘోషిస్తోంది. ఎంత నటన ? ఎంత దగా ? అని. కానీ నేనేం చెయ్యను. పరిస్థితులు నేను సృష్టించుకున్నవి కావు, దేముడు నామీద కత్తి కట్టి సృష్టించినవి. వాటికి తల ఒగ్గుతున్నాను. నాకోసం మాత్రం కాదు, నాలో ఊపిరిపోసుకుని, నా కళ్ళలో మెదిలే నా పాపడికోసం!

ఆయన కూడా నా మాటలు విన్నట్టులేరు. ఇద్దరం ఎంత చేరువలో ఉన్నామో, మా హృదయాలు అంత దూరంలో ఉన్నాయి. అనుమానం అనే బీజం ఆయనలో ఇప్పుడే పడింది. అది వట వృక్షం అంత పెరగకముందే పెరికిపారేయాలనుకుని ''నేను స్కూల్లో ఉన్నప్పుడు 'బ్లైండ్‌వెబ్' అన్న పుస్తకం చదివాను. అందులో గుడ్డి జీవితాల శోభని, వారు అనుభవించే మానసిక వ్యధని చాలా బాగా చిత్రించాడు రచయిత. దాని ప్రభావం నామీద ఉండగానే, నా ఫ్రెండ్ లాబ్‌లో తన నిర్లక్ష్యంవల్ల కళ్ళు పోగొట్టుకుంది. ఆ సంఘటనే నా హృదయంలో ముద్రవేసుకుంది. ఎంత వద్దనుకున్నా, ఏమిటో, గుడ్డివాళ్ళను చూస్తే ఆ క్షణాన ఏదో జాలి, ఏదో బాధ! అవునూ... చల్లగాలేస్తోంది. మీరు తలకి మఫ్లర్ కట్టుకోండి, తెచ్చిస్తాను'' అంటూ లేచాను.

అరిచేతులంతా చెమట, ఒళ్ళంతా అదోక రకమయిన వణుకు. పెదవులు తడి ఆరిపోయాయి. అబద్ధం ఆడటం అంత కష్టమైన పనా ? అయినా అతకలేని ఆ అబద్ధంతో ఎన్నాళ్ళని ఈయన్ని నమ్మించడం ? ఏమయినాసరే, నా ఒడిలో పసిపాప బోసినవ్వులు చూసుకునేవరకైనా క్షణ క్షణం ఆత్మవంచన చేసుకుంటూ, ఆయనకు

[37వ పేజీ చూడండి]



సినిమా

—జి. వి. జి.

పసిడి మొగ్గలులో కసాయి గుండె

విశ్వనాథం (చారుహాసన్) తలవంచుకుని ఉన్నాడు. భూషణం (సత్యనారాయణ) గంభీరంగా "ఈ గ్రామ పంచాయతీ నా చేతిలో ఉంది. అందరూ నేను చెప్పింది వేదంగా నమ్ముతారు. మీరూ, మీ అమ్మాయీ నాకు ద్రోహం చేశారనీ, మీ అమ్మాయికి ఆ హెల్త్ ఆఫీసర్‌తో సంబంధం ఉందనీ, పంచాయతీలో నేను చాలా సులభంగా నమ్మించగలను ... మీ కూతుర్ని ఇంట్లోంచి గెంటేసి, ఇంకో పిల్లను పెళ్ళి చేసుకోగలను. అది గౌరవంగా ఉంటుందా మీకు? మాట్లాడరేం?" అన్నాడు.

విశ్వనాథం మెల్లగా తల ఎత్తాడు. "నేను మనుషులతో మాత్రమే మాట్లాడగలను."

"అవును; నేను మనిషిని కాను; పశువునే. ఆ రోగిష్టి దానితో బాధలు పడీపడీ పశువునైపోయాను. ఇక నుంచైనా మనిషిగా బ్రతకాలనుకుంటున్నాను. నేను చెప్పినట్టు చెయ్యకపోతే, మీ కూతురు అన్నీ పోగొట్టుకుని, పుట్టెడు బాధతో — తట్టెడు అవమానంతో మీ సుమ్మం తొక్కుతుంది."

అంతా చాటునుంచి వింటున్న రాధ (మధుమాలిని) కృతనిశ్చయంతో తండ్రి విశ్వనాథం దగ్గరకొచ్చింది. "నాన్నా, ఇదంతా నా కోసమే బావ చేస్తుంటే — నేనొప్పుకుంటా, నాన్నా! బావను పెళ్ళి చేసుకుంటాను. నా గురించి అక్క అవమానం పాలవటం భరించలేను," అంది.

విశ్వనాథం నివ్వెరపోయాడు. క్రమక్రమంగా తేరుకొని, "అన్నం తిన్నావామ్మా? ఇవ్వాళ మనం అన్నం వండుకున్న పండుగరోజు కదమ్మా? వెళ్ళు. వడ్డించు. నేనూ వచ్చేస్తాను. వెళ్ళమ్మా!" అంటూ కూతుర్ని పంపించేశాక భూషణంవంక క్రోధంతో చూశాడు. "భూషణంగారూ, రాబందులు రాజ్యం చేస్తున్నా — ఈ ఊళ్ళో ఇంకా కొందరు మనుషులు బ్రతికే ఉన్నారని నా నమ్మకం. పంచాయతీలోనే కలుద్దాం. మీరు వెళ్ళొచ్చు," అంటూ లేచాడు.

భూషణం బుసలు కొడుతూ నిష్క్రమించాడు.

దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో కేశన జయరామ్ నిర్మించిన రవిరాజ్ పిక్చర్స్ "పసిడి మొగ్గలు"లో చంద్రమోహన్, రంగనాథ్, అల్లు రామలింగయ్య, సాక్షి రంగరావు, బాలకృష్ణ, శ్రీనివాస్, సూర్యకాంతం, నిర్మల, జయశ్రీ, విజయలక్ష్మి, కొత్తతారలు అశ్విని, అరుణ్‌కుమార్, మున్న, మూర్తి పాత్రధారులు. జంధ్యాల, ఇళయరాజా, పి. నారాయణరెడ్డి, కొసరాజు, వేటూరి, కె. ఎల్. ధర్, విజయన్ తెరవెనుక కృషి చేశారు. సెప్టెంబర్ విడుదల.

'కొత్త జీవితాలు'లో సుహాసిని



ఎన్. టి. ఆర్, ఎ. ఎన్. ఆర్. నటించే చిత్రం

ఎన్.టి.ఆర్. సరసన శ్రీదేవి, ఎ.ఎన్.ఆర్. సరసన రతి, ఇంకా సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ప్రభృతులు ఈశ్వరి ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రంలో నటిస్తారు. సత్యానంద్, చక్రవర్తి, వేటూరి, కె. ఎస్. ప్రకాష్, రవి తెరవెనుక కృషి చేస్తారు. "అక్టోబర్ 1 నుంచి హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభమవుతుంది," అన్నారు ఎ. ఎన్. ఆర్. నటించే చిత్రానికి తొలిసారిగా దర్శకత్వం నెరపే కె. రాఘవేంద్రరావు.

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో మరో చిత్రం

దేవీ ఫిలిమ్స్ ప్రొడక్షన్స్‌వారి చిత్రంలో ఎన్.టి.ఆర్., రతి నాయకా నాయికలు. సత్యానంద్, మహదేవన్, కె. ఎస్. ప్రకాష్, కోటగిరి వెంకటేశ్వరరావు వగైరా సాంకేతికవర్గం. "అక్టోబర్ 20న షూటింగ్ మొదలెడుతున్నాం. డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది," అన్నారు నిర్మాత కె. దేవీవరప్రసాద్.

అగ్ని పూలు

"రికార్డింగ్‌తోపాటు షూటింగ్‌ను కూడా ఆగస్టు 31న మొదలెడుతున్నాం," అన్నారు నిర్మాత డి. రామానాయుడు. సురేష్ ప్రొడక్షన్స్ "అగ్ని పూలు"లో కృష్ణంరాజు, మురళీమోహన్, చిరంజీవి, సత్యనారాయణ, జయసుధ, జయప్రద, జయంతి, సుభాషిణి, సుమలత, రమాప్రభ నటవర్గం. జంధ్యాల, మహదేవన్, ఆత్రేయ, వెంకట్, ఎస్. కృష్ణారావు, మార్తాండ్ సాంకేతిక సహకారంతో కె. బాపయ్య దర్శకుడు. "మా సురేష్ మహల్‌లో డబ్బింగ్ విభాగాన్ని కూడా ఆగస్టు 21న నెలకొల్పాం," అన్నారు డి. రామానాయుడు.

సంధ్యలో ప్రార్థన

ఉన్నట్టుండి సంధ్య (సుజాత) వచ్చేసరికి డాక్టర్ కృష్ణ (శ్రీధర్) చకితుడయ్యాడు. "నిన్న మీరు చెప్పిన విషయం మీద తీవ్రంగా ఆలోచించాను," అంది సంధ్య.

"వెరీ గుడ్! మా ఇంటికి ఎప్పుడు రావాలని నిర్ణయించుకున్నావ్ ?" అడిగాడు కృష్ణ.

"రాకూడదని నిర్ణయించుకున్నానండి. పిల్లల బాధ్యత నేనే తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చాను."

"అదేమిటి, సంధ్యా! నీ తమ్ముడు, చెల్లెళ్ళు నా వాళ్ళు కారా ?"

"మీరు వాళ్ళనెంతో అభిమానంగా చూసుకున్నా — ఆ పిల్లలతో సహా నేనా ఇంట్లో అడుగుపెడితే, కోడలిగా ఆ ఇంటికి — భార్యగా మీకు చెయ్యవలసిన న్యాయం చెయ్యలేనండి. అలాకాక — మీ సేవకే అంకితమైతే, ఆ ముక్కుపచ్చలారని బిడ్డలకి అన్యాయం చేసినదాన్నవుతాను. వైవాహిక జీవితంలో ముందు ముందు కలతలు, స్పర్థలు రావచ్చు."

"అతి చిన్న విషయాన్ని భూతద్దంలోంచి చూసి భయపడుతున్నావ్ సంధ్యా, నువ్వు."

"దయచేసి ఇంకో స్త్రీకి మీతో జీవితాన్ని పంచుకునే భాగ్యాన్ని కల్పించండి. ఇది నా ప్రార్థన. అభ్యర్థన."

"నేనంతటి ఆత్మనిగ్రహంలేని బలహీనుడిలా కనిపిస్తున్నానా, సంధ్యా! నా గుండె గుడిగా చేసుకుని ఆరాధిస్తున్న వ్యక్తిని — అంత త్వరగా మర్చిపోయేంతటి అల్పుడిలా కనిపిస్తున్నానా? నిధికి ఎదురీదుతూ ఓదేవత తపస్సు ప్రారంభిస్తే, ఆదేవత కరుణకోసం ఈ భక్తుడు తపస్సు ప్రారంభిస్తాడు, సంధ్యా! ఆ మధురమైన విరహాన్ని అనుభవిస్తూ నీ కోసం ఎన్నాళ్ళయినా — ఎన్నేళ్ళయినా ఇలా ఉండిపోతాను. నన్ను నమ్ము. సంధ్యా!"

కృష్ణ కళ్ళల్లోకి దిగ్భ్రమతో చూస్తూండిపోయింది సంధ్య.

'తపస్య' హిందీ చిత్రం ఆధారంగా ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో కంచర్ల పూర్ణచంద్రరావు నిర్మించే శ్రీ సావరిన్ ఫిలిమ్స్ "సంధ్య" చిత్రం ఎ. ఆర్. ఎస్. శర్మ సమర్పణ.

శుభోదయంలో గీతాధ్యయనం

గీతపఠనం చేస్తున్నట్లు పుస్తకం వంక చూస్తూన్న చంద్రం (చంద్రమోహన్), గీత (సులక్షణ) రావడం గమనించి, ఆ పుస్తకాన్ని మూశాడు. "రండి. ఈ గీతను మూశాను. ఈ గీతను మూశాను," అన్నాడు.

"మీరూ భగవద్గీత చదువుతారా ?" గీత చకితురాలైంది.

"అవునండీ. ప్రతీ హిందువు ప్రతి రోజూ గీతాధ్యయనం చేయాలని నా ఉద్దేశం... గీతంటే నాకు ప్రాణం. ఐ లవ్ గీతా !" అన్నాడు చంద్రం ద్వంద్వార్థం ధ్వనించేటట్లు.

"అలాగా ? నాకూ గీతంటే చాలా ఇష్టం. చూశారా మన అభిరుచులు ఎలా కలుస్తున్నాయో ! నాన్నగారు కూడా రోజూ భగవద్గీత చదువుతారు," అంది గీత.

"అలాగా ! అయితే, మన అభిరుచులే కాకుండా మీ నాన్నగారి అభిరుచులు కూడా మనతో కలుస్తున్నాయన్న మాట ! ఈ లెక్కన మీ నాన్నగారు నన్ను బాగా లైక్ చేస్తారండీ," అన్నాడు చంద్రం — తన ఊహలకు ప్రాణం పోసుకుంటూ, తానాశించిన ఫలితం చేతికి అందినట్లే మురిసిపోతూ.

కె. విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సి. హెచ్. నరసింహారావు నిర్మించే శ్రీ రామా ఆర్ట్ పిక్చర్స్ "శుభోదయం"లో సాక్షి రంగారావు, చారుహాసన్, మనోరమ, భానుప్రకాష్, అన్నపూర్ణ, కృష్ణప్రియ, విజయరాం, దాసు, రాంబాబు, పొట్టిప్రసాద్ తక్కిన నటవర్గం.

శివశక్తి

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వెలిపిన "శివశక్తి" చిత్రంలో సుజాత, జయచిత్ర, లత, వెన్నిరాడై నిర్మల, బేబీ సుమలి, నాగేష్ ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ చందర్ మాటలు, మహదేవన్ సంగీతం, కోమలబాబు పర్యవేక్షణలో కట్టా అంజిబాబు సమర్పించే ఈ నారాయణ ఆర్ట్ మూవీస్ వారి చిత్రానికి సి. ఎల్. మనోహరి నిర్మాత.





'శుభోదయం'లో సులక్షణ, మనోరమ

'సర్దార్ పాపారాయుడు'లో ఎన్.టి.ఆర్.

బంగారు లక్ష్మిలో
ప్రాణానికి ప్రాణమైన ప్రాణి

రాజా (చంద్రమోహన్)కు, లక్ష్మి (జయసుధ)కు పెళ్ళయ్యాక పట్నానికి వచ్చారు. రాజాకు ఒక గర్ల్‌ఫ్రెండ్ ఉంది. పేరు ఉష (సంగీత). రాజా తన ఇంట్లో అడుగు పెడుతూ, లక్ష్మికి ఉషను పరిచయం చేశాడు. "లక్ష్మీ! ఈ అమ్మాయి ఉష. నాతోపాటు ప్రోగ్రామ్స్ ఇస్తూంటుంది. అంతకుమించి నాకు మంచి స్నేహితురాలు."

తను ఆశపడ్డ సొత్తు మరొకరికి దక్కిందనే ఈర్ష్యలో ఉష "అందం, ఆస్తి ఉన్న భర్తను సంపాదించుకోగలిగావ్. తెలివైనదానివే!" అంది హారతి ఇస్తూ వెటకారంగా.

ఇంట్లో పనివాళ్ళందర్నీ పరిచయం చేశాక "లక్ష్మీ, ఈ ఇంట్లో నా ప్రాణానికి ప్రాణమైన ప్రాణి మరొకటుంది... రోజీ!" అన్నాడు రాజా. లక్ష్మి వింతగా చూసింది. "కంగారుపడకు. ఆడపిల్ల కాదు; కుక్కపిల్ల..." అని చెప్పి రాజా "రోజీ!" అని పిలవగానే ఓ సీమకుక్క తోకాడించుకుంటూ వచ్చింది.

"ఈ కుక్కకు ఓ నేస్తముంది. దాని పేరు రాము," అన్నారు దేవర్ ఫిలిమ్స్ "బంగారు లక్ష్మి" చిత్ర నిర్మాణ వ్యవహారాలు చూస్తున్న చిత్తూరు ఆనందనాయుడు — "ఈ రోజీని తుపాకితో కొందరు దుండగులు గాయపరిస్తే, దీన్ని హాస్పిటల్‌కు తీసుకెళ్ళడమే కాకుండా — దీన్ని బ్రతికించడానికి తన రక్తాన్ని ఇస్తుంది రాము. వీటితోపాటు పవిత్ర అనే కోతి, గుర్రం, ఏనుగు, పొట్టేలు 'సిక్స్ అనిమల్ ఆర్మీ'గా ఏర్పడి, దుండగులమీదికి దండెత్తి, నాయికా నాయకులను దుండగుల బారినుంచి రక్షించి, వారిని ఒకటిగా చేస్తాయి," అన్నారాయన.

మోహన్‌బాబు, లక్ష్మీకాంత్, ప్రసాద్‌బాబు, అల్లు రామలింగయ్య, నిర్మల తక్కిన ముఖ్య పాత్రధారులు. జంధ్యాల, చక్రవర్తి, ఆత్రేయ, రామ్మూర్తి, బాలు ప్రభృతి సాంకేతికవర్గంతో ఆర్. త్యాగరాజన్ దర్శకత్వంలో పి. దండాయుధపాణి నిర్మాత. నిర్మాణత: గుత్తా రాధాకృష్ణ.





'గోపాలరావుగారి అమ్మాయి'లో
చంద్రమోహన్, జయసుధ

సి ని మా

గందరగోళంలో గల్లంతులు

గోదావరిమీద లాంచి జోరుగా పోతోంది. ఆ లాంచి యజమానురాలు రంగమ్మ (రమాప్రభ) అందరిదగ్గరా చార్జీలు వసూలుచేశాక ఓ ముసలాయన దగ్గరకొచ్చి, "తాతా, డబ్బులియ్యి," అంది.

"ఓసోస్! నీ కళ్ళకి నేను తాతలాగ కనిపిస్తున్నానేటి?" అన్నాడా తాతయ్య.

"ఎంత రోసమొచ్చింది! కళ్ళద్దాలు తీసి బయటేత్తే తెలుత్తాది కుర్రోడో – ఎదుసోడో!" అంటూ ఓ షావుకారు దగ్గిరికెళ్ళి, "సావుకారూ! పైన లగ్గేజి కెవడిత్తాడు నీ తాత?" అంది.

"రోజా వచ్చేవోడికి లగేజేటి?" అంటూ ఆ తాత జారి నటిస్తూ, "అది సరేగాని, నీ రంగం మొగుడు కబుర్లు తెలుత్తున్నాయా? ఎప్పుడొత్తాడంట?" అన్నాడు.

రంగమ్మ నిట్టూర్చింది. "వత్తాడొత్తాడు."

"ఏం రావడమో ఏం పాడో... ఇది పదేళ్ళ గుంటగా ఉన్నప్పుడు దీని మొగుడు దీని మెళ్ళో తాళి గట్టి, రంగూనెళ్ళిపోయాడు. ఇది ఆడికోసమే ముడుపు గట్టుకుని కూర్చుంది పాపం, దీని కుర్రతనమంతా గోదారిపాలైపోయింది," అని షావుకారు అనేసరికి రంగమ్మకు కోపం ఆగింది కాదు. "నీ కుర్రతనం మాత్రం గోదారిపాలు కాలేదేటి? ఇంతకీ, మీ ఆవిడ ఆచూకీ ఏమన్నా తెలిసిందా?" అని రంగమ్మ అనగా లాంచిలోని మిగతావాళ్ళంతా గొల్లున నవ్వారు. కంగుతిన్న షావుకారు తల వాల్చేశాడు.

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఎం. కె. మావుళ్ళయ్య నిర్మించే శ్రీ లక్ష్మీనరసింహా ఇంటర్నేషనల్‌వారి "గందరగోళం" చిత్రంలో మోహన్, రాజ్‌కుమార్, అల్లు రామలింగయ్య, చలం, గుమ్మడి, కె. వి. చలం, శ్రీశైలజ, అత్తిలి లక్ష్మి, పుష్పకుమారి, కొత్త నటి శిల్ప పాత్రధారులు. నిర్వహణ : బాబూరావు, వీరాస్వామి.

భారతీరాజా దర్శకత్వంలో ఏడిద నాగేశ్వరరావు చిత్రం

"పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ బానర్‌లో నవంబర్ నుండి ఒక సంగీత ప్రధాన చిత్రాన్ని భారతీరాజా దర్శకత్వంలో మొదలెడ్తాను," అన్నారు ఏడిద నాగేశ్వరరావు. ఈయన "సిరిసిరి మువ్వ, తాయారమ్మ – బంగారయ్య, శంకరాభరణం" చిత్ర నిర్మాతలలో ఒకరు.



'గూటిలోని రామచిలక'లో
నూతన్ ప్రసాద్

శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించు

అన్నపూర్ణా స్టూడియోస్

పిల్ల జమీందార్

ఈస్ట్మన్ కలర్

నిర్మాతలు: వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని

దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు



అన్నపూర్ణ ఫిలింస్

JAGAPATHI Nandi



పార్వతీ పరమేశ్వరులు

సత్యనారాయణ, జానకి టైటిల్ రోల్స్ ధరించే పల్లవి ఆర్ట్స్ "పార్వతీ పరమేశ్వరులు"లో చంద్రమోహన్, చిరంజీవి, ప్రభ, స్వప్న తక్కిన ముఖ్యభూమికలు నిర్వహిస్తున్నారు. ఎస్. భావనారాయణ కథకు గొల్లపూడి మాటలు రాశారు. సత్యం సంగీత దర్శకుడు. కుదరవల్లి నాగేశ్వరరావు శిల్ప దర్శకుడు. కోటారెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఛాయాగ్రాహకుడు ఎస్. వెంకటరత్నం నిర్మాత.

పెద్ద మనుషులు

బాలాజీ ఆర్ట్స్ వారి "రాహువు – కేతువు" చిత్రం పేరును "పెద్ద మనుషులు"గా మార్చినట్లు రచయిత, దర్శకుడు పేరాల సుబ్రహ్మణ్యం చెప్పారు. జ్యోతి, హలం, ధనలక్ష్మి, రావు గోపాలరావు, మాతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య, నరసింహరాజా నటించారు. పింజల బాలాజీ నిర్మాత.

'రామాయణంలో పిడకలవేట'లో
మురళీమోహన్, దీప

దాసరి పర్యవేక్షణలో కోనై చెషియన్ చందమామ

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పర్యవేక్షణలో రేలంగి నరసింహారావు దర్శకత్వం వహించే "చందమామ" చిత్రంలో జయప్రద మురళీమోహన్, మోహన్‌బాబు ప్రధాన తారాగణం. సత్యం వేటూరి, కోటేశ్వరరావు, భాస్కరరాజా, బి. కృష్ణ, డి. కోటేశ్వరరావు ప్రభృత సాంకేతికవర్గంతో కోనై చెషియన్ నిర్మాత.

నూతన చలన చిత్ర పంపిణీ సంస్థ

డైరెక్టర్ దాసరి నారాయణరావు, హీరో కృష్ణ కలిసి నెలకొల్పిన 'శాయికృష్ణ ఫిలిమ్స్' కేశవరావు (శ్రీ తారకరామా – నైజాం అధినేత) ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ సంస్థ పంపిణీ చేసే తొలి చిత్రం "బండోడు—గుండమ్మ".



సినిమా

'స్వప్న' లో
రాజా, స్వప్న

'ఊరికి మొనగాడు'లో కృష్ణ, జయప్రద



ఇటీవల మద్రాసులో కుమారి ఆదిలక్ష్మి నృత్యప్రదర్శన జరిగింది. ఈ చిత్రంలో ఆమెను ప్రశంసిస్తున్న నిర్మాత నాత్తికంప రామస్వామి, నటుడు ముత్తురామన్, నటి కుమారి ఉన్నారు.






చట్టబద్ధమైన హెచ్చరిక
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

1 రూపాయికి 10*

*గరిష్ట ధర స్థానిక పన్నులను అనుసరించి

CASVS-238-234 TI

మెయిన్ డీలరు : శ్రీ సత్యనారాయణ & కంపెని, విజయవాడ.



'పండంటి జీవితం'

కలియుగ రాముడు

"సింహబలుడు" అనంతరం డాక్టర్ డి. వి. ఎస్. రాజు సమర్పించే తిరుపతి ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో ఎన్.టి.ఆర్., రతి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, సుధాకర్, సారథి, కవిత, ఎస్. వరలక్ష్మి, జయమాలిని పాల్గొంటారు. చరణదాస్ షోక్ కథకు ఆత్రేయ స్క్రీన్‌ప్లే, మాటలు రాశారు. మహదేవన్ సంగీత దర్శకుడు. దాట్ల శ్రీరంగరాజు నిర్మాత. "ఆగస్టు 21న పాటలు రికార్డింగ్, సెప్టెంబర్ 12న షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు డైరెక్టర్ కె. బాపయ్య. జనవరి విడుదల.

రోజులు మారాలి

"ఆగస్టు 21 నుండి 30వరకు, సెప్టెంబర్ 20 నుండి 30 వరకు జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత వాశిరాజు ప్రకాశం. ఈయన జయశ్రీ చిత్ర పతాకంలో నిర్మించే "రోజులు మారాలి" చిత్రానికి దేవదాస్ కనకాల దర్శకుడు. చంద్రమోహన్, ప్రభ, నూతన్‌ప్రసాద్ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. బొర్లిముంత శివరామకృష్ణ, ఎస్. రాజేశ్వరరావు, భాస్కరరావు, రవి, కె. ఎం. నాయుడు ప్రభృత సాంకేతికవర్గంతో ఎన్. ఎస్. మూర్తి సమర్పిస్తారీ చిత్రాన్ని.

ఎ. ఎన్. ఆర్.-దాసరి చిత్రాలు

ఎ. ఎన్. ఆర్. పుట్టినరోజున—సెప్టెంబర్ 20న మొదలయ్యే అన్నపూర్ణ స్టూడియోస్ వారి చిత్రానికి "ప్రేమాభిషేకం" అని పేరెట్టినట్లు దర్శక రచయిత దాసరి నారాయణరావు చెప్పారు. ఎ. ఎన్. ఆర్., మురళీమోహన్, మోహన్‌బాబు, శ్రీదేవి, లక్ష్మి, కవిత ఆదిగాగల వారుంటారు. సెల్వరాజ్ ఛాయాగ్రాహకుడు. వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని నిర్మించే ఈ చిత్రాన్ని శ్రీమతి అన్నపూర్ణ నాగేశ్వరరావు సమర్పిస్తారు.

సురేష్ వారి "ప్రేమ మందిరం" ఫిబ్రవరిలో సెట్స్‌కు వెళ్లి, ఏప్రిల్‌కు పూర్తవుతుందని నిర్మాత డి. రామానాయుడు తెలిపారు.


లక్ష్మి ఫిలిమ్స్ కంబైన్స్ "శ్రీవారి ముచ్చట్లు" చిత్రానికి ఆగస్టు 10 నుంచి 20 వరకు కాశ్మీర్‌లో షూటింగ్ జరిగింది. దాసరి రాసిన నాలుగుపాటలను ఎ. ఎన్. ఆర్., జయసుధ, జయప్రదలమీద గుల్‌మార్గ్, సోనామార్గ్, డాల్ సరస్సు, సింధునది జలప్రవాహం తీరాలలో చిత్రీకరించినట్లు ఈ చిత్రాన్ని సమర్పించే నంగునూరు శ్రీనివాసరావు తెలియజేశారు. యన్. ఆర్. అనూరాధాదేవి నిర్మాత.

తరంగిణి

ఈ మారు కె. రామకృష్ణ అనే మరో డైరెక్టర్‌ని పరిచయం చేస్తున్నారు ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత కె. రాఘవ. పై చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆ కొత్త దర్శకుడే రాశారు. చక్రపాణి, కొత్తనటుడు విజయ్‌బాబు, గెస్ట్‌గా సత్యనారాయణ పాల్గొంటారు. ఒక సంగీత పిపాసి పాత్రలో ప్రముఖ నేపథ్యగాయకుడు పి.బి. శ్రీనివాస్ ఈ చిత్రంలో నటించడం మరో విశేషం. పరుచూరి, కె. వి. రామువులు, పి. నారాయణరెడ్డి, విలియమ్స్, బాలు, రమణమూర్తి తెరవెనుక కృషి చేస్తారు. "అక్టోబర్ 15న ప్రారంభం," అన్నారు నిర్మాత రాఘవ. ★



'నయ్యా' లో జరీనా, లీలామిశ్రా



భూమ్మీది ప్రాణికోటి ఏనాటిది?

లోగడ భూమ్మీది ప్రాణికోటి ఆరంభానికి కట్టిన అంచనాలు తారుమారయ్యేలా వున్నాయి— ఇటీవల వాయివ్య ఆస్ట్రేలియాలోని మారుమూల గల, ఎండుబీడు భూములలో దొరికిన అత్యల్ప జీవకణ అవశేషాలనుబట్టి చూస్తే భూమ్మీది ప్రాణికోటి, యింతవరకు అనుకుంటున్న దానికన్నా కనీసం కోటి యిరవై లక్షల ఏండ్లకు పూర్వమే పుట్టి వుంటుందనుకోవాల్సి వుంటుంది. అసలు మన భూమి వయస్సే నాలుగువందల ఏభై కోట్ల సంవత్సరాలని అంచనా వేశారు... కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం శాస్త్ర పరిశోధకులు, ఆస్ట్రేలియన్ శాస్త్రవేత్తలు కలిసి కొనసాగిస్తున్న అన్వేషణలో బయటపడ్డ యీ అతి ప్రాచీన జీవావశేషాలు, ఒక "పాత పురాణి" బండ అంచుమీద పొరను 'పరమసున్నితమైన సూక్ష్మదర్శిని' ద్వారా రెండు వేల ఒక వంద రెట్లు పెద్దదాన్ని చేసి చూడగా గోచరమైనాయి. ప్రక్కనున్న గీతల బొమ్మ చూస్తే అందులో బాణం గుర్తులున్నవి — అలనాటి "బాక్టీరియా" అది సజీవంగా వున్నప్పుడు "యిట్లా వుండేవన్న" వూహతో గీసిన బొమ్మలు కనపడతాయి—

శిశిర జీవితాలు

[28 వ పేజీ తరువాయి]

నా జీవితవుటద్దం ఒకవైపు మాత్రమే చూపిస్తూ ఉంటాను. ఒక రకమైన మొండి నిశ్చయాని కొచ్చాను నేను.

ఆయన తల వెనక్కి ఆనించి, కళ్ళు మూసుకుని కూర్చున్నారు. తలకి మఫ్లర్ చుట్టాను. కళ్లు తెరుస్తారేమోనని కాసేపు చూసాను. ఉహూ ... లేదు. ఎంత వడలిపోయినట్టున్నారు. అలసట, వ్యధ ఆయన మొహంలో ద్యోక్తం అవుతున్నాయి. "సీ వల్లనే!" ఎవరో అరచినట్టయ్యింది. నాలోని అహం ఒక్కసారి తలెత్తింది. "ఏం, నేనేం చేసానని? మనసున్న మనిషికి మనసిచ్చాను. ప్రేమించగల, ప్రేమనందించగల హృదయం ఉన్నందుకు సిగ్గుపడవలసినది ఏముంది? అయినా అంత సిగ్గుపడవలసిన పాపపంకిలమైన గత జీవితం మాత్రం కాదు నాది" బెర్తుమీద పడుకుని కళ్లు మూసుకున్న నాకు, పరిగెడుతున్న రైలంత వేగంగానూ, నా మనసు గతం వైపు పరుగుతీసింది.

*   *   *

విశ్రాంతిగా గడిపే క్షణాలొచ్చేస్తున్నాయని సూర్యుడు బంగారు కాంతులీనుతున్నాడు. మా చుట్టూ ఉన్న ప్రతి ఇసుక రేణువు ఆ అందాన్ని ప్రతిబింబిస్తోంది. అదే మాట అన్నాను కార్తీక్‌తో!

"ఊ ... బంగారు కలలు కనే వయసులో ఉన్న వాళ్ళకి అలాగే కనపడుతుంది. అదే ఆ బఠాణీలు అమ్ముకునే కుర్రాణ్ణి చూడు, వాడికి ప్రతి ఇసుక రేణువులో తను భారంగా గడపబోయే రోజు కనపడుతుంది. ఆకలితో విలవిలలాడేటప్పుడు చూస్తే ఒక్కొక్క అన్నం మెతుకులాగా కనపడుతుంది. పుష్టిగా ఉన్న పుత్తడి బొమ్మ విషయం అంటావా ..." చిలిపిగా చూస్తూ ఏదో చెప్తున్నాడు.

ఉహూ ... అవేవీ వినిపించటం లేదు నాకు. ఆ కళ్ల వెలుగు ఏ బంగారానికి ఉంది? ఆ వెలుగులో తడిసి కాంతిపుంజం లాగా వెలిగిపోయే నేను అదృష్టానికి మారు పేరునని గర్వంగా అనుకొన్నాను.

"అలాగే కాసేపు నిద్రపోతూ ఉండు. నేను అలా, అలా తిరిగొస్తాను" లేచి నిలబడి అంటున్నాడు, అటుగా వెళ్తున్న రెండు జడల్ని చూస్తూ.

ఉక్రోషం ఒక్కసారి పొడుచుకొచ్చింది నాకు. చెయ్యి పట్టుకుని ఒక్కలాగు లాగాను. ప్రక్కనే చతికిలపడుతూ దీనంగా మొహం పెట్టాడు. ఎంత ముద్దొస్తున్నాడు! అయినా సరే వదలకూడదు అనుకున్నా.

"అనాడు నేను దక్క ఏ సుందరాంగిని నీ దృష్టిపథంలోనికి రానివ్వనని బాసచేసి ఈనాడు దానిని ఉల్లంఘించనున్నావా వంచకా! నా కోపాగ్నిని కాస్త రుచి చూడు ..."

"శరణు తల్లీ! శరణు" చేతులు జోడిస్తూ భక్తి శ్రద్ధలతో అన్నాడు.

"ఏయ్ కార్తీక్! నేను నీకు అమ్మనా?" చెవి మెలిపెడుతూ అన్నాను.

"నాకు కాదులేవోయ్! ఫ్యూచర్‌లో జూనియర్ కార్తీక్‌కి మమ్మీవా కావా? పోని కాదంటే తలవియ్యి, పంజరంలోంచి బయటపడ్డ పక్షిలాగ ఎగురుతాను హాయిగా" మాటైతే అంటున్నాడు కానీ తల నా ఒళ్ళోపెట్టి తన్మయత్వంగా కళ్ళు మూసుకున్నాడు.

ఆ స్పర్శ చాలు నా గుండె తీవ్రంగా స్పందించేందుకు. మెల్లగా అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి "రాజా ..." అన్నాను గుసగుసగా.

"వాడెవడు?" గబుక్కున లేచి కూర్చుని అన్నాడు, కోపంగా చూస్తూ. బిత్తరపోయిన నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అది చూసి గట్టిగా తల వెనక్కి వాల్చి నవ్వాడు. ఇంకా తెరలు తెరలుగా నవ్వుతున్న కార్తీక్‌ని చూస్తే అప్పుడర్థం అయ్యింది తమాషాకి అన్నాడని.

నవ్వుతో ఎగిరెగిరి పడుతున్న అతని గుండెమీద సున్నితంగా గుద్దుతూ, "ఎప్పుడూ నన్నేడిపించటమేనా, ఐ హేట్ యూ!" అన్నాను.

"నా పిచ్చి శైలా! అన్నిటికీ నెత్తిమీద కుండతో ప్రయోగాలేనా? నువ్వేగా నా రాజావి. అంత తెలియని బదుద్దాయివా అని నన్ను దబాయించక. ఇలా అయితే ఈ ప్రపంచంలో ఎలా బ్రతకగలవు నువ్వు. అయినా ప్రతి క్షణం నిన్ను అంటిపెట్టుకునుండే ఈ రాజా ఉంటే నీకేం భయం కదూ?" ప్రేమగా నన్ను తన కౌగిలిలో పొదువుకుంటూ అన్నాడు.

— అలాంటి వెచ్చని అనుభూతులతో ఎన్నో సాయంత్రాలు గడిపాము. నేను ఆనందపుటంచుల మీద పయనించిన రోజులవి. క్షణ క్షణం అమృతాస్వాదనలో మైమరచిన రోజులవి. అంతెందుకు ఇప్పుడు గుండెలవిసిపోయేలా కన్నీరు కార్చే కళ్ళకి అప్పుడు తడి అంటే ఏమిటోకూడా తెలియదు. పొత్తిళ్ళలో పసిపాపకి కష్టం అంటే ఎంత తెలుసో నాకూ అప్పుడంతే!

ఒకరోజు కార్తీక్ వస్తూ ఐస్‌క్రీమ్ కోన్ తెచ్చాడు. ఏదో విశేషమే ఉండి ఉంటుందనుకుంటూ, అదే అడిగాను, ఐస్‌క్రీమ్ తింటూ.

"ఇంతవరకూ రాధాకృష్ణులం. ఇప్పుడు సీతారాములం అవ్వాలి" అన్నాడు.

"అంటే..." అర్థం కాలేదు నాకు.

"అంటే..." తన ఐస్‌క్రీమ్ తినేసి నాలిక లాక్కుంటూ చెప్తున్నాడు, "మనకి ఎడబాటు!" నా కాళ్ళు ముందుకి పడలేదు. ఆగిపోయి "ఏమిటి కార్తీక్ నువ్వనేది?" నా కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి అప్పుడే!

''ఏంలేదోయ్! నాకున్న పురుష లక్షణాలకి ఇంకొకటి జత కలిసింది. నేను ఎల్లుండినుండి నిరుద్యోగిని కాబోతున్నాను. కాకపోతే వచ్చిన చిక్కేమిటంటే ప్రస్తుతం దేవిగారి సన్నిధిలో కొలువు వొదిలిపెట్టి, అయ్యవారు హైదరాబాద్ ప్రయాణం కట్టాలి!'' అన్నాడు.

ఇంక నేను కన్నీరు ఆపుకునే ప్రయత్నం చేయలేదు. ''ఎంత శుభవార్త చెప్పావు కార్తీక్! చాలా, చాలా సంతోషం. నేను ఇంక ఏ సాయంత్రమూ బీచ్ ఒడ్డుకి రావలసిన పని లేదు, ఒకరి కోసం నిరీక్షించవలసిన పనిలేదు'' గబగబా నడిచిన నన్ను ఒక్క ఉదుటున వచ్చి పట్టుకుని,

''శైలా, నాకు మాత్రం సిన్నాదిలి దూరం పోవాలని ఉబలాటంగా ఉందనుకున్నావా? నువ్వు, నన్ను ఎంత ప్రేమిస్తున్నావో నిన్ను నేను అంతే ప్రేమిస్తున్నాను. నువ్వు నా పరిధివి శైలా! నిన్ను దాటి నా ఊహలుగానీ, కలలుగానీ ముందుకు పోలేవే, అలాంటిది నిన్ను వదిలి ఉండాలను కుంటున్నానంటే దానికి కారణం నువ్వర్థం చేసుకోలేవా? చెప్పు?'' అన్నాడు.

ఏం చెప్పను? తనతోపాటు నా ఊపిరిని కూడా తీసికెళ్తున్నాడని చెప్పనా? తను లేకపోతే నేను నడిచే శవాన్నని చెప్పనా? అసలెందుకు రావాలి ఇలాంటి రోజు. నా కార్తీక్‌ని వదలి ఉండాల్సొస్తుందన్న ఊహే తట్టుని నా మనసుకి ఇది ఎంతటి ఘాతమో ఎలా చెప్పను? ఎలా నడిచానో, ఎలా కూర్చున్నానో నాకే తెలియదు.

''ఎంత ఎంత ఎడమైతే అంత తీపికలయిక'' అని ఎవరో కవి అన్నట్టు గుర్తు. ఆయన ఏ ముహూర్తంలో అన్నాడోగానీ అది మన విషయంలో ఖచ్చితంగా నిజమవుతుంది. నీకు మరీ చేరువయ్యే ప్రయత్నంలోనే ఈ టెంపరరీ ఎడబాటు. అన్నట్టు నీకు చేరువంటే ఏమిటో తెలియదు కదూ?...'' అంటూ నన్ను గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు. ''ఇది శాశ్వతం కావాలంటే శాశ్వతమైన బంధం ముడిపడాలి. అది ముడిపడాలంటే ఈ కాస్త ఎడబాటుని మనం ఓదార్చుకోవాలి. మనసుతో చూస్తే మండు టెండలోనూ చంద్రుని కళలు చూడవచ్చు. అలాగే మనం దూరదూరంగా ఉన్నా మన ప్రేమని మన మనసులలోనే పండించు కోవచ్చు. నిన్ను యుగయుగాలకు మరచిపోనని చెప్పను కానీ, అది ఈ జీవితకాలంలో మాత్రం జరగదు...'' ఏదో గుసగుసగా చెప్తూనే ఉన్నాడు. అతని గుండెమీద తల ఆనించి ఉన్న నాకు, ఉద్వేగంతో కొట్టుకుంటున్న అతని గుండె చప్పుడు తప్ప ఏమీ వినిపించటంలేదు

''కార్తీక్! ప్లీజ్ కార్తీక్, ఏదో ఊరెళ్ళి ఉద్యోగం చెయ్యవలసిన అవసరంలేదు. ఐ విల్ వెయిట్ ఫర్ యూ! ఈ ఊర్లోనే ఉద్యోగం వచ్చేంత వరకూ ఎన్ని వసంతాలు వచ్చి వెళ్ళి పోయినా సరే ఈ గుండెకోత కన్నా, ఆ నిరీక్షణ లోనే ఎంతో హాయి ఉంది వెళ్ళకు కార్తీక్!'' అతన్ని చుట్టే ఉన్న నా చేతుల్ని బిగిస్తూ విలవిల్లాడి పోయాను.

శిశిర జీవితాలు

కార్తీక్ ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా నా మనసు కుదుటపడలేదు. చివరకు వారానికి ఏడు ఉత్తరాలన్నా రాస్తానన్న అతని మాటను గుండెల్లో పదిల పరుచుకుంటూ, అదే మా చివరి కలయిక కాకూడదని దేవుణ్ణి మనసారా కోరుకున్నాను. కాని దేముడు నా మొర వినలేదు.

* * *

అన్నమాట ప్రకారం కాకుండా, వారానికి ఎనిమిది ఉత్తరాలన్నా రాస్తున్న కార్తీక్ ఎన్నటికీ నా వాడే అన్న ఊహలోనే అతకి ఉనికిని చవి చూస్తోంది మనసు ఎదురుగా నిలబడి నాతో మాట్లాడుతున్నాడా అనిపించే అతని ఉత్తరాన్ని ఎన్నిసార్లు చదివినా, అతన్నే నింపుకున్న నా కళ్ళకి గానీ, అతనికే అర్పించిన నా హృదయానికి గానీ అలసటనే అనిపించేది కాదు. 'కార్తీక్' అన్న అతని పేరు ఉచ్ఛరణకే నా పెదవుల్ని ఆ దేముడు సృష్టించాడేమో అనిపించేది. ఏ కోణం నుండి చూసినా అతని మీదున్న ప్రేమని తప్ప మరేది పొంగించలేకపోయేది నా జీవితం.

అలాంటి నా జీవితంలో ఎన్నో ఆటలు ఆడి, ఎన్నో మలుపులు తిప్పి నాలో ఉన్న నిజమైన వ్యక్తిని, ఇప్పటి మనసులేని మనిషిగా, కేవలం మరబొమ్మగా మార్చాడు ఆ భగవంతుడు. ఇలా జరుగుతుందని ఊహామాత్రంగా అనిపించినా ఆనాడు కార్తీక్‌ని ప్రాణం పోయినా వెళ్ళనిచ్చేదాన్ని కాదు.

తన ప్రేమనంతా అక్షరాల రూపంతో, తన హృదయాన్నే కాగితాల్లో నింపుతూ, కార్తీక్ రాసే ఉత్తరాలు హఠాత్తుగా రావటం మానేశాయి. జీవితంలో ఏర్పడే అగాధాల్ని ఇంకా చవిచూడని మనసు కీడుని శంకించలేదు. కృష్ణుని మురళి మూగబోవటం, చంద్రుని వెన్నెలలు నిప్పులు కురిపించటం, నా కార్తీక్ నన్ను మరచిపోవటం కలలో కూడా జరగని విషయాలుగా చిత్రించు కున్నాను. ఒకవేళ నన్ను మరచిపోయాడేమో అన్న ఆలోచన మాత్రం నన్ను కత్తిలా కోసేది. ఆ బాధ నంతా నింపి, ఈసారన్నా జవాబు రాకపోదు అన్న ఆశతో నేను రాసిన ఉత్తరాలకి అతన్నుండి బదులే లేదు.

ప్రేమ, పగ అక్కాచెల్లెళ్ళలాంటివి. అందుకే ప్రేమ పండించిన నా గుండె, పగకి కక్షకి కూడా జన్మనిచ్చింది. కార్తీక్‌తో రెండేళ్ళ సహవాసంలో నేనతనిమీద పెంచుకున్న మమతానురాగాలు కూడా అంతకంతకూ పెరిగిపోతున్న అనుమానపు ఛాయలలో కొట్టుకుపోయాయి.

వేసవిలో కురిసిన ప్రతి వర్షపు చినుకు భూమిలోపల దాక్కున్న వేడిసెగలను బయటకు లాగుతుంది. అలాగే, అతని ప్రతి ప్రేమపలుకు తలుచుకున్నకొద్దీ రగులుతున్న నా కోపానికి ఆజ్యంపోసింది. ఎంత వంచన? గుండెలకు హత్తుకోవటమేగాని గుండెల్లో దాచుకోలేనివాణ్ణి నేను నా మనసులో దేవతామూర్తిలా ప్రతిష్ఠించి గుడ్డిగా ఆరాధించింది? మోసంలో నలిగిపోయిన తరువాతగానీ మగవాడి అంతర్యాన్ని గుర్తించలేని ఆడదానిగా పుట్టానని, అలా పుట్టించిన ఆ దేముణ్ణి ఝేలగా ఎన్ని శపించానో నాకే తెలియదు. గుండె మడతలలో దాచుకున్న నా గతంలోకి చూస్తున్న నాకు, నేను ఆఖరి ప్రయత్నంగా అతనికి రాసిన ఉత్తరం, గుండె ప్రతి నరంలో నుండి పొంగిన ఆ అక్షర పంక్తులు ఈ నాటికీ నా కళ్ళలో మెదులుతున్నాయి.

''ఇన్నాళ్ళు నా గుండెల్లో ఉండి, ఈనాడు దాన్ని చీల్చుకుని బయటకు వెళ్ళిపోయిన నిన్ను సంబోధించటానికి మనిద్దరి మధ్యన సరి అయిన పదంలేదు. నిన్ను మనసు లోతుల్లో నుండి పిలిచే నాకు, ఈనాడు ఆ మనసనే పదార్థంలేదు. ఆ స్థానంలో కరుడు కట్టిన కన్నీళ్ళు, సమాధి చేసుకున్న జ్ఞాపకాలు మాత్రమే ఉన్నాయి. నిన్ను ఎంతగానో ఆరాధించిన నేను, ఇప్పుడు నీ ఊసెత్త టానికే భయపడుతున్నాను. ఎందుకో తెలుసా, ఎంతటి మోడువారిన వృక్షమైన ఆమని రాకతో చిగురిస్తుంది. నాలో కూడా నీ ఊహలు, నిన్ను గురించి నేను కన్న కలలు, బీటలువారిన నా గుండెల్లో మళ్ళీ ప్రేమ మొలకల్ని నాటుతాయేమో అని. నీకెంతటి విలువ నాపాదించానో చూసావా కార్తీక్! నేను నిన్ను సంజాయిషీ అడగటంలేదు. కానీ నన్ను నిర్లక్ష్యం చెయ్యటంలోనే ఆనందాన్ని చవి చూసే నీ మనసు ఒకప్పుడు నాకే ఇచ్చానని చెప్పావు. అదే మాట ఈనాడు ఇంకొకరికి వల్లె వేస్తున్నావని నా అంచనా. నా ఈ అంచనా ఎన్నటికీ తప్పుకాదని ప్రగాఢంగా విశ్వసిస్తూ, నన్ను కోరి వివాహమాడాలనుకుంటున్న ప్రొఫెసర్ శ్రీరామ్‌ని మనస్ఫూర్తిగా నా జీవితంలోకి ఆహ్వానిస్తున్నాను. పంధోమ్మిది వసంతాలు నాకు సమకూర్చిన అందాల్ని నీకే అర్పించుకోవాలను కున్నాను. కానీ అది జరగనందుకు చాలా సంతోష పడుతున్నాను. కసాయివాణ్ణి నమ్మిన మేకపిల్ల తనవంతు వచ్చేవరకూ బాగానే ఉంటుంది. కానీ పులితో స్నేహం చేద్దామనుకున్న రోజు ఏమవు తుంది? సమాధానం నీ ఒక్కడికే బాగా తెలుసు. అయినా ఇంత ఉత్తరం రాసే ఓపిక నాకు, చదవగల తీరిక నీకు ఇప్పుడు లేవు. మనిద్దరి బాటలు వేరు, అందుకే గమ్యాలు కూడా వేరే. దీనితోపాటు నా శుభలేఖని జతపరుస్తున్నాను. నా ఆహ్వానం నీ ఆశీర్వచనానికి విలువనిచ్చి కాదు, నువ్వు జారవిడిచిన నీ స్థానాన్ని మరే పురుషుడు భర్తీ చెయ్యలేడన్న నీ ధీమాని సవాల్‌చేస్తూ—

శలవ్!

నీకు ఏమీకాని

శైలజ.''

ఆ ఉత్తరాన్ని రాయటానికి కన్నీళ్ళు ఇగిరిపోయిన నా కళ్ళకి ఎన్ని కన్నీళ్ళు కావలసి వచ్చాయో, కుంచించుకుపోయిన నా గుండెకి ఎంత



నా సౌందర్యం అంటే ఆయనకు ఎంతో ప్రీతి!
ఆ విషయం ఆయన చెప్పనవసరం లేదు — ఆయన కళ్ళ
లోకి చూస్తేనే చాలు! అలా కలిగే ఆనందానికి హద్దులేదు.
ఆ ఆనందం వలన ఇంటి పనులలో నాకు — కష్టమే కలగదు.
నిజం చెప్పాలంటే నాకు వివాహమయి పది
సంవత్సరాలు పూర్తయిందంటే నమ్మలేరు గదా...కాదా?
ఆ రహస్యం — ఆయనకు, నా సౌందర్యానికి సహాయం
చేస్తోన్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌కి మాత్రమే తెలును.
POND'S
VANISHING CREAM
Pond's
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
మీరు కూడా సౌందర్యంతో శోభించండి.

PIL 1840 R

శిశిర జీవితాలు

నిబ్బరం కావల్సివచ్చిందో ఈ క్షణానికి నాకు గుర్తొంది. ఉత్తరం అందుకోగానే కార్తీక్ రెక్కలు కట్టుకు వాల్తాడన్న నా ఆశ, ఆశగానే మిగిలిపోయింది. నేను పెళ్ళికూతురుగా ఇంకొకరి జీవితంలోకి అడుగుపెట్టవలసిన ఘడియ ఏ ఆటంకమూ లేకుండా గడిచిపోయింది. ఆ ఘడియే నాలో నాటుకుపోయిన ప్రేమలతని కూకటివేళ్ళతో సహా పెకిలించేసింది. ఆనాడు కార్తీక్‌ని దేముడుగా నమ్మకుని ప్రేమించాను. ఈనాడు నాకు పసుపుతాడు కట్టిన మనిషిని భర్తగా స్వీకరించి పూజిస్తాను అన్న నిస్సంకోచమైన భావనలోనే సంసార జీవితంలోని మొదటి ఆరు నెలలూ గడచిపోయాయి. ఆ తరువాతే నన్ను కలిచివేసిన రోజు వచ్చింది. మనిషి అంచనాలకూ, ఊహలకు, అసలు వాస్తవానికి మధ్య ఉన్న దూరాన్ని నాకు తరచి చూపించిన ఆ రోజు ఈనాటి నా మనోస్థితికి పునాది.

*　　　*　　　*

నాలో నిక్షిప్తమై ఉన్న అహంతో, చాలా సహజమైన కుతూహలంతో ఏడాది క్రితం నా ప్రియుడుగా పరిచయం ఉన్న వ్యక్తిని, ఈనాటి నా క్రొత్త జీవితంలో కేవలం ఒక పాతవ్యక్తిగా మాత్రమే గుర్తున్న వ్యక్తిని కలసి ఏదో త్రిల్‌ని పొందాలన్న ఆశతోనే, పెళ్ళికని హైదరాబాద్ వెళ్ళిన నేను, నా ప్రేమలేఖల్ని ఎన్నిటినో అందుకున్న అతని ఎడ్రస్‌ని వెతుక్కుంటూ వెళ్ళాను. ఈ హఠాత్సంఘటన అతని నయవంచనకు మళ్ళీ ఎటువంటి అవకాశాన్ని కల్పిస్తుందో అనుకుంటూ, అలాంటి దానికి దేనికి తలవంచని ధైర్యంతో అతని రూమ్‌లోకి అడుగుపెట్టాను. నాకెంతో చిరపరిచయమైన అతని ఉనికి అక్కడ అణువణువులోనూ ఉంది. 'ఎలాంటి పరిస్థితులలో అతని ఇంటిలోకి అడుగుపెట్టాలనుకున్నాను. ఏ పర్థితిలో అర్థంకాని అగమ్యగోచరమైన స్థితిలో అడుగుపెట్టాను' అనుకుంటూ నిలబడ్డాను చుట్టూ పరికిస్తూ.

"ప్లీజ్ అలా కూర్చోండి!" అన్న మగ గొంతుక విని అటు తిరిగాను. అతను సన్నగా, పొడుగ్గా ఉన్నాడు. కళ్ళు నన్ను చాలా నిశితంగా పరికిస్తున్నాయి. తటపటాయిస్తున్న నన్ను,

"ఫర్వాలేదు, అలా కూర్చోండి శైలజగారు!" అన్నాడు. ఉలిక్కిపడ్డాను నేను. ఎంతో సుపరిచితుడులా ఉన్న అతని ప్రవర్తన నన్ను అయోమయంలో పడేసింది.

"మా ఊరెప్పుడొచ్చారు?" కూజాలోంచి నీళ్ళు గ్లాసులోకి వంపుతూ ప్రశ్నించాడు. నా సమాధానం వినాల్సిన అవసరం లేనట్టు అతను ప్రశ్నల పరంపర కురిపిస్తూనే ఉన్నాడు.

"శ్రీరామ్‌గారు కులాసానా?" అన్న అతని ప్రశ్నకి అదిరిపడ్డాను. అతనందించిన గ్లాసెడు నీళ్ళు గబగబా తాగేశాను. నా గురించిన ప్రతి విషయం క్షుణ్ణంగా తెలుసుకున్న ఇతను కార్తీక్ అంతరంగానికి ఎంత చేరువో అర్థమయ్యింది నాకు. 'అయినా ప్రేమించిన స్త్రీని మోసగించావని అంత బాహాటంగా ఈ వ్యక్తికి చెప్పటానికి కార్తీక్‌కి అసలు సిగ్గులేదు' ఎంతో ఏహ్యతగా అనుకున్నాను.

"మీ కార్తీక్‌ని చూద్దామని వచ్చారా?" ఎంతో వ్యంగ్యంగా ప్రశ్నించాడు. చివుక్కున తలెత్తి చూశాను. ప్రశ్నలో నిండిన వ్యంగ్యం, వెక్కిరింత మొహంలో కూడా కనపడుతున్నాయి. ప్రేమలో తిరస్కరింపబడిన నేను 'అహాన్ని' నాలో జీర్ణింపచేసుకున్నాను. అందుకే,

"నాకు తెలియని మనుషుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం నాకు అలవాటులేదు!" కటువుగా అన్నాను.

"ఓహో! నన్ను నేను పరిచయం చేసుకోవాలి గదూ? అయితే వినండి ప్రేమ మనసులో గంతులువేస్తూ, కళ్ళలో ప్రేయసి కలలే సాక్షాత్కరిస్తూ, పరమపదసోపానంలో పైమెట్టు నెక్కించే నిచ్చెనల్ని తప్ప, అగాధాలకు త్రోసివేసే పాము నోట్లో పడని పావువంటి ఒకనాటి కార్తీక్ జీవితానికి మీరు ఎలా అవసరమయ్యారో, ఈనాటి అతని ఒంటరి జీవితాన్ని, మనుగడ కోసం మరో మనిషిమీద ఆధారపడవలసిన అతని దుస్థితిని, తన చుట్టూ ఉన్న వెలుగుని తమలో మాత్రం వెలిగించుకోలేని అతని కబోది కళ్ళను, విధి అనబడే ఇనుపహస్తాలలో నలిగిపోకుండా అతని గుండెని, ఈ అరచేతుల్లో పెట్టుకుని కాపాడుకుంటున్న నేను అతనికి, అతని జీవితానికి అసరాను! ఇప్పుడు చెప్తారా సమాధానం?"

ఉండేలు దెబ్బతిన్న పావురాయిలాగా గిలగిల్లాడిపోయింది మనసు. మొద్దుబారిపోయింది మెదడు. చూస్తున్నదేమిటో అర్థం చేసుకునే శక్తి కళ్ళకు గానీ, వింటున్నదేమిటో అర్థం చేసుకునే శక్తి నాకూ లేకుండాపోయింది. "నీ కఠినత్వం ఎంత చేదుగా ఉంటుందో చూపేందుకేనా నన్ను ఇంకా మిగిల్చే ఉంచావు భగవంతుడా? నన్ను ఎడారిలో వదిలేశాడని కార్తీక్‌ని శపించాను, కానీ అతని జీవితాన్ని ఎడారి చెయ్యమని నిన్ను వరం అడిగానా? ఆరనిమంటలాంటి నా జీవితంలో చల్లని మంచుని కురిపించాల్సిన నువ్వు, చితిమంటల్ని పేరుస్తావా? ఇన్నాళ్ళూ నాకు జరిగిన కష్టానికే ఏడ్చాను, ఇకనుండి విధి దోపిడిలో సర్వం కోల్పోయిన కార్తీక్ కోసం కూడా ఏడుస్తాను, క్షణక్షణం ఏడుస్తాను..." కన్నీటిధారలు నా గుండెల్ని తడిపేశాయి.

"ఇలా జరుగుతుందని, జరిగిందని తెలియని నాకు అతనిమీద ద్వేషం పెరగటం సహజం. అయినా నా జీవితాన్ని తెరలోంచి మాత్రమే చూస్తున్నాను. ఇన్ని ఆకస్మిక సంఘటనలలో నన్ను నేనే మరచిపోతున్నాను. నేనంటే ఎవరో తెలుసుకునే లోపలే నేనంటూ అసలు మిగలను. అయిపోయింది. అంతా అయిపోయింది. రాగద్వేషాలలో వికీర్ణం పొందిన జీవితానికి ఇదే అంతం..." కుమిలిపోయింది మనసు, కన్నీరు కారుస్తోంది హృదయం. చేతుల్లో మొహాన్ని దాచుకుని బావురుమన్నాను.

"శైలజగారు!" ఎంతో మార్దవంగా, ఆర్ద్రంగా పిలిచాడతను. మీది ఎంత మన్నిత హృదయమో కార్తీక్ మీ గురించి చెప్పిన దాన్ని బట్టి ఊహించగలను. అయినా పరిస్థితులకు మనమందరమూ బానిసలమే! అందుకే అంత కఠినంగా మాట్లాడాను. క్షమించండి!" మనస్ఫూర్తిగా అన్నాడు. మౌనంగా ఉండిపోయాను.

జీవం, జవంలేని నా మనసులోని భాషని అర్థం చేసుకుంటూ అతని వాక్ప్రవాహం సాగిపోతోంది. కాంతి కిరణాల్ని ప్రసరించే కార్తీక్ కళ్ళు ఏ కారణం వల్ల చీకటి వలయాలుగా మారిపోయాయో అతను వివరిస్తుంటే, ఒకనాడు ఆ కళ్ళలో నా ప్రతిబింబాన్ని చూసుకుంటూ మురిసిపోయిన నేను, జీవన లాస్యంలో చీలికలుగా చీలిన మనసుతో కుమిలిపోయాను.

విధి ప్రజ్వలింప చేసే కాష్ఠంలో బ్రతికుంటే దహన సంస్కారాలు పొందే జీవితాల వెనక ఉండే కథలను ఒక మనిషి మరో మనిషికి ఎప్పుడూ చెప్తూనే ఉండాలి. అందుకే కార్తీక్ పనిచేసే కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో అతను ఎలా చిక్కుకుపోయింది అన్న విషయాన్ని మరో మనిషి నోటి వెంబడి విన్నాను. కార్తీక్‌ని ఎంతో ఇష్టపడే ఈయన మీద ఏదో గౌరవభావం కలిగింది.

"ద్వేషంతో నా మనసు చిందించిన అగ్నిజ్వాలలు ప్రేమ చెక్కిన అపూర్వ దృశ్యాలకు మసి పూసేశాయి. ఇప్పుడు కార్తీక్‌ని నా గుండెల్లో దాచుకుందామన్నా ఆ అర్హతలేని దాన్ని! ఏ త్యాగమూర్తి విషబిందువుల్ని చిందించే గుండెలో ఉండలేదు. అందుకే నా గుండెని ఖాళీ చేసేశాడు కార్తీక్! అతనెలాంటి పరిస్థితిలో అలా చేశాడో కనుక్కోవాలన్నది కూడా తెలియని అజ్ఞానం నాది. పోనీ అతడన్నా నన్ను పరాయిదానిలాగా చూడక, తన మనిషి ననుకుంటే ఈనాడు నాకే బాధా ఉండేది కాదు. చూడలేని అతని కళ్ళకు చూపు నివ్వలేకపోయినా, కలిసి గడుపుదామనుకున్న జీవితాన్ని కలిసే గడిపేవాళ్ళం. నేనేం తప్పు చేశానని, కనీసం నాకు తెలియజేయాలన్న ఊహే తట్టలేదు కార్తీక్‌కు?" వెక్కిళ్ళ మధ్య ప్రశ్నించాను.

"తన నావ చిల్లు పడిందని తెలుసుకుని, దానికి తోటి ప్రయాణీకుడు బలి అవుతాడేమోనని జడిసి, ఒంటరిగా యానం సాగించే నావికుడు కార్తీక్! అతడు చేసిన పనిలో మీ మీద ఎంత ప్రేమ దాగుందో నాకు తెలుసు. మీరతనికి రాసిన చివరి ఉత్తరం చదివి వినిపిస్తుంటే, ఒకొక్క మాటా నాకే శూలంలా తగిలితే, అతను మాత్రం "నను అంతగా ప్రేమించే మనిషి కనుకనే అలా రాసింది. తన సుఖాన్ని తప్పవేరే ఏదీ నేను కాంక్షించనని తనకి తెలియదు. పిచ్చి శైల!" అంటూ కంట తడిపెట్టాడు. అలాంటి వాడు నా స్నేహితుడని చెప్పటానికి చాలా గర్వపడతాను శైలజగారు!' అన్నాడతను.

ఆ గర్వం ఇదివరకు నాకు సొంతం. కానీ ఇప్పుడు? విరక్తిగా నవ్వుకున్నాను. నా భావాల తీవ్రతను అతను గమనిస్తున్నాడు. జీవచైతన్యానికి, భావచైతన్యానికి నేను చాలా



Imageads-AL-1240 R-Tel

దూరంలో ఉన్నట్టు గ్రహించిన అతను మామూలు సంభాషణను ప్రస్తావించాడు.

"నా పేరు ప్రభాకర్! కార్తీక్ టీచర్‌గా పనిచేస్తున్న బ్లైండ్ స్కూల్ ప్రక్కనే ఉన్న కాలేజీలో లెక్చరర్‌గా చేస్తున్నాను. ప్రతిరోజూ కలిసివెళ్ళి కలిసే వస్తాము. కానీ ఈ రోజు వంట్లో బావుండక నేను వెళ్ళలేదు. బహుశా మీ రాకని నా మనసు ముందే గ్రహించిందేమో!"

'ఏమిటీ విధి లీల! ప్రేమించిన మనిషికి, ప్రేమించినవాడిగా ఎంతో చేరువవుదామనుకున్న మనిషి, గుడ్డివాడై, గుడ్డివాళ్ళ మధ్య నిలబడి వాళ్ళకు చేయూతనందిస్తున్న ఈ మనిషికి ఎంత వ్యత్యాసం? ఇప్పటి నిస్వార్థ జీవితంలోనన్నా ఇతను సంపూర్ణానందాన్ని పొందాల భగవంతుడా! తాపత్రయస్త జీవితాన్ని నువ్వు కూడా చులకనగా చూడకు స్వామి —' అన్న నా ఘోష ఈసారి నా దేముడు విన్నాడు.

"మీలో ఇది ఎలాంటి భావాన్ని కలిగిస్తుందో తెలియదు. కానీ, కార్తీక్ త్వరలో పెళ్ళికొడుకు కాబోతున్నాడు. ఒక క్షణం..." మెల్లగా లేచి వెళ్ళి చేతిలో ఒక ఫోటోతో తిరిగొచ్చాడు. అందులో ఉన్న అమ్మాయి సామాన్యంగా ఉన్నా, పెదవుల మీది చిరునవ్వు కళ్ళలో కూడా వెలుగుతూ చాలా ఆకర్షణీయంగా ఉంది. ఫోటో తిరిగి ఇస్తూ అతని కళ్ళలోకి చూసాను. అనిర్వచనీయమైన ఆనందం కనపడుతోంది. దేముడు వేరే లేడు, సాటి మనిషి ఆనందంలోనే తమా ఆనందాన్ని చవిచూసే ఇతనిలోనే ఉన్నాడు అనిపించింది. అదే మాట అన్నాను, కృతజ్ఞతాపూర్వకంగా.

"ఇందులో నా స్వార్థచింతన కూడా ఉంది శైలజగారూ! ఆమె నా చెల్లెలు మానస. ప్రస్తుతం ఆస్పత్రిలో ఉంది. చిన్నతనంలోనే పోలియో వచ్చి ఒక కాలు కుంటుపడిపోయింది. వారం రోజుల క్రితమే ఆపరేషన్ జరిగింది. కానీ దురదృష్టం దాన్ని వెంటాడుతూనే ఉంది. ఆపరేషన్ ఫేలయ్యింది. పరిగెత్తకపోయినా కనీసం అందరిలాగా నడవాలన్న దాని ఆశ ఆవిరైపోయింది. ఇక మళ్ళీ ఆ కర్ర ఆసరా, ఈ అన్నయ్య చేయూత తప్పలేదు దానికి—" బాధగా నిట్టూర్చాడు.

మౌనంగా వింటున్న నాకు — "కార్తీక్ అవసరాల్లో తీర్చగలిగినవి తీరుస్తున్నాను. కానీ స్త్రీ అందించగల ప్రేమానురాగాలు అందించలేని వాణ్ణి. అందుకే నా రెండు కళ్ళుగా చూసుకుంటున్న ఇద్దరినీ ఒకే బాటమీద నడపాలని నా ఊహ. మనిషికి తనలాగా ఏదో లోపం ఉన్న మరో మనిషి మీద సానుభూతి, జాలి. వాటినుండి వారిద్దరి మధ్యన చిక్కటి బంధం ఉత్పన్నమవ్వాలని నా నిరీక్షణ..."

"మీ నిరీక్షణ తప్పక ఫలిస్తుంది ప్రభాకర్ గారూ. మంచి జరపాలనుకుంటున్న మిమ్మల్ని ఏ శక్తీ ఆపలేదు. నాలాంటి మూర్ఖురాలితోకన్నా, అంగవైకల్యం ఉన్నా, నెత్తురులో మంచితనం ప్రవహించే మీవంటివారి చెల్లెలితో కార్తీక్ దాంపత్య జీవితం పరిమళిస్తుంది. వారిద్దరికి భవిష్యత్తు బంగారు బాట కావాలని కోరుకుం

శిశిర జీవితాలు

టున్నాను" నిర్మలమైన మనసుతో చాలా స్పష్టంగా అన్నాను.

"అలా మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి శైలజగారూ! ఎంతో ఆశీర్వచనబలం, మానసిక బలం లేనిదే ఇద్దరు శారీరకంగా అపహాయులైన వారు కలిసి జీవితాన్ని నెట్టుకురాలేరు!"

"ఒక ప్రేమమూర్తి వారిరువురి చేతుల్ని పట్టుకు నడిపిస్తే జీవనయానం అంత కష్టమైనదిగా తోచదు వాళ్ళకు. అది మీరు అందించగలరన్న సంపూర్ణ విశ్వాసం నాకుంది!" అన్నాను ఇంతకాలం కార్తీక్ జీవితానికి చుక్కానిగా నిలిచిన ప్రభాకర్‌ని చూస్తూ.

గడియారం మూడు గంటలు కొట్టింది "కార్తీక్ వచ్చే వేళయ్యింది" అన్నారు గడియారాన్ని చూస్తూ. గబుక్కున లేచి నిలబడ్డాను. "నేనిక వెళ్తానండి!" అన్నాను. "అదేం? కార్తీక్ వచ్చేవరకూ ఆగరా?" సమాధానం తెలిసి అడిగిన భావగర్భితమైన ప్రశ్న.

"లేదు ప్రభాకర్! అతన్ని కలిసే ధైర్యం నాకు లేదు. అతనికి ఎదురుగా నిలబడినా నన్ను గుర్తించలేని కళ్ళలోకి చూడలేను, చూసి భరించలేను" కన్నీళ్ళు జలజలా కారాయి. "ఒక ప్రేమ దేముని ముందు దోషిగా నిలబడలేను!" నా పరిస్థితిని అర్థం చేసుకున్న అతన్నుండి శలవు పుచ్చుకుని, నా ఈ రాకని కార్తీక్‌కు తెలియనివ్వనని అతన్నుండి మాట తీసుకుని, వాళ్ళ ముగ్గురి చుట్టే పరిభ్రమిస్తున్న మనసుతో వాళ్ళకి శుభం జరగాలని వేయి దేవుళ్ళకు మొక్కుకున్నాను. ఆ నాటి నుండి ప్రతిరోజూ అదే చేస్తున్నాను.

—"ఆ రోజు నుండి గుడ్డివాణ్ణి చూస్తే, తడుముకుంటూ నడిచే కార్తీక్ కనిపిస్తాడు. అనుకోకుండానే నా కళ్ళు వర్షిస్తాయి. ఈనాడు ఆయన అంత సూటిగా ప్రశ్నిస్తారనుకోలేదు. అయినా నా సమాధానం మాత్రం విని ఆయన మనసు సమాధాన పడదు, సోధించి సాధించాలనుకుని చిత్రవధ చేస్తుంది. అది నేనింక భరించలేను. మట్టిని తడపందే బొమ్మగా మార్చలేము. మట్టిగడ్డగా మారిన నా మనసు, ఆయన ప్రేమానురాగాలలో తడిసి ఇప్పుడే మళ్ళీ రూపు దిద్దుకుంటోంది. మూర్ఖంగా ఆయన్ని జార విడుచుకోలేను. నా గతం నాలోనే సమాధి కావాలి," ఇలా అనుకుంటున్న నేను రైలు పెట్టిన పిశాచి కేకకి ఈ లోకంలో పడ్డాను.

అప్పటికే ఆయన లేచి, సూట్‌కేసులు సర్ది, తలుపు దగ్గరగా నిలబడి చూస్తున్నారు. ఆయన విముఖతని గుర్తించనట్టే ఉండిపోయాను.

* * *

ఆటోలోంచి దిగిన నేను "అసలు పెళ్ళి హడావిడే లేదేమండి?" ఆశ్చర్యంగా ప్రశ్నించాను.

"పెద్ద ఆర్భాటం ఏమీలేదు. దండలు మార్చుకోవటమే. తరువాత చిన్న పార్టీ, అంతే!" ముందుగా నడుస్తూ ఆయన సమాధానం.

పెళ్ళికూతురు ముస్తాబులో ఉన్న అమ్మాయిని ఎక్కడో చూసినట్టుంది. రెండవసారి చూసే అవకాశం లేకుండా ఆయన గబగబా లోపలికెళ్తున్నారు. పెళ్ళి ఎవరిదో కూడా తెలియకుండా, ఆయన రమ్మంటే వచ్చిన నాకు అంతా అయోమయంగా ఉంది. ఆయన, పెళ్ళికొడుకు ఏ గదిలో ఉన్నాడో అడిగి తెలుసుకుని ఆ గదిలోకెళ్ళారు. నేనూ, ఆయన వెనకాలే గదిలో కడుగు పెట్టాను. అతను కిటికీ దగ్గరున్న కుర్చీలో కూర్చున్నాడు. ఆయన మెల్లగా వెళ్ళి అతని భుజం మీద చెయ్యివేసి "కార్తీక్!" అన్నారు.

"వచ్చావా రావ్!" ప్రేమగా అంటూ లేచి నిలబడ్డాడు. నా కాళ్ళక్రింద భూమి కదిలినట్టయ్యింది. గోడమీద చేతులానించి నిలదొక్కుకున్నాను.

"శైలజని కూడా తీసుకొచ్చాను కార్తీక్!" అంటున్నారాయన. "శైలా..." గుండెనంతా గొంతుకలో నింపి పిలిచాడు కార్తీక్. మెల్లగా వెళ్ళి ఎదురుగా నిలబడ్డాను. తడుముకుంటూ నా తలమీద చెయ్యివేసి ఆప్యాయంగా నిమురుతూ ఉండిపోయాడు. తనలో ఐక్యం కావాలని ఉవ్విళ్ళూరే తన ప్రేయసి నదితో శుభ సరసాలాడే శృంగార సాగరుడు, తన ప్రేయసికి శుభం జరగాలని దీవిస్తున్న గంభీరసాగరుడు, ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు కార్తీక్ హృదయాంతరాళలో నుండి పొంగినవారే! అతని స్పర్శలో దైవత్వాన్ని చవి చూస్తోంది మనసు. అతని కళ్ళు నన్ను చూడలేకపోయినా, నాలోకి దూసుకుపోయి నా హృదయాన్ని చూస్తున్నాయి. ప్రేమ సందేశాల్ని, కాక కుశల సందేహాల్ని పంపిస్తున్నాయి.

"శైలజ తల్లి కాబోతోంది కార్తీక్?" చనువుగా చెప్పారాయన. "నాకు తెలుసు రావ్, నువ్వెంతటి ప్రేమానురాగాలనందించగలవో. అందుకే నా హృదయ వనంలో విరిసిన గులాబీని ప్రాణప్రదంగా చూసుకునే మాలి చేతుల్లో పెట్టాను. దాన్ని ఎన్నటికీ వసివాడనీయకు రావ్!" ప్రేమగా ఆజ్ఞాపిస్తున్నాడు.

తాను కన్న కలలన్నీ శూన్యంలోకి ఆవిరైపోతే, వాటిని నా జీవితంలో పండించిన కార్తీక్‌కు కృతజ్ఞతా కుసుమాలతో పూజ చేసింది మనసు. నా గురించి, నా గతం గురించి ప్రతిదీ తెలిసి నన్ను వివాహం చేసుకుని, అబద్ధం చెప్పిన అల్పురాల్ని కూడా తన గుండెల్లో దాచుకున్న ఆయనమీద నా అణువణువు కృతజ్ఞతతో నిండిపోయింది.

మా ముగ్గుర్నీ దూరాన్నుండే చూస్తున్న ప్రభాకర్‌ని చూస్తుంటే మూర్తీభవించిన ఆ మంచితనానికి, ఉన్నతత్వానికి ఎన్నటికన్నా చేరువకాగలనా అనిపించింది. ఆ నా భావాన్ని నా కళ్ళలో చదివినట్టు మెల్లగా అతని పెదవుల మీద చిరునవ్వు! శిశిరంలో సర్వం కోల్పోయినా ఆమని రాకతో కళకళలాడే జీవితాలు 'మావి' అనిపించింది ఆ క్షణం! కార్తీక్, మానసలు దండలు మార్చుకుంటుంటే "శిశిరం వెళ్ళిపోయింది!" అన్నాను ఆయనతో!

ఫాలాక్షుని డైరీ

ఆరోగ్య రహస్యం !

చైనాకు చెందిన మూవాన్ అనే పట్టణానికి 47 వేల కిలోమీటర్ల దూరాన్నఉన్న జింగుహాబిన్ అనే గ్రామంలో 144 ఏళ్ల యువకుడు ఉన్నాడట. ఈయన ఎంచక్కా సైకిలు ఎక్కి తిరుగుతాడట. అయ్యా, మీ ఆరోగ్య రహస్యం ఏమిటని అడిగితే తక్కువగా మాట్లాడడం, ఒంటికి తగ్గ పని, అవే కారణాలని చెప్పాడట. ఈ 'ఉయుంకిం' 1836వ సంవత్సరంలో పుట్టాడట. ఈతను ముఖ్యంగా రోజుకు నాలుగైదు గంటల కన్నా నిద్ర పోడట. ఆ నిద్ర కూడా ఓ కుర్చీలో కూర్చునే తప్ప పక్క మీద పడుకోనే పడుకోడట.

ఆత్మహత్యల ఆస్పత్రి!

హాంకాంగ్‌లోని ఒక ఆసుపత్రిని అక్కడి జనం ఆత్మహత్యల ఆసుపత్రి అని పిలుస్తారట.గత పదేళ్ల కాలంలో ఆ ఆసుపత్రిలోని రోగులలో121 మంది ఆ ఆసుపత్రిలోనే ఆత్మహత్య చేసుకున్నారట.

భావి ఉపాధ్యాయులు !

కర్ణాటక ముఖ్యమంత్రి ఇందిరాగాంధి అనీ, టిప్పు సుల్తాను మద్రాసు వాస్తవ్యుడని, కర్ణాటక రాష్ట్రానికి చెందిన రష్యాలో కాఫీ ఎక్కువ పండుతుందని, కావేరి ఈజిప్టునది అని, చిక్క బిళ్లాపురంలో జరిగిన ఓ ఉపాధ్యాయుల ట్రయినింగ్ ఇంటర్వ్యూకు వచ్చిన భావి ఉపాధ్యాయులు కొన్ని ప్రశ్నలకు సమాధానాలుగా చెప్పారట.

ఆత్మరక్షణ గొడుగు !

ఫ్రాన్సులో ఆడవారి ఆత్మరక్షణార్థం కొత్తరకం గొడుగు తయారు చేస్తున్నారట. ఈ గొడుగు సమానాలుగా మూడుభాగాలుగా మడిచి చేతిసంచిలో పెట్టుకోవచ్చుట. అంతేగాక పిడిని లాగితే ఆ పిడి వూడి వస్తుందట. ఆ పిడికి లోపలి భాగంలో ఓ రివాల్వరు అమర్చబడి ఉంటుందట. ఈ గొడుగు కేవలం ఆడవారి కోసమే చేసినా, అందరూ కొనుక్కుపోతున్నారట— పోరామరి!

వేగాన్ని బట్టి ఖర్చు !

బ్రిటను ఒక కారు కనిపెట్టిందట. ఈ కారును గంటకు ముప్పయిమైళ్ల వేగంతో నడిపితే ఒక లీటరుకు 30కిలోమీటర్ల దూరం పోవచ్చుట. ఒక గంటకు నూరుకిలోమీటర్ల వేగంతో నడిపితే 20 కిలోమీటర్ల దూరానికి ఒక లీటరు పెట్రోలు ఖర్చవుతుందట. ఈ కారుకోసం బ్రిటనంతాఎగబడుతోందట—బడడా మరి!

అపాధ్యురాలు !

ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి బియ్యే పట్టా పుచ్చుకున్నట్టుగా,దాఖలాలు చూపించి రాయపూరులో రవిశంకర్ విశ్వవిద్యాలయంలో ఓ అమ్మాయి చేరి, అక్కడ ఎమ్మే పట్టా పుచ్చుకుని అంతటితో ఆగక, బి.ఇడి. కూడా పూర్తి చేసి, అతంటితోనూ ఆగక రీసర్చికి దరఖాస్తు పెట్టుకుని ఆరంభించిందట. రవిశంకర్ విశ్వవిద్యాలయం వారు యథాలాపంగా ఆగ్రా విశ్వవిద్యాలయానికి రాస్తే ఆ విశ్వవిద్యాలయంవారు తాము ఆపేరు, వివరాలూ కల అమ్మాయికి తమ విశ్వవిద్యాలయంలో ఏ ఏడూ బియ్యే పట్టా ఇవ్వనే లేదు పొమ్మన్నారట. హత్తేరీ బియ్యేనే చదవనమ్మాయి ఎమ్మే,ఎమ్మేబియ్యిడీ ఎలా ప్యాసైందటా! చెప్పలేం!

జపాన్ వీరుని దుడుకుతనం !

కలకత్తాకు వచ్చిన జపానుదేశపు టూరిస్టులలో ముగ్గురు రోడ్డుపక్కన కొళాయి క్రింద స్నానాలు చేస్తున్న గుంపును ఫోటోలు తీస్తూంటే ఆ దారిన పోతున్న ఓ మెడికల్ రిప్రజంటేటివ్ దానికి అభ్యంతరం చెప్పేసరికి ఓ జపానుటూరిస్టు "య్యావ్స్" అని ఎగిరి గంతేసి అభినయం పట్టి ఓ కరాటే తాపు తన్నేసరికా రిప్రజంటేటివ్ మూతి పళ్లు మూడు రాలిపోయాయట. ఆతను లుంగ చుట్టుకు లేవ వీల్లయం లేని వానిలా పడిపోయాడట. దాంతో మరి కొందరు ఆ చోటుకు పరుగున వెళ్లి ఆ జపాను వీరుణ్ణి ఆపబోయేసరికి అతడు వారి పళ్లుకూడా రాలగొట్టిపడేశాడట. దాంతో మరింత మంది చేరి వారిని బంధించి పోలీసులకు అప్పగిస్తే వారు కన్సులేట్‌కు యీ విషయం ఫిర్యాదు చేశారట.

పాక్‌లో శాకాహారం !

పాకిస్తాన్‌లో కరెంటు కోత లేదట. పంచదార, గోధుమ, బియ్యం, కిరోసిన్, డీసెలు మొదలైన వన్నీ చక్కని సరసమైన ధరలలో దొరుకుతున్నాయట. మాంసం మాత్రం దొరకదట. అందువలన వారంలో ప్రతి మంగళ బుధ వారాలూ మాంసం అమ్మరాదనీ, శైవ భోజనాలే హోటళ్లలో కూడా ఆ రెండ్రోజులూ విక్రయించాలనీ ప్రభుత్వంఆదేశించిందట. విదేశీ వస్తువులు ఎంచక్కా దొరుకుతాయట. బాల్ పాయింటు పెన్ను మొదలు టి.వి. వరకూ అన్ని విదేశీవస్తువులూ దొరుకుతాయట. విదేశ మద్యపానీయాలు కూడా హాయిగా లభిస్తాయట.మనదేశం "స్టార్‌డస్ట్" అనే పత్రిక మాత్రం అక్కడ బ్లాక్‌మార్కెట్టులో ఇరవై రూపాయలట

మాయమైన వజ్రం !


పూరీ జగన్నాథుని కిరీటంలోని వజ్రం ఆగస్టు 28వ తేదీన మటుమాయమయ్యిందట. పొద్దున్నే 'హాం'అనుకుంటూ గుడి తలుపులు తీసి చూసేసరికి ఆ జగన్నాథుని కిరీటంలోని వజ్రం ఉండాల్సినచోటు ఖాళీట. అంతా జగన్నాథ మహత్యమేగా !

దీవుల దేశం !

ఇంగ్లండు దేశం అనేక దీవులట. ఈ దీవులన్నీ లెక్క పెడితే సుమారు అయిదు వేలుంటాయట. అనగా ఇంగ్లండు దేశం అయిదువేల దీవుల సముదాయమన్నమాట.

ఇంగ్లండులో కట్నం పిశాచి !

కట్నపిశాచి, గుడ్డూ గూసూ అని మనం మొర్రో మొర్రో మంటున్నాము. దీన్ని అంతం చేయాలని నినాదాలు చేస్తూ ఉన్నాము. ఈ కట్నం ఇవ్వడం పుచ్చుకోవడం 1780 ప్రాంతం నుంచి ఇంగ్లండులో యీనాటి వరకూ ఉన్నదట. ●



సీరియల్

ముప్వాల మురళి

ఆర్. సంధ్యాదేవి

హారిత ఆ రాత్రి అంతా ఆలోచించింది.

రోజా సంగతి అబద్ధంకాదు. నిజమే గనుక తను ఎన్ని అన్నా మారు మాట్లాడ లేదు. లేకపోతే ఆమె ఎవరో! ఏమిటో! తను ఎందుకు వెళ్తున్నదీ! ఒక్కమాట అయినా చెప్పరా!

తన కలలు, ఆశలు అన్నీ నాశనం అయి పోయాయి. అంతా మూడునాళ్ల ముచ్చట అయిపోయింది. నా భర్త, నా యిల్లు, నా సంసారం అనుకుని మురిసిపోయిన క్షణం పట్టలేదు.

ఇక ఇద్దరి మధ్యా దూరం పెరగవల సిందేనా!

(గత సంచిక తరువాయి)

తన భర్త ప్రేమానురాగాలు ఆ రోజా స్వంతమేనా!

ఇక తనకేమీ హక్కు, అధికారం లేదా!

పవిత్రమైన ఆలుమగల బంధాన్ని ఇక శాశ్వతంగా త్రెంచేసుకోవలసిందేనా!

ఈ ఇంటితో ఇక తనకి ఋణం తీరి పోయినట్టే! ఇప్పుడు యింట్లోంచి వెళ్లి పోవాలి. ఎలా! ఎక్కడికి వెళ్లటం! అన్నయ్యా వాళ్లంతా వూళ్లోలేరే! ఏంచెయ్యాలి!

"సరే! వాళ్ళు వచ్చే వరకూ వుండి, అన్నయ్య చేత నాలుగు మాటలూ అడిగించి వెళ్ళటం మంచిది." మనసులో నిశ్చయించు కుంది.

* * *

ఆవేళ రోజా ఎప్పటిలా అతని రాకకు సంతోషంతో ఎదురు వెళ్లలేదు. ఆమెలో ఆ రోజు చాలా మార్పు కనిపించింది. ముఖం అంతా పీక్కుపోయి మనిషి ఎలాగో వుంది. నవ్వడానికి కూడా ఓపిక లేనట్టు నీర్సంగా వుంది. ఆమెను చూస్తూనే కంగారుగా ప్రశ్నించాడు—

"ఏమిటి రోజా! ఏమైంది! ఎందుకలా వున్నావు!"

నీరసహాసం ఒకటి అతని ప్రశ్నకు జవాబుగా ఆమె పెదవులమీద క్షణంసేపు మెరిసి మాయం అయింది.

"రోజా!" ఆమె బుజాలు పట్టి తన వైపుకి తిప్పుకుంటూ అడిగాడు.

"ఎన్నాళ్లు నాకీ చెరసాల!" క్షీణ స్వరంతో ప్రశ్నించింది.

"రోజా!" అతని కంఠస్వరం ఆర్తితో భారంగా పలికింది.




CHAITRA-G-120 TEL
త్రివిధచర్యగల ట్రైలో నీలి డిటర్జెంట్ బిళ్ళ
మరే ఇతర పేరెన్నికగన్న
డిటర్జెంట్ బిళ్ళలకన్న 25% ధర తక్కువ
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
NEW
Triple action
Trilo
BLUE DETERGENT WASHING TABLET
Extra lather* Extra power* Extra economy*
A Godrej Product
గోద్రెజ్

మువ్వల మురళి

"ఈ హేళనలు, అవమానాలు నేను ఇంకా ఎన్నాళ్ళు భరించాలి! ఎన్నాళ్ళు నాకీ బంధిఖానా! నలుగురికీ చెప్పుకోవడానికే మీకు భయం అయితే నాకు ఎందుకీ ఆశలు కలిపించారు. మీ వాళ్ళకి ఎవ్వరికీ చెప్పుకోలేని ధైర్యం లేనప్పుడు నన్ను ఎందుకీ అను బంధాలతో బంధించారు! మీరు నాకు పరిచయం కాకపోతే ఎంత బాగుండేది. చిటికెడు విషం తిని గుప్పెడు ప్రాణాలు పోగొట్టుకుని, ఈ లోకాన్నుంచి విముక్తి అయ్యేదాన్ని. మీరు నాకు ఆ అవకాశం ఇవ్వలేదు. నాలో లేనిపోని ఆశలు, భ్రమలు కలిపించి నా ప్రాణం నిలిచేలా చేశారు. ఇప్పుడు! ఇప్పుడు ఏమైంది. నేను ఎవరో దిక్కూ మొక్కూ లేని అనామకు రాలిలా వుంటున్నాను. ఇరుగు పొరుగూ అంతా మునుపటిలా కాకుండా నన్ను వెలివేసి నట్టు చూస్తున్నారు. మీరు రహస్యంగా వచ్చివెళ్తున్నారని, నన్ను ఒక నీతిలేని ఆడ దానిగా చూస్తున్నారు. డబ్బుకోసం మీతో రహస్యంగా జీవితం సాగిస్తున్నానని ఈ వీధిలో నుగవాళ్ళందరూ నన్ను చులకన చేస్తున్నారు. అయినింటి ఆడపిల్లకు ఇంత కంటే అవమానం మరొకటి వుంటుందా ?" అంటూ వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

ఆమె మాటలు ఒక్కొక్కటి తుపాకీ తూటాల్లా అతని గుండెల్లోకి దూసుకు పోయాయి. ఆమెను వదలి అక్కడున్న ఈజీ చైర్‌లో కూర్చుని అలిసిపోయినట్టు, ఇక నిలిచే శక్తి లేనట్టు వెనక్కి వాలి పడు కున్నాడు.

"నాకు ఏదైనా ఉద్యోగం చూపించి దూరంగా ఎక్కడికి అయినా పంపించేయండి" బ్రతిమాలుతున్నట్టుగా అంది.

"రోజా! నిన్ను దూరం చేసుకుని నేను జీవించగలనా! నిన్ను మరిచిపోయి నేను బ్రతగ్గలనా! ఇంతేనా నువ్వు నన్ను అర్థం చేసుకున్నది! నీ గురించి ఆలోచించని క్షణం లేదు. నీ గురించి బాధపడని రోజు లేదు. ఇంకా నీకు నామీద నమ్మకంలేదా! నిన్ను అంతా హేళనచేసి అవమానిస్తుంటే ఆ అవమానాలు, హేళనలు నావి కావా? అందరూ నిన్ను అంటుంటే ఆ మాటలు నన్ను అన్నట్టు కాదా! ఈ బాధలూ, అవమానాలు నీకేనా! నాకు లేవా? అసలు నువ్వు ఎవరివి? ఆ సంగతి నీకంటే నాకు బాగా తెలుసు. నా ప్రాణానికి ప్రాణం నువ్వు. నా కలలు నువ్వు, నా ఆశలు నువ్వు. ఇంత కంటే నేను ఇంకేమి చెప్పలేను" అంటూ బరువుగా నిట్టూర్చాడు.

అతని గుండెల్లో బాధ సుడులు తిరుగు తూంది. అటు హరిత, ఇటు రోజా ఇద్దరూ తనని అర్థం చేసుకోలేదు. తను ఎవ్వర్నీ నొప్పించలేదు ఇంత వరకూ. అటు హరితని, ఇటు రోజాని ఎవ్వరినీ ఒదులుకోలేదు. ఎవ్వరికీ ఏం చెప్పలేదు. భరించరాని బాధతో కళ్ళు మూసుకున్నాడు ఒక్క క్షణం.

రోజా మౌనంగా అలా రోదిస్తూనే వుంది.

"రోజా!" మృదువుగా పిలిచాడు.

ఆమె మాట్లాడలేదు.

"రోజా! ఇన్ని రోజులు ఎలాగా ఓపిక

పట్టావు. ఇంకొద్ది రోజులు ఓపిక పట్టు. అమ్మా, నాన్న గారికి అంతా చెప్పేస్తాను. వాళ్ళని ఎలా అయినా నేను ఒప్పిస్తాను. అప్పుడు నువ్వు ఎవ్వరికీ జడవ్వలసిన పనిలేదు. అప్పుడు నిన్ను చూసి హేళనచేసి, నవ్విన లోకమే నోరు మూసుకుని పడి వుంటుంది. నువ్వు నలుగురిలో దర్జాగా తలయెత్తుకుని తిరగొచ్చు. అప్పుడు నువ్వు అమ్మా, నాన్న గారి ఆశీర్వాదం తీసుకుని ఇల్లాలిగా హాయిగా రోజులు గడపొచ్చు.'అంతవరకూ మన సంగతి ఇలా రహస్యంగానే వుంచక తప్పదు. ఇప్పుడు నువ్వు నన్ను అర్థం చేసుకోకపోయినా ఆ తరువాత నీకే తెలుస్తుంది. రోజా! నన్ను నమ్ము. ఇంకొద్ది రోజులు ఆగు. నువ్వు ఎవ్వరివో అందరికీ చెప్పేస్తాను. నేను జడసి ఇన్నాళ్ళు ఎవ్వరికీ చెప్పకపోవటంకాదు, చెప్పవలసిన సమయం ఇంకారాక ఆగాను. ఆ సమయం గనుక వస్తే నువ్వు ఎవరో అందరికీ తెలుస్తుంది. రోజా ! నా మాట నమ్ము'' అన్నాడు గద్గద స్వరంతో.

రోజా ఆ మాటలు వింటూనే మరి ఆగలేనట్టు పరుగున వచ్చి మోకాళ్ళమీద కూర్చుండిపోయి, అతని వడిలో తల పెట్టుకుని వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

ఆమె భుజంపై ఓదార్పుగా తట్టటం తప్పించి, అనునయంగా ఒక్క మాట మాట్లాడలేకపోయాడు.

31

కృష్ణసుమంత్‌కి, హరితకు మాటలు లేవు. [illegible] ఉన్న [illegible] అతనికి దూరంగా తప్పుకుంటూంది. అలా నాలుగు రోజులు గడిచిపోయాయి.

భార్యను పలకరిద్దామనుకున్నా, అందుకు ఆమె అవకాశం ఇవ్వటంలేదు. భర్తను తప్పుకునే తిరుగుతూంది. అతను ఎన్ని గంటలకు ఇంటికి వచ్చినా పట్టించుకోవటం లేదు. ఎక్కడికి వెళ్ళారు? అని ప్రశ్నించటం లేదు.

భార్య అలా మౌనంగా, దూరంగా వుండటం అతనికి బాధగా వుంది.

అతను ఆ రాత్రి భోజనం చేసి, గదిలోకి వచ్చేసరికి హరిత టేబుల్ మీద వున్న పుస్తకం తీసుకుంటూంది. భర్త రాక గమనించలేదు. వెనుతిరిగి చూడలేదు. ఆమెను వెనక నుండి పరీక్షగా చూశాడు.

సన్నగా, పొడుగ్గా, వాజూగ్గా బొమ్మలా

జరిగిన కథ — 9 : పి. యు. సి. పాసయిన మల్లికార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయమేర్పడుతుంది. అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత. విజయమ్మా, బలభద్రరావు గార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత. విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు. తన ఫ్రెండ్ తమ్ముడికి ఉద్యోగం వేయించమని అడగటానికి వస్తాడు మల్లికార్జునరావు. అతనికే విషయమూ మరునాడు చెబుతానని చెప్పి, వచ్చేటప్పుడు హరితను కూడా తీసుకురమ్మని వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు కృష్ణసుమంత్. మల్లికార్జునరావు చాకచక్యంగా హరితను డిన్నర్‌కు తీసుకువెళ్తాడు. కృష్ణసుమంత్ ఫ్రెండ్ శాస్త్రి ద్వారా అతని తల్లిదండ్రుల అడ్రస్ కనుకొని, వెళ్ళి హరిత పెండ్లి విషయం మాట్లాడివస్తాడు మల్లికార్జునరావు. కృష్ణసుమంత్ తల్లిదండ్రులు వచ్చి, హరితతో అతని పెళ్ళి నిశ్చయం చేసి వెళ్తారు. కృష్ణసుమంత్, హరితల వివాహం అతివైభవంగా జరిగిపోతుంది. కొన్ని కారణాలవల్ల కృష్ణసుమంత్, హరితల మధ్య ఘర్షణలు మొదలౌతాయి. రోజా తల్లి చనిపోగా, ఆమె కర్మకాండలన్నీ కృష్ణసుమంతే జరిపిస్తాడు. రోజా కృష్ణసుమంత్‌ల మధ్య అక్రమ సంబంధం ఉన్నదని ఒకామె ద్వారా తెలుసుకొన్న హరిత, భర్తను నిలదీసి అడుగుతుంది.

వుంది. సన్నటి నడుం, పొడుగ్గా మోకాలి వరకూ వున్న జడ. ఆమెనే పరీక్షగా చూసిన అతని మనసు మరి ఆగలేదు. చప్పుడు చెయ్యకుండా వెనకనుండి మెల్లగా వచ్చి, ఆమె నడుంపట్టి చటుక్కున పైకి ఎత్తాడు.

ఒక్క సారిగా ఉలిక్కిపడిన హరిత కెవ్వుమనబోయి, భర్తను చూసి శబ్దం బయటకు రాకుండా బలవంతంగా ఆకేకను గొంతుకలోనే నొక్కి పట్టేసింది.

కృష్ణసుమంత్ ఆ క్షణంలో ఇద్దరి మధ్యా వున్న దెబ్బలాట మరిచి గట్టిగా నవ్వేసి, ఆమెను క్రిందకు దింపి తన వైపుకి బొమ్మలా గిరుక్కున తిప్పుకుని, దగ్గరకు లాక్కున్నాడు.

హరితకు భర్త చేష్టలు జుగుప్సగా అనిపించి చిరాకుతో, అసహ్యించుకున్నట్టుగా చూసి, ఒక్క విదిలింపు విదిలించుకుని అతన్ని దూరంగా నెట్టేసింది పట్టరాని కోపంతో!

''హరితా!'' అతను చిన్నబుచ్చుకున్నట్టుగా చూచాడు.

ఆమె చూపులు అతన్ని అంతదూరంలో నిలబెట్టేస్తున్నట్లుగా వున్నాయి. ఆమెను దగ్గరకు తీసుకున్నప్పుడు చిరుకోపంతో దూరంగా నెట్టేయటంవేరు. అప్పుడు ఆమె కళ్ళల్లో గర్వం చూసి తనని ఉడికించి ఆడిస్తోంది అవి గ్రహించి, బలవంతంగా ఆమెను దగ్గరకు లాక్కోవటం వేరు. విజయగర్వంతో తను చూసే చూపులకి తట్టుకోలేనట్టు గుండెలపై వాలిపోవటం వేరు.


ఇప్పుడు ఆ విదిలింపులో తనని అంటరాని వాడిగా అసహ్యించుకుంటున్నట్టుగావున్న ఈ చూపులువేరు. భర్త కాక పరాయి మగవాడు ఎవరో తనని తాకబోతుంటే స్త్రీ అతన్ని అసహ్యించుకుని, విదిలించుకున్నట్టు ఈ విదిలింపువేరు. అందుకే అలా దూరంగా వుండిపోయాడు.

కృష్ణసుమంత్ కళ్ళల్లో కాంతి, సంతోషం అన్నీ ఒక్కసారి ఎగిరిపోయాయి.

ఇద్దరూ ఒకర్ని ఒకరు పరీక్షగా చూసుకున్నారు క్షణం సేపు. భర్త చూపులతో తన చూపులు ముడిపడటం ఇష్టంలేనట్టు అసహ్యంతో ముఖం తిప్పేసుకుంది.

అతని ముఖం గంభీరంగా, రాయికంటే కఠినంగా మారిపోయింది. మెల్లగా ఒక్కో అడుగే వేస్తూ మంచం వైపువెళ్తుంటే హరిత అంది, ''దాన్ని తాకినచేతులతో నన్ను తాకాలని ఎప్పుడూ ప్రయత్నించకండి'' బల వంతంగా కోపం ఆపుకుంటూ.

ఆ మాటలు విన్న అతనికి వెను తిరిగి భార్య చెంపలు రెండూ ఛెళ్ళు ఛెళ్ళున వాయిం



చేసి, తలపట్టుకుని గోడకి వేసి కొట్టి చంపి పారేద్దాం అన్నంత ఆవేశం,కోపం ముంచుకు వచ్చాయి. బలవంతంగా ఆ కోపాన్ని అపు కుని, వెళ్ళి మంచం మీదపడుకున్నాడు.

హరిత ఆ గదిలోంచి విసురుగా, కోపంగా వెళ్ళిపోయింది. కృష్ణసుమంత్ తలపై ఎవరో సుత్తితో కొడుతున్నంత బాధగా అనిపించ సాగింది. మనసు అంతా ఎలాగో అనిపించి, లెక్కలేని ఆలోచనలతో అతను సతమతమయి పోయాడు.

ఈ సంఘటన జరిగి రెండు రోజులు అయింది.

కృష్ణ సుమంత్ ఆ రోజు కోర్టుకి వెళ్ళి పోయాడు. హరిత ఒక్కర్తే ఇంట్లోవుంది. సాయంత్రం నాలుగున్నర గంటలు అయింది.

నౌకరు వచ్చి హరితకు చెప్పాడు, "బాబు గారు కోసం ఎవరో వచ్చారు" అంటూ.

"ఎవరూ లేరని చెప్పలేకపోయావా ..." అంది చిరాగ్గా, నుదురు చిట్లిస్తూ !

"చెప్పినా ఆమె వెళ్ళటంలేదు. బాబుగారు వచ్చేవరకూ ఇక్కడే వుంటాను, వారితో అర్జంటుగా మాట్లాడాలి అంటున్నారు."

హరిత విసుగ్గా హాలులోకి వెళ్ళింది. హాలులో గుమ్మందగ్గర చిన్న సూట్ కేస్ పట్టుకుని ఓ యువతి నిలబడి వుంది. తెల్లగా, అందంగా వుంది ఆ అమ్మాయి.

ఆమెను చూస్తూనే 'ఎవరా' అన్నట్టు కనుబొమ్మలు ముడివేసి, క్షణంసేపు పరిశీల

మువ్వల మురళి

నగా చూసి—

"ఎవరు కావాలండీ" మెల్లగా అడిగింది.

"లాయర్ కృష్ణ సుమంత్‌గారు కావాలి. నేను వారితో అర్జంటుగా మాట్లాడాలి" దీనంగా ముఖంపెట్టి చెప్పింది, తనే పరిస్థి తుల్లో ఇక్కడికి వచ్చిందో అర్థం చేసుకోండి అన్నట్టు చూసి.

"అలాగా ! వారింకా కోర్టు నుండి రాలేదు. వచ్చేటైము అయింది, కూర్చోండి" అంది మర్యాదగానే.

ఆ యువతి తేలిగ్గా ఊపిరి తీసుకుని, చేతిలో సూట్‌కేసు ఒక పక్కన పెట్టి, హరిత చెప్పినట్టు ఓ సోఫాలో కూర్చుంది.

హరిత కూడా మరో సోఫాలో ఆమెకు ఎదురుగా కూర్చుంటూ అడిగింది —

"మీరు ఏదైనా వూరినుండి వచ్చారా ?"

"లేదండీ" అంటూ తల తిప్పింది.

"మరి !"అంటూ సూట్‌కేస్ వేపు అను మానంగా చూస్తూ, "అయితే, మీది ఈ వూరేనా ?"

అవునంటూ తల వూపింది.

"మీరు ఎక్కడ వుంటున్నారు? ఉద్యోగం చేస్తున్నారా ??"

ఆ అమ్మాయి హరిత ప్రశ్నలకి సమా ధానం చెప్పింది.

"మీ పేరు ?"

"రోజారాణి" చిరునవ్వుతో చెప్పింది.

అంతే ! హరిత ఆ పేరు వింటూనే తోక తొక్కిన త్రాసులా బుస్సుమంది. తారా జువ్వలా చివ్వున లేచి నిలబడి పోయింది.

ఆగ్రహావేశాలతో ఊగిపోతూ, "నువ్వా ! రోజా అంటే ఇంకెవరో అనుకున్నాను" అంటూ కళ్ళవెంట నిప్పు కురిపిస్తూ అంది.

"నువ్వా మహాతల్లీ! మా పచ్చని కాపురంలో చిచ్చు పెట్టింది. మా భార్యా భర్తలని ఇద్దర్నీ వేరు చేసింది. ఇంకా నీ కళ్ళు చల్లబడలేదా ! ఇంకా ఏం చెయ్యా లని వచ్చావు ! ఎందరి కాపురాలు కూలి దోసావో ! ఇంకెందరి జీవితాలు నాశనం చెయ్యాలనుకుంటున్నావో ! నీ హొయలూ, సొగసూ ఎరవేసి మగవాళ్ళని నీ చేతిలో కీలు బొమ్మలు చేసి ఆడిస్తూ ఇంటి ఇల్లాళ్ళ కన్నీళ్ళు, ఉసురు పోసుకుని నువ్వేం బాగు పడతావు !"

రోజా మాటా, పలుకూ లేనట్టు అలాగే కూర్చుంది ఆమె మాటలు వింటూనే ! రోజాకి దుఃఖం ముంచుకు వచ్చింది. ఇది అంతా అతని మూలాన కదూ! మాట పడవలసి వస్తోంది అని.

"నీకు సిగ్గులేదూ ! నువ్వు ఆడదానివి కాదూ ! తోటిస్త్రీకి అన్యాయం చెయ్యటానికి నీమనసు ఎలా అంగీకరించింది. డబ్బు సంపాదించటమే ముఖ్యంఅయితే నీ అందాన్ని, అభిమానాన్ని అమ్ముకుంటావా ! ఛీ ఛీ! నీతి జాతిలేని నువ్వు..." అంటూ ఇంకేమేమో అనబోయింది.

"షట్ యువర్ మౌత్" అంటూ గట్టిగాఅరచి,"యు ఆర్ టాకింగ్ టూమచ్" అంది పట్టరాని ఆవేశంతో రోజా !

హరిత క్షణంసేపు అలావుండి పోయింది. అంతవరకూ తను ఎన్నిఅన్నా మాట్లాడలేదు. ఒక్కసారిగా పౌర్షం ముంచుకువచ్చి తలఎత్తి పొగరుగా మాట్లాడుతూంది. ఇలాంటి బజారు మనుష్యులకి పొగ్రే మిటలే! అనుకుంది మనసులో కసిగా రోజావైపు చూస్తూ !

"నిజనిజాలు ఏమిటో తెలుసుకోకుండా మాట్లాడకండి. వార్ని మీరు అడిగితే చెప్తారు" అంది కాస్త కోపంగా.

"ఇంకా అడిగి తెలుసుకునేది ఏముంది ! నిన్ను చూస్తుంటేనే తెలుస్తోంది నువ్వు ఎంత పతివ్రతవో !" అంది అక్కసుగా.

"నాకూ తెలిసింది, మిమ్మల్ని చూస్తూనే

మీ మాటలు వింటూనే మీరు ఎంత సభ్యత, సంస్కృతి కలవారో అని. మీలాంటివాళ్ళతో మాటలు పెంచటం అంత బుద్ధితక్కువపని మరొకటి లేదని'' అంది.

శాంతంగా జవాబు ఇచ్చినా, ఆ మాటలు చాలా పదునుగా, వాడిగా వున్నాయి.

''ఏమన్నావ్!'' అంది కోపంగా కళ్ళెర్ర చేసి చూస్తూ!

''మళ్ళీ అను, నీ ప్రాణం తీస్తాను'' అన్నట్టు వున్నాయి ఆ చూపులు.

''ఉన్నమాటలన్నాను'' అంటూ అక్కడి నుండివెళ్ళి, దగ్గరలోవున్న సూట్‌కేస్ అందుకుని 'వస్తాను' అంటూ చెప్పి గుమ్మం దాటేసింది.

వెళ్తున్న రోజాని ఆపి, కంఠం పట్టుకుని నొక్కి చంపేద్దామన్నంత ఆవేశం వచ్చింది హరితకు. వెళ్తున్న ఆమెవైపు విరసనగా చూస్తూ వెనుతిరిగింది.

32

కృష్ణసుమంత్ కారు గేట్లోపలికి రాబోతూ, గేటు అవతలే టక్కున ఆగిపోయింది. రోజా చీరచెంగుతో కళ్ళు తుడుచుకుంటూ, చేత్తో సూట్‌కేసు పట్టుకుని తలవంచుకుని నడుస్తూ గేటుదాట బోతున్నదల్లా గేటులోపలకు కారు రాబోవటం చూసి టక్కున ఆగిపోయింది.

ఆమెనుచూచి కారు, కారునిచూసి ఆమె అలా ఎదురెదురుగా ఆగిపోయారు.

కారులో కూర్చున్న కృష్ణసమంత్ ఆమెను చూస్తూనే, ''రోజా!'' అంటూ కంగారుగా కారు దిగివచ్చాడు.

అతన్ని ఆ సమయంలో చూడగానే రోజాకి దుఃఖం, సంతోషం రెండూ ముంచుకు వచ్చాయి.

''రోజా!ఏమిటిలా వచ్చావు!'' అన్నాడు దగ్గరగావస్తూ.

''నేను ఇక అక్కడ వుండలేక వచ్చేశానండీ! నేను ఆ హేళనలు, అవమానాలూ భరించలేనండీ'' అంటూ పైటచెంగు నోటికి అడ్డుగా పెట్టుకుని, దుఃఖం ఆపుకోవడానికి విశ్వప్రయత్నం చెయ్యసాగింది. వీధిలో అంతా చూస్తారు అని గాని, అతన్ని చుట్టేసి బావురుమని ఏడ్చేసుండును దుఃఖాన్ని ఎలాగో బలవంతంగా నిగ్రహించ కుంది.

''లోపలకు పద'' అంటూ ఆమె చేతిలో సూట్‌కేస్ అందుకుని, రోజా భుజాం చుట్టూ చెయ్యివేసి లోపలకు తీసుకువెళ్ళాడు. డ్రైవర్ కారుని యథాప్రకారం పెట్టేశాడు.

చేతిలో సూట్‌కేస్ నౌకరు చేతి ఇస్తూ, ''మన గెస్ట్‌రూమ్‌లో పెట్టు'' అంటూ చెప్పి, ఆమెను తీసుకుని గెస్ట్‌రూమ్ వైపు దారితీశాడు.

రోజాని భర్త తిరిగి లోపలకు తీసు రావటంఅన్నీ లోపల నుండి చూస్తు హరితకు, ఒక్కసారిగాప్రపంచం అంతా చీక అయిపోయినట్టుగా అనిపించింది.

తిన్నగా యింటికే తెచ్చేశారు అంటే ఆయన తన మాట వింటారా? హరిత ఒక్కసారిగా దుఃఖం ముంచుకు వచ్చేసిం

ఇక అక్కడ నిలవలేక, త్వరత్వర గదిలోకి పారిపోయి, మంచం మీద పడిపో బోరున ఏడ్వసాగింది.

గెస్ట్‌రూమ్‌లో కృష్ణ, సుమంత్, రోజా ఇద్దరూ కూర్చున్నారు.

"ఊఁ! ఇప్పుడు చెప్పు! అసలు ఏం జరిగింది?" అని ప్రశ్నించాడు.

రోజా అక్కడ జరిగిన సంగతులు అన్నీ వివరంగా చెప్పింది.

ఆ వీధిలో అంతా రోజాని వెలివేసినట్లు చూడసాగారు. ఆవీధిలోనే మరోయింటిలో పనిచేస్తున్న పనిమనిషి రోజూవచ్చి రోజా దగ్గర కూర్చునేది. సర్దే ఎందుకోవస్తూంది అనుకునేది. మెల్లగా అసలు విషయం చెప్పింది—మీరు లాయర్‌బాబుగార్ని వదిలేస్తే మిమ్మల్ని తమ దగ్గర అట్టేపెట్టేసుకుంటారు. మీరుతింటే చాలాయిష్టం 'ఆయన' గారికి అని. అతనికి భార్యాపిల్లలు అందరూ వున్నారు. రోజా అంతంత కూరుతున్నా వున్నారు. కాని, అయితే వాళ్ళని తగలపెట్టే టంత డబ్బువుంది. తండ్రిమటుకు తండ్రి, పిల్లలుమటుకు పిల్లలు, భార్యమటుకు భార్య ఇష్టంవచ్చినట్లు, ఎక్కడబడితే అక్కడికి తిరుగుతుంటారు.

పనిమనిషి చెప్పినమాట వినటంతోనే రోజా కోపంతో మండిపడుతూ దాన్ని తిట్టి పంపించేసింది. తెల్లవారి పెద్దగొడవ. అతని భార్య ఇరుగుపొరుగూ వాళ్ళందర్నీ పిలిచి చెప్పటం మొదలుపెట్టింది—

"నాభర్త దగ్గరకు పనిమనిషిచేత కబుర్లు చేయించింది. నేను ఆ లాయర్నే వదిలేస్తాను, మీ దగ్గర వుండిపోతాను అని కబురు పెట్టింది. దీనికేం పోయేకాలం" అంటూ నోటికి వచ్చినతిట్లు తిట్టసాగింది.

పనిమనిషి ఏంచెప్పుతుంటే ఏంవిన్నదో, భర్తను నిలవేసి అడిగితే ప్లేట్‌ఫిరాయించేస్తూ అటునుండి ఇటు చెప్పివుంటాడు. తనభర్త ఎంతో ఉత్తముడు అని నమ్మిన ఆ మహా ఇల్లాలు వూరి వాళ్ళని పట్టుకుని దుయ్యబట్టసాగింది. ఆవిడభర్త ముంగిలా ముఖంపెట్టుకుని ఏం తెలియనట్టు గబ్బిలంలా మూల కూర్చున్నాడు. అన్నిమాటలూ విన్న యిరుగూపొరుగూ అంతా ముక్కున వేలు వేసుకున్నారు.

(ఇంకా వుంది)

మేడవేసి చూడు

(11 వ పేజీ తరువాయి)

"మాటమీద నిలబడాలి. మాటతప్పితే నీ డ్రాయర్లో గోలీలన్నీ లాక్కుంటాను. మీ అబ్బాయి జవాబు చెప్పకోలేక నీ వనవు తుంది."

ఎకౌంట్స్ ఆఫీసరకిది కొత్తఅనుభవం. లోనుకోసం వచ్చినవాళ్లు బతిమాలుకోవడమే అతని అనుభవం కాని, ఇల్లా తెగించి గోలీలు లాక్కుంటామని బెదిరించిన వాళ్ళులేరు. శేషగిరికా ధైర్యం ఎల్లా వచ్చింది? తను చిన్నప్పుడు తన్తో గోలీలాడటం వల్ల వచ్చింది. ముఖ్యమైన ఉద్యోగాలు మునుముందు చెయ్యాల్సిన చిన్నపిల్లలు శేషగిరులతో గోలీలాడరాదని ఒక్కనీతి శతకకారుడైనా చెప్పక పోయినందుకు ఎకౌంట్స్ ఆఫీసర్ చికాకు పడ్డాడు. చింతించాడు. నిజంగా శేషగిరి అంతపని చెయ్యడేమో! ఇంతకుపూర్వం అతనెవర్ని బెదిరించినట్టు వినలేదు. కాని ప్రతీ దానికి ఓ మొదలుంటుంది కదా! దీనికి ప్రిసిడెన్సు లేదు అని ఆఫీసుకాయితాలన్నింటిని కొట్టిపారేసినట్టు బెదిరింపుల్ని కొట్టిపారెయ్యడానికిలేదు. ఇవాళ శేషగిర్ని గోలీలాక్కోనిస్తే రేపు మరోడు చొక్కాలాక్కుంటాడు. అంతదాకా రానీయరాదు. ఇలా ఆలోచించి, "నీకు స్నేహితుడిని కనక ఒక గంట అంటున్నాను. ఇంకెవరికైనా పదిరోజులు మినిమమ్. మళ్లీ గంటపోయాకరా" అని పంపించేసాడు.

ఆరోజు శేషగిరి లోనుడబ్బు తీసుకొని ఇంటికి రాకపోతే నులకమంచం, పసుపుముద్ద రెడీ చేసేస్తానని శకుంతల వాగ్దానం చేసింది. పైగా శేషగిరి చూస్తుండగా శేషగిరి నాయనమ్మ నులకమంచాన్ని స్నానాల గదివేపు పట్టుకువెళ్ళింది; సమయానికి అన్నీ అమరకపోతే ఎల్లాఅన్న ధోరణిలో. శాంతమ్మ "ఎందుకే నామంచం నీకు?" అంటే "పనుంది" అని ముక్తసరిగా జవాబిచ్చింది శకుంతల.

"అయితే స్నానాలగదికి ఓసారి పట్టుకుపోయి దానిమీద వేణ్ణీళ్ళుపొయ్యి. మంచంలో నల్లులున్నాయి." అంది ఆవిడ. శేషగిరి, శకుంతల మలకమంచాన్ని స్నానాలగదికి ఆ విధంగా చేరవేయడాన్ని చూసాడు. అది తన కోసమేనని అర్థంచేసుకొన్నాడు.

శకుంతల అక్కడితో ఆగక తను స్నానం చేసే సమయానికి ఆ చలం గాడికి కబురు పెట్టినా పెడుతుందని దూరాలోచన చేసాడు శేషగిరి. అంతే! అతన్లో ఎక్కడలేని తెగింపు వచ్చేసింది. బ్యాంకు మూసేలోపల చెక్ సంపాదించి దాన్ని క్యాష్ చేసుకొన్నాడు.

ఆసాయంత్రం పురోహితుడు వెంకట్రావు వచ్చాడు. "ఏముందీ, ఎప్పుడు కావాలంటే ముహూర్తం అప్పుడే పెట్టుకోవచ్చు. కాస్త పురోహితుడికి పంచెల చాపు కొనే వ్యవధి మీకుంటే చాలు. మిగిలింది నేను చూసుకొంటాను" అని శారదమ్మకి ధైర్యం చెప్పాడు.

శకుంతల ఇల్లిలికి ఉత్సాహంగా అన్ని పనులు చకచకా చేసేసి, పండుగ వచ్చేసినట్టు ప్రకటించింది.

2. నిరాశ — నిస్పృహ :

సిద్ధాంతి చెప్పిన ముహూర్తానికి పని మొదలు పెట్టి నెల తిరిగింది. అప్పలకొండ మట్టు, అప్ప్రాజు చుట్టు తిరిగేసరికి చెప్పులరిగేయి.

"పది సిమెంటు బాగులట్టుకొచ్చిండి. నా అలీస్సెంలేదు" అని అప్పలకొండ చెప్పి, అవి ఎక్కడ దొరుకుతాయో చెప్పాడు. శేషగిరి కారులో అక్కడికి వెళ్ళాడు. అక్కడ సిమెంటు లేదని చెప్పారు. శేషగిరి తిరిగివచ్చి ఆ మాట ఆ సాయంత్రం అప్పలకొండతో చెప్పాడు.

"మీరేటని అడిగారు?"

"సిమెంటు కావాలని అడిగాను."

"నా నంపించినానని చెప్పారు కాదు గామోసు."

"లేదు. చెప్పాను."

"బండీ తీసికెళ్ళినారా ?"

"ఆ కార్లోనే వెళ్ళినాను."

"కొంప ముంచీసారు. మిమ్మల్ని చూసి ఏ ఇనిస్పెట్టరో అనుకొనుంటాడు. కార్లో ఎళ్తే ఇచ్చీవియ్యరు. రిచ్చాల యెళ్ళాలా! మన సోములు రిచ్చాలో ఎల్లండి, ఆడే మాటాడి తెత్తాడు. డబ్బులాడి సేతికియ్యండి" అని అప్పలకొండ సలహా ఇచ్చాడు.

శేషగిరి ఆ విధంగా రెట్టింపు ధరకి పది సంచీల సిమెంటు సంపాదించాడు. పోలీసులకి పట్టిస్తానని బెదిరించాలి కాని అలా కొన కూడదని శకుంతల వాదించింది. ఇల్లా అయితే అనుకొన్న ముహూర్తానికి మేడ పడదని హెచ్చరించింది.

"ఈసారి నువ్వో, ఆ చలపతిగాడో వెళ్ళి బెదిరించి తెద్దురుగాని" అన్నాడు శేషగిరి.

సిమెంటు వచ్చాక అప్పలకొండ పని చేస్తుంటే చూసి చలం వచ్చి,

"ఏమ్మా! చెల్లెమ్మా, పని చెకచెకా జరిగిపోతోందా?" అని పలకరించాడు శకుంతల్ని.

"ఏం పనో! ఇంకా కంపకొనాలి!" అంది బెంగగా శకుంతల.

"శేషుడిని రాజమండ్రీ వెళ్ళి పట్టుమ్మను. వాడు మహాబద్ధకస్తుడు. ఇక్కడేకొంటా నంటాడు ఇక్కడ ధరలెక్కువ" అని సలహా ఇచ్చి శేషగిరి కంట పడకుండా జారుకొన్నాడు.

శేషగిరి రాజమండ్రి వెళ్ళి కలప తక్కువ ధరకి కొని లారీలో వేసాడు. అదింటికి జేరే సరికి, విశాఖపట్నంలో కొంటేనే చవక అవునేమో అన్న అనుమానం శకుంతలకి కూడా వచ్చే ఖరీదైంది.

క్వారీ నుంచి రాళ్ళురావడం ఆలస్యం అయింది. సిమెంటులోకి గచ్చు ఇసుక కొనడం మరో యజ్ఞం అయింది. శేషగిరి పట్టుకు వచ్చిన ఇసుక బాగాలేదని అప్పలకొండ తనే కొన్నాడు. అన్ని వస్తువులు సమకూరాక అప్పలకొండ, తనకి జ్వరం వచ్చిందన్నాడు. ఆపైన "రాజుగారి పని కొద్దిగుండి పోయింది పూర్తిసేసుకొనచ్చి మీ పని మొదలెడ్తాను. మొదలెడ్తే డిసిరింబరు రైల్లా సెకసెకా సివరివాకా నాగించేస్తాను" అని వాగ్దానం చేసాడు.

అప్పలకొండ వచ్చినరోజున వానపడింది. వాన పడనిపూట "కూలీ ఎదవలు పన్లోకి బకాయిలిత్తేగాని రామన్నారు. ఎడ్వాన్సిత్తే యెంటనే పని మొదలెడ్తాను. ఈ కట్టుడు పన్లో నాకంతా నట్టమేనమ్మా. మానుకో లేక సేత్తున్నాను." అని ఎడ్వాన్సు పుచ్చుకొని ఓరోజు పనిచేసాడు.

ఈలోపల మరో ఆసామి "మాపని పూర్తి చెయ్యకపోతే నీ మాటదక్కదు" అని అప్పలకొండని బెదిరించి పట్టుకు పోయాడు.


అప్ప్రాజు "దోరబందాలదాక పని అవనీండి. సిటికెలో మీపని పూర్తిసేత్తాను" అనిచెప్పి అప్పలకొండని ఆ స్థాయికి రానిచ్చి ఆపైన మరోవారానికి అన్నమాట నిలబెట్టు కొని పని మొదలుపెట్టాడు.

మూడు నెలలపాటు ఇంటినిండా దుమ్ము, సిమెంటు,చిత్రికపట్టు పినుగ్గా తయారైంది. ఓ తెల్లచీర కట్టుకోడానికి కూడా శకుంతలకి టైములేక పోయింది.

తెలుగు సినిమా ప్రపంచంలోని కథా నాయకులందరు పోటీపడి తమ చిత్రాల్ని వారానికో దాన్ని జనంమీదకి వదులుతున్నారు. అవి చాలనట్టు బహు నాయకులున్నవి కూడా వస్తున్నాయి. శకుంతలకి అందులో ఒకటో రెండో తప్ప నెలకి చూడటానికి కుదరడం లేదు.

అప్పలస్వామి కొట్లో చీరలు కూడా రక రకాలవి వస్తున్నాయి. శకుంతల "ఇంటిమీద మేడ వేస్తున్నప్పుడు ప్రతీనెల రెండు చీరలు కొనాలంటే ఏడుస్తుందా" అని సర్దేసుకొని ఒకటే కొనుక్కుంటోంది.

గోలీలకొనడమెందుకు దండుగ, అమ్ము చేసిన ఉండ్రాళ్ళతో ఆడుకుందామా!



ఇంత నిర్వాకం చేసినా, మేడమీద గది పూర్తికాలేదు. బ్యాంకులో డబ్బు తరిగిపోడం మాత్రం చకచకా జరిగిపోతూంది. వీడువస్తే వాడు రాడు. వాడువస్తే వీ డు రా డు. సిమెంటు దొరికితే రాయి దొరకదు. రాయి దొరికితే ఇనుము దొరకదు. శకుంతలకి అసలు గది పూర్తవుతుందా! అనిబెంగ మొదలైంది.

"ఏమే శకుంతలా ! ఓ ఆటవేద్దామా?" అని అడిగింది శేషగిరి నాయనమ్మ శాంతమ్మ.

"ఉత్సాహంగా లేదు అమ్మమ్మగారూ" అంది శకుంతల.

"అంత తొందరగా డీలా పడిపోరాదు. మీ మావ.గారి తండ్రి గొడుగుపేటలో ఇల్లు బాగుచేయిస్తుంటే పని ఒకోసారి మూడేసి నెలబు నాలుగేసి నెలలు ఆగిపోయేది. నేను ఎప్పుడు ఇలా డీలా పడిపోలేదు."

"మీరంతా అంతంత పెద్ద పనులు చేయించారా! నేను ఈ చిన్న గది వేయించ లేక పోతున్నాను. ఈ జన్మలో ఈ పని పూర్తవదు. మొదలుపెట్టి అర్నెల్లయింది అప్పుడే."

"అంత నిరాశ, నిస్పృహ పనికిరావే మరీను. ఓ ఆట ఆడి మీ అత్తగారి కాయల్ని చంపిమాడు, మంచి ఉత్సాహం వస్తుంది" అంది శాంతమ్మ ఆశగా.

శకుంతల తుకా ఆర లేపింది. గుగుంటు డిదే భారం అంది. "మా ఆయన కట్టడానికి ఒప్పుకున్నప్పుడే అనుకొన్నాను పూర్తవదని" అంది.

ఇల్లా చాలా విధాలుగా తన దిగులును వ్యక్తపరచింది. శేషగిరి "ఔతుంది శకూ! చూస్తూ వుండు. పంచవర్ష ప్రణాళికలే పూర్తవుతున్నాయి. మేడమీద గదులు అవవా! అప్పుడుగాని ఈ చలం కనిపించడం లేదేమి ~~ఈ~~మధ్య? మనింట్లో మప్పు చేస్తున్న పాడుపులో భాగంగా ఉపహారం పొద్దున్న ఇడ్లీలు చేయడంలేదా?" అని అడుగుతూ వచ్చాడు.

3. భయం :

"ఏడ్వాన్సు పుచ్చుకొన్నమేరకు పనిచెయ్యలేదు అప్పలకొండ. ఎగకొట్టాడు కదా!"

"ఎకౌంటులో ఇంక మూడువేలు ఉంది. పనేమో బోలుడుంది. ఏం చేస్తావో ఏమో! మద్దిచెక్కతో కట్టిస్తేపోయేది. రాజమండ్రీ నుంచి టేకు తెచ్చారు. అది ఇంతకూ, మంచి టేకేనో కాదో !"

మేడ వేసి చూడు

శకుంతల రకరకాల బెంగలు పెట్టుకోవడం మొదలుపెట్టింది. బెంగలు భయంలోకి దించాయి. రాత్రి కలలురావటం మొదలుపెట్టాయి. అందులో అప్పలకొండపెద్దపెద్ద మీసాలు పెట్టుకొని హ్హ హ్హ అని నవ్వుతూ రావటం మొదలు పెట్టాడు. సిమెంటు బస్తాలన్నీ ఇసక బస్తాలయి పోయినట్టు, డాములు బ్రిడ్జిలు కూలిపోతున్నట్టు, మేడలు వాలిపోతున్నట్టు కలలు వస్తున్నాయని శకుంతల శేషగిరితో చెప్పింది. "చివర్లో కంసుడికి కృష్ణుడుమీద అలాగే క ల లు వచ్చేవిట. అంటే పని పూర్తికావస్తోందని అర్థం. మనకి మోక్షం త్వరలోనే ఉంది" అని శేషగిరి ఫ్రాయిడ్‌మీద ఒట్టేసి చెప్పాడు.

శాంతమ్మ అప్పన్నకొండకి వస్తానని ఓండం పెట్టుకోమంది. శారదమ్మ కనకమహాలక్ష్మికి రెండు కొబ్బరికాయలదాకా మొక్కుకో వచ్చని సూచించింది. చలం ఏ మేస్త్రి ఎవరిదగ్గర ఎంతపుచ్చుకొని ఎగ కొట్టాడో, ఏ ఇల్లు ఎంతవరకు వచ్చి ఎన్నినెలలు ఆగిపోయిందో కథలుగా చెప్తూ వచ్చాడు.

పెద్ద కూతురు శారద తనకి జామెట్రీ బాక్సు కావాలంది. రెండో కూతురు పద్మ పెయింట్స్ చాలంది. శకుంతల లేపు పొమ్మంది.

"ఇంత కష్టపడి మనునిర్వాకం చేస్తుంటే ఇంట్లో అందరు అర్థం చేసుకోవటం, సర్దుకోవటం నేర్చుకోండి. మీనాన్నగారి జామెట్రి బాక్సు మామ్మగారు అటకమీద దాచారుట. తీసుకొనివాడు."

"అందులో డివైడర్సు లేదు, చూసాను" అంది శారద.

"అమ్మా ! పోనీ నీఫాబ్రిక్ పెయింట్ ట్యూబ్స్ తీసుకోనా ?" అని అడిగింది పద్మ తల్లిని సంతోషపరుద్దామని, కొత్తవి అడగకుండా.

"అవి మళ్ళీ కొనాలంటే బోలుడు డబ్బు తగలెయ్యాలి. అసలే మీ నాన్నగారి జీతం ఈ కట్టూ ఆ కట్టూ పోను చేతికి నాలుగొందలే వస్తోంది. ఈ సంసారం ఒడ్డునెల్లా పడుతుందో భగ వం తు డి కే తెలియాలి. ఈ మేడమీద గది వెయ్యటం ఈ జన్మకి పూర్తికాదు!"

"అమ్మా! ఆ గది పూర్తయ్యాక అందులో మేం చదువుకో వచ్చుకదా!" శారద ఉత్సాహంగా అడిగింది.

"పోండి. అది పూర్తయ్యాక రండి. అప్పుడు చెప్తాను" అని శకుంతల కసురుకొంది.

4. నిందారోపణలు:

"నేను మేడమీద గది వేద్దామని అన్నానే అనుకోండి. వద్దు. అది మనవల్ల అయ్యేపని కాదు అని మీరు చెప్పద్దూ!"

"అయినా మీరెంత లోను అడిగితే అంత లోను ఆ ఎకౌంట్సాఫీసరు శాంక్షన్ చెయ్యటం ఎందుకు? జీతం అంతా తెగ్గొయ్యటం ఎందుకు? ఆయన గోలీల గొడవ మీకెందుకు? మరి ఆయనకు కోపం వచ్చిందంటే రాదూ! కోపం వచ్చిన ఎకౌంట్సాఫీసరు జీతం తెగ్గొయ్యక ఊరుకుంటాడా?"

"పిల్లలు జామెంట్రీ బాక్స్, వాటర్ కలర్ బాక్స్ అడగగానే కొనిపెట్టాలా?" ఈసారి శేషగిరి జవాబు చెప్పాడు—

"కొనిపెట్టకపోతే క్లాసులోంచి పంపించేస్తామని వాళ్ల మిస్సులు చీట్లు పంపించారు. నువ్వు ఆ చీటీలు చదవనన్నావుట మరి. నేను చదివి కొన్నాను."

"అల్లాంటి చీట్లు చదవటం మానేస్తే [illegible]కే చేతులు నొప్పెట్టి వాళ్లే మానేస్తారు రాయడం. అవి కొనమని ఆ స్కూల్లో మిస్సులు అడగ్గానే కొన్నారుకాని నేను అప్పలకొండ సంగతి కనుక్కోండి అంటే కనుక్కొన్నారా? రెండ్రోజుల్లో మేడగది పూర్తి చెయ్యకపోతే డొక్కచించి డోలుకడ్తానన్నారా? అయినా మీకు దొరకక దొరక్క ఆ అప్పలకొండే దొరికాడా?"

"నాకు దొరికాడా! నేను అతన్ని పన్లో పెట్టానా! నువ్వూ... మీ అన్నయ్య చలపతీ..."

"ఇంక మాట్లాడకండి. ఇన్ని ఇబ్బందులకీ మీరే కారణం. శుభ్రమైన చీర కట్టుకొని, అందంగా తయారై ఆర్నెల్లయింది. పట్టుచీర కొనుక్కొని పదినెలలయింది. తెలుగు సినిమా చూసి పన్నెండో పధ్నాలుగో రోజులు అయింది. ఇన్ని త్యాగాలు నేను చేసినా ఏం లాభం! మీకు చీమ కుట్టినట్టయినా లేదు."

"పోన్లే కాని అగ్గిపెట్టె ఎక్కడ పెట్టావు?"

"సిగరెట్టు ఆగలెయ్యటానికేనా? సిగరెట్లు తాగి రూపాయలకి రూపాయలు తగలేస్తున్నారు. నేనుఎంత పొదుపుచేస్తే మాత్రం ఏం లాభం! వెధవ అలవాట్లూ మీరూనూ. ఎవరు నేర్పారో ఏమో కాని, మీ అంత ఉద్యోగస్తుడే కదా అన్నయ్యగారు ఆయనెందుకు కాల్చడు? మీ రెందుకు కాలుస్తారు?"

"నాగేశ్వరరావులా నేను సిగరెట్లుకాలిస్తే బావుంటుందని నువ్వు నావెంటపడ్డావు కనుక. అల్లా కాలుస్తే చేతులు విరగ్గొడ్తానని వాడి పెళ్లాం ప్రతిజ్ఞ పట్టింది కనక."

"సంతోషించాను."

ఉద్యోగుల ఊగులాట

ప్రస్తుతం ఉద్యోగం దొరకడం
కొండను త్రవ్వి ఎలుకను పట్టడం లాంటిది
పని లభించిందా! స్వేచ్ఛకు
ఉచ్చు పడ్డట్టే లెక్క!
జీతాలు మాత్రం గొర్రెతోక
గిరిలోనే గిరగిర తిరగాలి
ఉన్న కాసిన్ని రాళ్లతోనే సరిపెట్టుకోవాలా?
హోదాకు మర్యాదగా
మస్కాతో తప్పుకోవాలి
గోదాలో దిగితె
సంసారం మిర్చిలా కారం
సమస్యల సంపుటి తిరగబడి
తట్టుతగిలి, అట్టుకడుతాయి;
సైడ్ బిజినెస్ ఆసరాలేకుంటె
ఉద్యోగం కాదది
ఆర్థిక నరకం.

— యస్. యస్. రెడ్డి

"ఎన్నాళ్ల కెన్నాళ్లకు! అదే నాకు టెన్ థవుజెండ్స్."

"నా ఖర్మ! మనిద్దరిని ముడి పెట్టిన బ్రహ్మదేవుడిది తప్పు."

5. అమాయకుల శిక్షణ :

శేషగిరి చేత శకుంతల సిగరెట్టులు మాన్పించేసింది. పిల్లలకి కాడ్‌బెరీలు, అయిస్ క్రీములు కొనడం మానేసింది. అయినా రెండుకొసలుకలవలేదు. పనిమనిషినిమాన్పించి తనే పనిచేసుకోడం మొదలు పెట్టింది. ఆపైన ఆ శ్రమకి ఇంట్లో అందరిమీద కస్సుబుస్సు మనడం మొదలు పెట్టింది.

"వద్దమ్మా శకుంతలా! మీ మామగారు సర్దుతారు ఏమైన డబ్బుకావాలంటే" అంది అత్తగారు శారదమ్మ.

"ఈ గది నా నిర్వాకంతోనే పూర్తి కావాలి" అంది శకుంతల ధృడ నిశ్చయంతో.

"నానేటి సేసానని నన్ను మాన్పించినావు" అని అడిగింది పనిమనిషి.

"వచ్చేనెలనుంచి పన్లోకి వద్దూగాని" అని శాంతమ్మ ఆ మనిషి చేతిలో పది రూపాయలు పెట్టింది.

"ఇన్నిగొడవలు మీవల్లే" అని శకుంతల శేషగిరిని దూరంగా ఉంచేసింది.

6. అపాత్రా భూషణ :

తలపెట్టినపని పూర్తవకుండా పోదు కదా! ఒకరోజున పూర్తయింది. పురోహితుడు వెంకట్రావు వచ్చి పూజ చేయించి మరో పంచెలచాపు పట్టుకువెళ్ళాడు.

"సాధించావు చెల్లెమ్మా!" అంటూ వచ్చాడు చలం.

"మీ మనసు మంచిది అన్నయ్యగారు. మీరు మంచి మనసుతో మేడమీద గదివేసుకోమన్నారు. మా మనసులో ఆ ఉద్దేశం కలిగించారు."

"ఒరేయి శేషుడూ! నేచెప్తే విన్నావురా! నా మనసు మంచిదిరా, ఎప్పుడూ నీ మంచి కోరుతూ ఉంటుంది."

"ఏడవలేక పోతుంది"

"దానికి తీరుబడి లేదు"

"రేపు ఆదివారం తీరుబడిచేసుకో!"

"ఏమిటి చెల్లెమ్మా! వీడు రేపుఆదివారం తీరుబడి చేసుకో అంటాడు? ఇడ్లీలుగాని చేస్తున్నావా? ఇవాళ మీ వదిన ఊర్నుంచి వస్తోంది. రాగానే రేప్పొద్దున్నకి..."

"మీ యింట్లో ఏమీ పెట్టుకోకండి. రేప్పొద్దున్న ఇడ్లీలు వేస్తున్నాం. మీరు, వదినా రండి" అంది శకుంతల మంచి మనసుతో.

"ఎందుకు నీకు శ్రమ!" చలపతి మాట వరుసకి అన్నాడు.

"మావెయ్యి పోనీ" అన్నాడు శేషగిరి.

"ఆయనకి మనం ఋణపడి ఉన్నాం! ఆయన సాయంలేకుండా మనం ఈ గది కట్టగలిగే వాళ్ళమా?"

"ఏమిటట? వీడుచేసిన బోడి సాయం!" శేషగిరికి వళ్ళుమండి అడిగాడు. ఎవరు జవాబు చెప్పలేదు.

[అయిపోయింది]

వారఫలం

26 9-1980 శుక్రవారం మొదలు
2-10-1980 గురువారం వరకు

మేషం : వ్యాపారరంగంలో అనేక మార్పుల కవకాశం గల వారం. మానసికంగా ఆందోళన చెప్పదగిన వారం. గౌరవ పదవులను చాలమంది అలంకరించనున్నారు. సభా గౌరవం కొందరకు చెప్పదగినవారం. విలువగల వస్తుసేకరణకు ఆస్కారమున్నది. స్త్రీలకు: అన్ని రంగాలలో అభివృద్ధి, ఆరోగ్యాభివృద్ధి గల వారం.

వృషభం: విలువగల వస్తుసేకరణ, పలు విషయాలు తెలిసికొనుట, దైవ కార్యాచరణ, కళారంగంలో ఖ్యాతి, ఉత్తరాల మూలాన ముఖ్య విషయాలు తెలిసికొనుట, చాలా ఎందరి విషయంలో ఉత్సాహ ఫలాలుగా చెప్పదగి ఉన్నది. స్త్రీలకు : సాహిత్య కళా రంగ ఖ్యాతి, నగలు కొనగల అవకాశం గల వారం.

మిథునం : గత వారానికన్నా సర్వవిధాలా, యోగ్యమైన వారం. అయినా చేయి జారిపోయిన ధనంగాని వస్తువులుగాని లభించే అవకాశంలేదు. పలామందికి వ్యాపారాభివృద్ధి గల వారం. ఉద్యోగ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే వారంత మేలుగలదు. సంఘంలో పలుకుబడి అతిశయించగలవారం. స్త్రీలకు: సర్వరంగాలలో అనుకూలత గలదు.

కర్కాటకం: మాట చెలామణి వలన ముఖ్యమైన పనులు నెరవేరగలవు. భూముల వలన, ఇండ్లవలన ద్రవ్యాదాయముంటుంది. లలితకళా ప్రావీణ్యత గల వారికి రాణింపు గలదు. కృషి చేయండి. ఫలితమందుకోండి. స్త్రీలకు. బంధువర్గీయుల వలన, మిత్రుల మూలాన సహాయమేగాక, ఆదాయముంటుంది.

సింహం: పనులలో శ్రద్ధాసక్తులుగావాలి. పూర్తి విచారించుకొని కార్యక్రమానికి దిగటం శ్రేష్ఠం. ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోవలసి ఉంటుంది. పరుల వ్యవహారాలకు ఎంతదూరంగా ఉంటే అంత మంచిది. విలువగల వస్తువులు కొనగలుగుతారు. స్త్రీలకు: పందెములలో విజయం, ఉన్నత విద్యకు అనుకూలత గల వారం. ఆరోగ్య లోపం లేదు.

కన్య : ఒకానొక విషయంలో మీరు అధిక శ్రద్ధ చూపినగాని సానుకూలపడదు. స్తోత్రప్రియులు వెంటబడతారు. పనులకు విఘ్నాలు తటస్థించగలవు. పోయిన వస్తువులు దొరికే అవకాశం గలదు. ద్రవ్యాదాయమున్నది. భూముల మూలాన, గృహముల వలన ఆదాయముంటుంది. స్త్రీలకు : కళారంగ ఖ్యాతి, పత్రికారంగఖ్యాతి, విలువగల వస్తుసేకరణకు అవకాశం చెప్పదగిన వారం.

తుల: అనుకూలమైన మార్పులు మీ వ్యాపారంలో రాగలవు. ఏమయినా అధికారులవలన ఇబ్బందులకు గురికాకుండా చూచుకోవటం ఎంతైనా ముఖ్యం. సంఘంలో మీ విలువ పెరుగుతుంది. క్రీడారంగంలో చాలా అవకాశాలుండగలవు. కృషి చేయండి. స్త్రీలకు : వస్త్ర వాహనాలు సమకూడటం, ఏదో విధంగా ద్రవ్యాదాయముండటం గమనించగలరు.

వృశ్చికం: ప్రభుత్వరంగంలో మీ కనుకూలత గలదు. ధనాదాయంలో చిక్కులు రాగలవు. పోయిన వస్తువులు దొరికే మార్గం చిక్కదు. భూములో, నగలో కొనే ప్రయత్నం చేయగలరు. శుభకార్యాలోచనలకు అవరోధాలేర్పడగలవు. విద్య పరిశ్రమ సాగే మార్గమున్నది. స్త్రీలకు: ఉన్నత విద్యావకాశాలుండగలవు. ముఖ్య బంధు సమాగమం చెప్పదగిన వారం.

ధనుస్సు: మానసిక బాధల వలన, అనేక నిర్దిష్ట కార్యాలు చెడిపోగలవు. తలపెట్టిన, నిర్మాణ కార్యక్రమం కుంటుపడగలదు. ధన సంపాదనకు అంతరాయముంటుంది. మిమ్ములను వంచించాలని కొందరు ప్రయత్నిస్తారు. వారి ఉచ్చులలో చిక్కకుండా మెలగాలి. క్రీడారంగంలో కొందరకు అవకాశముండగలదు. స్త్రీలకు: యత్న కార్యసిద్ధి, ద్రవ్యాదాయం చెప్పదగిన వారం.

మకరం: ఈ వారం చాల సంతోషకరంగా జరిగిపోతుంది. అనుకున్న పనులు సానుకూలమవుతవి. విరోధులపై విజయం సాధించగలరు. సభా గౌరవం, పత్రికా గౌరవం, రాజకీయరంగాన చాలమందికి అనుకూలత చెప్పదగిన వారం. శుభకార్యాలోచనలకు అనుకూల వారమే. స్త్రీలకు : వస్త్ర వాహనాలు అమరటం, ఎలాగో ఒకలాగు అర్జన అందిరావటం గమనించదగిన అంశాలు.

కుంభం: జీవితరంగంలో ప్రశాంతత చిక్కుతుంది. మిత్రుల వలన అనేక పనులు నెరవేరగలవు. మీ ప్రతిష్ఠ వృద్ధి అద్యో కార్యాలలో జోక్యం కలుగజేసికొనగలరు. ప్రతి వ్యాపారాలు ఈ వారం తృప్తికరంగా సాగుతాయి. స్త్రీలకు : ధనాదాయం, కుటుంబ సంతోషం, ఉన్నత విద్యార్హతలు సంపాదించుకొనుటకు అనుకూలమయిన వారం.

మీనం: వాదోపవాదాలతో, యదార్థం గ్రహించి కొన్ని విషయాలలో విజయం సాధించగలరు. ఉత్తరాల మూలాన అనేక విషయాలు తెలిసికోగలరు. ధనలోపం రాదు. కృషి చేసి, సంఘ గౌరవం పొందగలరు. స్త్రీలకు: వస్తుసేకరణ, శుభ కార్య ప్రస్తావనకు అవకాశం గల వారం. ఆరోగ్య లోపం లేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

హైదరాబాదు నోట్‌బుక్

కరువుబత్తెం హెచ్చింపు :

రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు సెప్టెంబరు 1వ తేదీనుంచి కరువు బత్తెం హెచ్చించింది. ఈ హెచ్చింపు గడచిన మే నెలలో ఒక మారు జరిగింది. 1978లో సవరించిన వేతనాల స్కేలుతో 500 రూపాయల నెలసరి జీతం ఉన్నవారికి కరువు బత్తెం ఏడున్నర శాతం నుంచి పది శాతానికి పెరుగుతుంది. ఐదు వందలకు పైన జీతం ఉన్న వారికి ఆరు శాతం నుంచి ఎనిమిది శాతానికి పెరుగుతుంది. కాని, గరిష్ఠ పరిమితి 120 రూపాయలు. 1976లో సవరించిన జీతాల స్కేలు ప్రకారం కళాశాలా, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు కరువు బత్తెం యాభై నాలుగున్నర శాతానికి పెరిగింది. కాని ఇది 218 రూపాయలకు తగ్గరాదు. 490కి మించరాదు. కరువు బత్తెం, జీతం కలిసి 2750కి మించరాదు. తక్కిన ఉద్యోగులకంటే కళాశాలాధ్యాపకులకు ఎక్కువజీతాలు, కరువుబత్తేలు ముడుతున్నాయి గనుక పాఠ ప్రవచనాలలోను పరిశోధనలలోను విశేషశక్తి చూపుతారని ఆశించవచ్చు.

శ్రీ కామకోటి పీఠ 87వ జయంతి :

మతం ఎప్పుడూ ద్వేషభావాన్ని, వేర్పాటు ధోరణులను రెచ్చగొట్టదని, కేంద్ర పార్లమెంట్ వ్యవహారాల, దేశీయాంగ శాఖల సహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ఆగస్టు 19న బాలాజీ భవనంలో జరిగిన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతిస్వామి 87వ జయంతి సందర్భంగా జరిగినసభలో ప్రసంగించారు. మతం మనుష్యులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందింపజేసి, మానవజాతి సంస్కృతిని కాపాడడానికి తోడ్పడుతుందని శ్రీవెంకట సుబ్బయ్య అన్నారు. ప్రముఖ ఆడిటర్ శ్రీ చావలి ఎస్. శాస్త్రి సభకు ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ప్రత్యేకసంచికనుఆవిష్కరిస్తూ, ప్రస్తుత సమస్య పరిష్కారానికి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి వంటి ఆధ్యాత్మిక శక్తిసంపన్నులే సమర్థులని, రాజకీయ నాయకులలో మరొకరో కారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. ప్రసాద్, రెవెన్యూ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ రమేశన్ ప్రసంగించారు. శ్రీయుతులు కప్పగంతులలక్ష్మణశాస్త్రి, మరింగంటి శ్రీరంగాచార్యులు, చలమచెర్ల శేషాచార్యులు, శ్రీ చంద్రశేఖరేంద్రులను మహిమలను వర్ణిస్తూ శ్లోకాలు పఠించారు. ప్రారంభంలో ఉభయ వేదాంతవర్ధనీ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గొడవర్తి శ్రీరామమూర్తి స్వాగతంచెప్పారు. శ్రీమతి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, ఆమె కుమార్తె శ్రీమతి రాధావిశ్వనాథం తమ మధుర గానంతో శ్రోతలను తన్మయులను చేశారు.

ప్రతిభ — కులం :

రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు శ్రీ టి. వి. నారాయణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పరీక్షలకి హాజరవుతున్న విద్యార్థుల ప్రతిభ విషయమై పరిశోధనలు జరిపారు. దాని ఫలితంగా ఆయన "వయసు, కులాలతో ప్రతిభా సంబంధాలు" అనే పరిశోధన పత్రం ప్రచురించారు. ఈ పరీక్షలలో రిజర్వు కులాల అభ్యర్థులకంటే, ఉన్నత కులాల అభ్యర్థులే ఎక్కువ ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్నారని వెల్లడయింది. పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ ఒకటి, రెండు, మూడు గ్రూపు పరీక్షల తర్వాత మౌఖిక పరీక్షలకు వచ్చిన 3374 మంది విద్యార్థులపై ఆయన కులాలు, వర్గాల ప్రకారం పరిశోధనలు జరిపారు. ఒక కులంలోని కింది శాఖ విద్యార్థి ప్రతిభ పై కులంలోని తక్కువ శాఖ విద్యార్థి ప్రతిభకన్నా తక్కువ స్థాయిలో ఉన్నట్లు తేలింది. రిజర్వేషన్లు లేకపోతే షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల విద్యార్థులు చాలా తక్కువ శాతం ఎన్నికవుతారని ఆయన పరిశోధన వల్ల తెలిసింది.

ఉ ప శ్రు తి :

ప్రకాశంగారిలాగ ధైర్యంగా ప్రవర్తించాలని మన నాయకులు చేసే ఉద్బోధ విన్నారా?— అన్నాడు ఒక శ్రోత నన్ను. తనదాకా వస్తేగాని తెలివన్నారు పెద్దలు అందుకే— అని వ్యాఖ్యానించారు ఆ ప్రశ్న విన్న మరొక శ్రోత.

—తిరుమల రామచంద్ర

అవీ – ఇవీ – అన్నీ

వేమన వికాస కేంద్రం

[సమాజంలో సాంస్కృతి ప్రదర్శనల ద్వారా, పుస్తక ప్రచురణ ద్వారా వికాసాన్ని తీసుకువచ్చే కృషి నిమిత్తం ఆగస్ట్ 2వ వారంలో విజయవాడలో "వేమన వికాస కేంద్రం" అన్న ఒక కొత్త సంస్థ స్థాపించబడ్డది. దీనికి డా. మాలెంపాటి శ్రీహరి (ఎం.డి.ఎఫ్.ఏ.సి.ఎస్) వారి సతీమణి డా. ఇందిర ప్రియదర్శిని (ఎం.డి.యస్.ఎ.సి.ఓ.జి.) రు. 25 వేలు విరాళంగా యిచ్చి రూపుదిద్దారు. ఈ డాక్టర్లు అమెరికాలో వైద్య వృత్తి నిర్వహిస్తున్నారు. శలవు మీద ఇండియాకి వచ్చారు. దీని కార్యకర్త శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు "ప్రజల దగ్గర్నించి మరో 25 వేల విరాళం సేకరించ మన్నట్లు" తెలియజేశారు. (ఒ. వి.)



భారత రత్న ఇందిరాగాంధీ

జర్నలిస్టు కుష్వంత్‌సింగ్ శ్రీమతి యిందిరా గాంధి మీద— సంజయ్‌గాంధిపై ప్రత్యేకంగా కొన్ని అధ్యాయాలు చేర్చి రాసిన యింగ్లీష్ ఇందిరా రిటర్న్స్' గ్రంథానికి శ్రీ డి. ఎం. రాజు చేసిన అనువాదం ఏపా కార్యాలయం చేరింది. 284 పుటలు గల ఈ గ్రంథం వెల 17—50 రూ.లు. ప్రతులకి ప్రచురణకర్తలు, అరోరా పబ్లికేషన్స్ 22—94 బచ్చుపేట, మచిలీపట్నం—1కి వ్రాయాలి.

నాస్తికత్వం – ప్రశ్నోత్తరాలు

రచన : గోరా, పుటలు 36, వెల రెండు రూపాయలు.

ఆర్థిక సమానత్వం - నాస్తికదృష్టి

రచన : గోరా, పేజీలు 84, వెల నాలుగు రూపాయలు. పై రెండు ప్రతులు కావలసినవారు నాస్తిక కేంద్రం, పటమట, విజయవాడ 522006 .. వ్రాసి పొందవచ్చును.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street . Gandhinagar. Vijayawada-3. Editor : S. Radhakrishna.

ఉచితం!

卐 స్వస్తిక్
నీమ్ సబ్బు

卐 స్వస్తిక్
డిటర్జెంట్ పౌడర్ యొక్క
1 కిలో ప్యాక్ కొనడంతో
పాటు



త్వరపడండి!
స్టాకు పరిమితం!

అన్నిటికన్నా విభిన్నమైనది
నీలి 卐 స్వస్తిక్ డిటర్జెంట్ ఉతికే పౌడర్
ధర తక్కువలో తక్కువ...ఉతుకుతుంది ఎంతో చక్కగ

Shilpi DM 3(A/80 Tel

Having your walls stay beautiful is as important as giving them a beautiful emulsion finish

Nerolac Paints help you recognise a good emulsion paint


What more can you say of a paint that is the best your money can buy?

A lot more!



So, before you decide to spend your hard-earned money on an emulsion paint, there are a few points you should ponder over so that you get the best value for your money.

1 A good emulsion paint, like **Nerolac Acrylic Emulsion with Silicone** will give you a smooth-as-silk finish.




2 Being extra durable, it is the most practical wall-cover.

3 All you have to do is, maintain its good looks by regular cleaning with a soft damp cloth.

4 The special ingredient **Silicone,** gives you improved washability and good colour retention. This means, colours don't fade for years and years.





So don't let the initial cost fool you. You can rest assured that **Nerolac Acrylic Emulsion with Silicone** works out to be the <u>most</u> economical in the long run. If you want to know how and why, write in for your free copy of the **Nerolac Paints** booklet **"All you wanted to know about painting".** Fill the coupon below and mail it to us right away.



NEROLAC PAINTS

Always—a shade better

Please send me a copy of the Nerolac Paints booklet

Name: ____________________

Address: ____________________

____________________ Pin Code: __________

Goodlass Nerolac Paints Ltd.
Marketing Department, P.O. Box No. 16322,
Bombay 400013.

ULKA-GNP-165